ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 326 పేజీలు: 12 వెల: 6.50

ముగ్గురు ఖలిస్థానీ మిలిటెంట్ల ఎన్‌కౌంటర్

ట్రంప్ కార్యవర్గంలో మరో భారతీయుడు

5లో

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం



సోమవారం బిసి సంక్షేమంపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు, మంత్రి సవిత తదితరులు


## స్థానిక సంస్థల్లో వారికి తిరిగి 34% రిజర్వేషన్ల సాధనకు న్యాయపోరాటం

### నామినేటెడ్ పోస్టుల్లోనూ 34 శాతం కేటాయింపులు

### హాస్టళ్లలో వసతుల కల్పన, తక్షణ మరమ్మతులకు సిఎం చంద్రబాబు ఆదేశం

### 104 బిసి హాస్టళ్లలో నాలెడ్జి కేంద్రాలు

**విజయవాడ,డిసెంబరు23.ప్రభాతవార్తప్రతినిధి:** బిసి సంక్షేమహాస్టళ్లలో వసతుల కల్పనపై ముఖ్య మంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్ల తక్షణమే మరమ్మతులు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బిసి విద్యార్థుల హాస్టళ్లు ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అద్దె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి...వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకు గాను ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలుచేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు.
13 బిసి స్టడీ సర్కిళ్లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రూ.10 కోట్లను మంజూరు చేసి 5720 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందించారు. త్వరలోనే ఆన్ లైన్ >>2



బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతీయ సినీ దర్శక దిగ్గజం

# శ్యామ్ బెనెగల్ ఇక లేరు

### న్యూవేవ్ సినిమాకు ఆద్యుడుగా ప్రసిద్ధి

### 18 జాతీయ పురస్కారాలు అందుకున్న 'పద్మభూషణు'డు

### అంకుర్, మంథన్, జునూన్, భూమిక, అనుగ్రహం.. జాతీయ ఆదరణ పొందిన ఆయన చిత్రాలలో కొన్ని

### సికింద్రాబాద్ తిరుమలగిరిలో జననం, ఒయులో ఎంఎ విద్యాభ్యాసం

**కోల్‌కత్తా, డిసెంబరు 23:** జాతీయ అంతర్జాతీయ అవార్డు చిత్రాలునిర్మించిన సామాజిక స్పృహలిగిన చిత్ర దర్శకుడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్యాం బెనెగల్ 90వ ఏట పరమపదించారు. కోల్‌కత్తాలోనే ఆయన గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలపై చికిత్సపొందుతున్నారు. సోమవారం సాయంత్రం 6.38 గంటలకు ముంబైలోని సిటీ ఆసుపత్రి వోకార్డ్‌లో తన తండ్రి తుదిశ్వాస విడిచారని కుమార్తె పీయా బెనగల్ వెల్లడించారు. అంకుర్, భూమిక, మంథన్, నిషాంత్ వంటి చిత్రాలతో ఆయన దేశవిదేశాల్లో పేరుప్రఖ్యాతులు పొందారు. ఇటీవలే కొద్దిరోజులక్రితం శ్యాంబెనగల్ తన 90వ పుట్టినరోజు వేడుకలను తన కుటుంబం సన్నిహిత మిత్రుల మధ్యలో జరుపుకున్నారు. ఈదర్శకునితోనే చిత్రసీమలోకి ప్రవేశించిన బహుముఖ నటి షబానా అజ్మి అంకుర్‌చిత్రంద్వారా అద్భుత నటన >>2

# అమరావతితో పాటు అన్ని ప్రధాన నగరాల అభివృద్ధి

### వచ్చే జూన్ కల్లా 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి

### అమరావతికోసం ఇప్పటిదాకా రూ. 47,228 కోట్లు ఆమోదం

### రాష్ట్రంలోని 26 జిల్లాలు సమానంగా అభివృద్ధి: సిఆర్డీఎ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతితో పాటు రాష్ట్రంలో కీలక నగరాలన్నింటిని అభివృద్ధి చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాజధాని నగరంతో పాటు రాష్ట్రంలోని ప్రతి నగరం ఆ ప్రాధాన్యత అంశాల పరంగా ప్రత్యేకతను కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామమని తెలిపారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సిఆర్డీఎ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మరో 2,723 కోట్ల రూపాయల రాజధాని అమరావతి నిర్మాణ పనులకు సిఎం ఆమోదం తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 12 కల్లా 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించాలని సిఎం ఆదేశించారు.
ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు సమావేశం నిర్ణయం తీసుకుంది. రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్ ప్రాజెక్టుపైనా చర్చించారు. ఇప్పటివరకూ 47,



288 కోట్ల రూపాయల విలువైన పనులు చేపట్టేందుకు సిఆర్డీఎ అథారిటీ ఆమోదం తెలిపింది. వచ్చే నెల 15 కల్లా రాజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమావేవేశంలో సిఎం చంద్రబాబుకు తెలిపారు. జోన్ 7, జోన్ 10 లేఅవుట్‌ల కోసం రూ. 2723 కోట్లకు అథారిటీ అంగీకారం తెలిపిందన్నారు. నేటితో రూ.47,288 కోట్లకు అథారిటీ అమారావతిలో అనుమతి ఇచ్చిందని తెలిపారు. మిగిలిన వర్క్లకు త్వరలోనే ఆమోదం ఇస్తామన్నారు. వర్క్లకు సంబంధించి వరుసగా టెండర్లు పిలిచి కంప్లీట్ చేస్తామన్నారు.
నిరుపేదలకు మంచి ఇళ్లు కట్టాలని, ప్రతి మహిళ కుటుంబంతో ఆనందంగా ఉండేలా చూడాలని సిఎం ఈ సమావేశంలో ఆదేశించారు.. 7 లక్షల 1 వెయ్యి 481 ఇళ్లు కేంద్రం ఇవ్వగా వాటిలో 5 లక్షల ఇళ్లకు పరిపాలనా అనుమతి ఇచ్చామని.. వాటిలో 4లక్షల 54వేలు 706 ఇళ్లు గ్రౌండ్ అయ్యాయన్నారు కచ్చితంగా ఆ వెంటనే పనుల ప్రారంభమవుతాయని స్పష్టంచేశారు. టిడ్కో గృహాలపైనా ఈ సమావేశంలో సిఎం సమీక్ష నిర్వహించారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేసి ప్రారంభించాలని >>2



# ఒకే రోజున 71 వేల ఉద్యోగ నియామకాలు

### గత ఒకటిన్నరేళ్లలోనే 10 లక్షల ఉద్యోగాలిచ్చినట్లు వెల్లడించిన ప్రధాని

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఎన్డీయే పాలనలో యువతకు పెద్ద మొత్తంలోప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. గడచిన ఒకటిన్నరేళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలిచ్చామన్నారు. దేశచరిత్రలో ఇదిపెద్ద రికార్డు అన్నారు. ఉద్యోగాల భర్తీప్రక్రియలో నిజాయితీ పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71వేలమందికిపైగా యువతకు అపాయింట్‌మెంట్ లేఖలు ఇచ్చామన్నారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళుతుందని >>2

# నో డిటెన్షన్ విధానం రద్దు

### 5 నుంచి 8వ తరగతి దాకా విద్యార్థులకు ఉత్తీర్ణత తప్పనిసరి

### కేంద్రం ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానం రద్దు కావడంతో.. ఇకపై 5వ, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణతకావల్సి ఉంటుంది. పాస్ కాకపోతే వారిని పై తరగతులకు (6వ, 9వ) అనుమతించరు. నో డిటెన్షన్ విధానం రద్దుకావడంతో 5వ, >>2

# రాష్ట్ర పండుగగా రథసప్తమి

### - మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబరు 23 ప్రభాతవార్త:** అరసవిల్లి రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరిన వెంటనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అరసవిల్లి రథసప్తమి రాష్ట్ర పండుగ వేడుకలను కోలహలంగా జరుపుకోవడానికి ఉత్త >>2

# ఇద్దరు సంఘమిత్రలు 2.16కోట్లు స్వాహా


### రూ.54లక్షల రికవరీ, నిగ్గుతేల్చిన అధికారులు


**తొట్టంబేడు, డిసెంబరు, 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని చియ్యవరం గ్రామంలో నిరుపేద సంఘమిత్రలు పొదుపు చేసుకున్న సొమ్ములు రూ.2.16కోట్లు ఇద్దరు సంఘమిత్రలు స్వాహా చేసినట్లు సోమవారం జరిగిన ఉన్నత స్థాయి విచారణలో తెటతెల్లమైంది. అయితే రూ.54లక్షలు రికవరి చేసినట్లు వివరించారు. కొద్దికాలంగా ఇద్దరు నిర్వాహకులు పొదుపరుల నమ్మ కాన్ని వమ్ము చేసి రాజకీయ ముసుగులో కోట్లు స్వాహా చేసారు. అయితే గతంలో కూడా విచారణలు జరిపినా రాజకీయ మద్దతుతో చర్యల్లేవు. ప్రస్తుతం మరోసారి విచారణ జరిపారు. స్వాహా వాస్తమేనని నిగ్గ తేల్చారు.

**ఇద్దరు సంఘ మిత్రల చేతి వాటం:**
మండలంలోని వెలుగు కార్యాలయంలో గతంలో ఎపిఎంగా ఉన్న గురుమూర్తి హయాంలో మండలంలోని సంఘమిత్రలుగా పనిచేస్తున్న మునిలక్ష్మి, మునిశేఖర్‌లు రూ.2.16కోట్లు స్వాహాచేసిన విషయం విదితమే. ఈనేపథ్యంలో విషయం బయటపడడంతో పత్రికల్లో వార్తలు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి పంచాయతీల్లో అక్రమాలుపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఒక్క చియ్యవరంలోనే కాకుండా గుండేలిగుంట, చోడవరం, కాసరం, రాంబట్లపల్లిలో ప్రత్యేక బృందాలు గతంలో విచారణ చేసి తూతూ మంత్రంగా ముగించారు. ఒక్క చియ్యవరంలోనే మూడు గ్రామసంఘాలు ఉండగా 1,3 సంఘాల్లో మాత్రం అవినీతి అక్రమాలు జరిగాయి. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే సంఘమిత్రనే బ్యాంకుమిత్రగా ఉండడం గమనించదగ్గ విషయం దీంతో ప్రభుత్వ సొమ్మును స్వాహాచేశారంటే వారికి ఎంత మాత్రం భయం లేకపోవడం గమనార్హం. సోమవారం విచారణ జరిపిన అధికారులకు రికవరీ సొమ్ముకు ఈనెల 25వ తేదీ >>2



వెలుగు అవినీతి, స్వాహాపై విచారణ జరుపుతున్న ఉన్నతాధికారులు





మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా సోమవారం పార్లమెంటు భవనంలో నివాళులర్పిస్తున్న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ తదితరులు

# 2.16కోట్లు స్వాహా

>> వరకు గడువు మొరబెట్టుకున్నట్లు విచారణ అధికారులు తెలిపారు.వెలుగు పథకంలో గ్రామ సంఘాలు సిఐఎఫ్ నుంచి పొదుపు నిధులు, రుణాలు, కమ్యూనిటీ వడ్డీరుణాలు అందించడంతోపాటు స్త్రీనిధి, ఎన్‌ఆర్ రుణాలు,టీఎస్‌పి పథకంకింద ఎస్‌టీలకు రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, సంఘాల్లో పొదుపు రుణాలు అందిస్తారు మండలంలో మొత్తం 1053 సంఘాలు ఉండగా 43 గ్రామసంఘాలు ఉన్నాయి. ఇప్పటి వరకు రూ.5కోట్లు వరకు ఆర్థిక లావాదేవిలు జరుగుతోంది.కార్యాలయంలో ఏపిఎంతో పాటు6మంది సిసిలు, 1 ఎపిఎం, 1 అకౌంటెంట్‌లు పనిచేస్తున్నారు.

**ప్రభుత్వ నిధులంటే లెక్కలేదు..**

గ్రామాల్లో మహిళలను ఆర్థికంగా పరిపుష్టిచేయడం కోసం వెలుగు సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు రుణాలు అందించి వారిని ఆర్థిక పరిపుష్టిగా చేయడం కోసం ఈపథకాన్ని ఏర్పాటు చేశారు. అయితే కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, సంఘమిత్రలు గ్రామాల్లో నిరక్షరాస్యులైన మహిళలను ఆసరాగా చేసుకుని వారి నిధులను స్వాహాచేస్తున్నారు. ఒక్క చియ్యవరం గ్రామంలోనే రూ.2.16కోట్లు స్వాహాచేశారంటే ఇందులో రూ.54లక్షలు రికవరీ చేశారు.

**రుణాల స్వాహా చేసినా మళ్ళీ పోస్టింగ్:**

మండలంలోని కాసరం క్లస్టర్ పరిధిలోని చియ్యవరం గ్రామంలో జరిగిన అవినీతి అక్రమాలపై కోట్లు స్వాహాచేసిన నిధులలో మహిళా సిసిదే కీలకపాత్ర అనిచెప్పవచ్చు. తొట్లబేడు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఓ మహిళా నేతతో కలసి సుమారు రూ.40 నుంచి రూ.50వేలు నగదు స్వాహా చేసినట్లు సమాచారం. అనంతరం బుచ్చినాయుడుకండ్రిగ మండలానికి బదిలీకావడంతో ఇక్కడ కూడా తన చేతివాటాన్ని ప్రదర్శించి సుమారు రూ.20లక్షలను పైగా స్వాహాచేసినట్లు సమాచారం. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో 5సంవత్సరాలు పనిచేసి ప్రస్తుతం తిరిగి తొట్టంబేడు వెలుగు కార్యాలయంలో సిసిగా పని చేస్తోంది. సస్పెండ్ చేయకుండా ఉండడం అధికారుల నిర్లక్ష్యం అని చెప్పవచ్చును.అయితే సిసిని సస్పెండ్ చేసి స్వాహాచేసిన నిధులను ప్రభుత్వానికి చెల్లించేలా చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

**స్త్రీనిధి ప్రత్యేక బృందం విచారణ: నిర్ధారణ**

తొట్టంబేడు మండలంలోని చియ్యవరంలో జరిగిన కుంభకోణానికి సంబంధించి సోమవారం స్త్రీనిధి ప్రత్యేక బృందం విచారణ జరిపారు. ఈబృందంలో ఏజిఎం హేమంతకుమార్,మునిరత్నం,జిల్లా మేనేజర్లు వనజ, మురళి కృష్ణ,మల్లేశ్వరయ్యలు గ్రామంలో విచారణ జరిపారు.వీరి విచారణలో స్త్రీనిధి నిధులు కూడా సుమారు రూ.13లక్షలు దుర్వినియోగం అయినట్లు సమాచారం.ఈ మేరకు నివేదికలను ప్రభుత్వానికి అందిస్తామని విచారణ జర్పారు.

# ఉద్యోగ నియామకాలు

>> అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో నిజాయితీతో దేశం కోసం పనిచేస్తున్నారని ఇలాగే ముందుకు సాగితే 2047కల్లా వికసిత్‌భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని అన్నారు. దేశ అభివృద్ధి మొత్తం యువతపైనే ఆధారపడి ఉంటుందని అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అందుకనుగుణంగా మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్‌భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ పునరుత్పాదక ఇంధనం, పర్యాటక రంగాల్లో భారత్‌ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని అన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు కూడా ఉన్నారని మోడీ అన్నారు.

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం

>> తరగతులు కూడా చేపట్టనున్నారు. సివిల్స్‌కు ఏటా 100 మందికి శిక్షణ ఇచ్చేందుకు స్టడీ సర్కిల్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. నీతిపోస్ట్ పరిధిలో 5 ఎకరాలను సివిల్ సర్వీస్ కోచింగ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించనుంది. దీని కోసం ఇప్పటికే భవనానికి సంబంధించిన డిపిఆర్ సిద్ధం కాగా...500 మందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. 201419 మధ్య విదేశాల్లో చదువుకున్న బిసి విద్యార్థులకు రూ.81.65 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం నిధులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. వీటి కోసం 202425 బడ్జెట్ లో రూ.36.11 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి జిల్లాల్లో 13 బిసి భవనాల నిర్మాణాలకు 201617లో నాటి టిడిపి ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కో భవనం పూర్తికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా పెరిగిన ఖర్చుల నేపధ్యంలో రూ.10 కోట్లు కేటాయించాలని బిసి నేతలు కోరుతున్నట్లు సమీక్షలో చర్చించారు. అయితే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మూడు బిసిభవనాలు త్వరితగతిన పూర్తిచెయ్యాలని సిఎం ఆదేశించారు. మిగిలిన భవనాల నిర్మాణానికి ఇతర జిల్లాల్లో భూసేకరణ పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి చెప్పారు. బిసిల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బడ్జెట్ లో రూ.896.79 కోట్లు కేటాయించింది. రుణాల మంజూరుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు. గొర్రెల పెంపకం దారులకు అందించాల్సిన చేయూతపైనా సమీక్షలో చర్చ జరిగింది. అదే విధంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 13 జిల్లాల్లో కాపు భవన్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ. 2 కోట్ల చొప్పున కేటాయించేందుకు నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాహ్మణ కోఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని అధికారులు వివరించారు....ప్రతి సామాజిక వర్గానికి ఇలా కోఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ ఏర్పాటు చేసి ఆయా వర్గాలను బలోపేతం చేసేందుకు పని చేయాలని సీఎం సూచించారు. ప్రతి సామాజికవర్గంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న వాళ్ళు తమ వర్గానికి ఎంతో కొంత సాయం చెయ్యాలని చూస్తున్నారని...ఇలాంటి వారిని ప్రోత్సహించి ఆర్థికంగా ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ప్రయత్నం చేయాలని సిఎం సూచించారు.

**ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లు**

రాష్ట్రంలో త్వరలో ఎస్ఆర్ శంకరన్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం ఆదేశించారు. స్కిల్ ఎడ్యుకేషన్ లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సోషల్ ఎమోషనల్ స్కిల్స్, నైతిక విలువలు, నీతిశాస్త్రం, డిజిటల్ లిటరసీ, లీగల్ అవేర్‌నెస్ వంటివి ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందించనున్నారు. 26 జిల్లాల్లోని 104 బీసీ హాస్టళ్లలో పైలెట్ ప్రాజెక్టులుగా దీన్ని అమలు చేయనున్నారు. త్వరలోనే ఈ సెంటర్లను ప్రభుత్వం బిసి విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకురానుంది.

# శ్యామ్ బెనెగల్ ఇక లేరు

>> ప్రదర్శించారు. అదే చిత్రంలో నసీరుద్దీన్‌షా కూడా నటించారు. సాంప్రదాయ ప్రధాన సినిమా స్రవంతిని కళ్లకు కట్టినట్లు చూపించడంలో శ్యాంబెనెగల్ అందెవేసిన చేయి. సహజత్వం, సామాజిక స్పృహతో ఆయన చిత్రాలుండేవి. 1970-1980 మధ్యకాలంలో బహుముఖ ఆదరణ పొందిన చిత్రాలు తీశారు. ఆ చిత్రాలకు దర్శకత్వం వహించిన శ్యాం బెనెగల్ అనేక అవార్డులు కూడా సాధించారు. భూమిక(1977), జునూన్ (1978) ఆరోహణ్ (1982)నేతాజీ సుభాష్ చంద్రబోస్ ది ఫర్గాటెన్ హీరో(2004), మంథన్(1976), వెల్‌డన్ అబ్బా (2010)వంటిచిత్రాలు తీశారు. చిట్టచివరిగా ముజీబ్ అనే చిత్రాన్ని 2023లో తీశారు. ఆయన తీసిన మంథన్‌చిత్రం కేన్స్ చిత్రోత్సవంలో ప్రదర్శించారు. నసీరుద్దీన్‌షా, దివంగత నటి స్మితా పాటిల్‌లు ఈ చిత్రంలోనటించారు. 1977లో ఈ చిత్రం జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు పొందింది. గుజరాత్‌లోని సహకార పాల ఉద్యమాన్ని ఈ చిత్రంలోచూపించడంతో గుజరాత్‌రైతులు వెల్లువలా వచ్చి ఈచిత్రాన్ని చూసారు. 1934 డిసెంబరు 14వ తేదీ సికింద్రాబాద్ పరిధిలోని తిరుమలగిరిలో జన్మించిన బెనెగల్ కొంకణిభాష మాట్లాడే చిత్రాపూర్ సారస్వత్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. కర్ణాటకనుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన బెనెగల్ తండ్రి శ్రీధర్ బి బెనెగల్ మంచి ఫోటోగ్రాఫర్. ఉస్మానియా యూనివర్శిటీనుంచి శ్యాంబెనెగల్ ఎంఎ ఎకనమిక్స్ పట్టా పొందారు. హైదరాబాద్ ఫిలింసొసైటీని కూడా స్థాపించారు. ప్రముఖ దర్శకుడు గురుదత్ నాయనమ్మ, శ్యాంబెనెగల్ నాయనమ్మ ఇద్దరూ అక్కాచెల్లెళ్లు, దీనితో గురుదత్, శ్యామ్‌బెనెగల్‌లు ఇద్దరూ కూడా సోదరులుగా బంధువులయ్యారు. ముంబయి కేంద్రంగా ఉన్న అడ్వర్టయిజింగ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా 1959లో పనిచేసారు. ఆతర్వాత క్రియేటివ్‌హెడ్‌గా మారారు. గుజరాతీలో ఘెర్‌బేతా గంగా డాక్యుమెంటరీ తీశారు. అడ్వర్టయిజింగ్‌లో ఉండగానే సుమారు 900వరకూ ప్రాయోజిత డాక్యుమెంటరీలు తీశారు. పూణెలోని ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో పాఠాలు కూడా బోధించేవారు. ఆ తర్వాత రెండుసార్లు పూణె సంస్థకు ఛైర్మన్‌గాపనిచేశారు. 70కిపైగా లఘుచిత్రాలుకూడా తీశారు. హోమీజే బాబా ఫెలోషిప్‌కూడా పొందారు. శ్యాంబెనెగల్‌కు భార్య నీరాబెనెగల్, కుమార్తె ప్రియా బెనెగల్‌ఉన్నారు. ఆమె కాస్ట్యూమ్ డిజైనర్‌గా అనేక చిత్రాలకు పనిచేసారు. 1976లో పద్మశ్రీ, 1989లో సోవియట్‌ల్యాండ్ నెహ్రూ అవార్డు, 1991లో పద్మభూషణ్, కోల్‌కత్తా యూనివర్సిటీ 20212లో డీలిట్, 2013లో ఎఎన్ఆర్ జాతీయ అవార్డు. గ్వాలియర్‌లోని ఐటిఎం యూనివర్సిటీనుంచి 2016లో డీలిట్ గౌరవ పట్టాలు పొందారు.




సోమవారం జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

# రాష్ట్ర పండుగగా రథసప్తమి

>> ర్వులు జారీ చేశారని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకల ఏర్పాట్లుపై మంత్రి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, శ్రీకాకుళం, నరసన్నపేట శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తితో కలిసి సమీక్షించారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ముందుగా వేడుకలకు సంబంధించి చేపట్టనున్న పనులపై నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వామి వారికి పట్టు వస్త్రాలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చేతుల మీదుగా అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రథసప్తమికి రెండు రోజుల ముందు నుంచే కార్యక్రమాలు నిర్వహించాలని, ఆలయానికి రంగులు వేయాలన్నారు. డిసిఎంఎస్ కార్యాలయం నుంచి మూడు లైన్లలో దర్శనానికి ఏర్పాటు చేయాలని ప్రతి పాస్‌పై క్యూఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలనిఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు. దోనర్లు, ఐదు వందల టికెట్, ఉచిత దర్శనం వారికి డిసిఎంఎస్ నుంచి, వివిపిలకు ఆలయ ముఖద్వారం నుంచి ప్రవేశం కల్పించాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు సిద్ధం చేయాలన్నారు. పారిశుధ్యం, వాహనాల ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాలు పక్కాగా ఉండాలన్నారు. పార్కింగ్‌కు ముందుగా మూడు ప్రాంతాలు గుర్తించాలన్నారు. కేశఖండనశాల ఏర్పాట్లుపై దృష్టి సారించాలన్నారు. మంత్రి గూగుల్ మ్యాప్‌లో అరసవిల్లి పరిసర ప్రాంతాలు పరిశీలించారు. కోవెల ఎదురుగా ఉన్న షాప్‌లు తొలగించాలని, దానికి సంబంధించిన అనుమతులు తెప్పించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. దేవాలయానికి డొనేషన్ ఇచ్చిన వారు జనవరి 5వ తేదీలోగా కోవెల కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి మాత్రమే డోనర్ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ప్రతి 300, 400 మీటర్లకు త్రాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఉచిత ప్రసాదం అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మీడియాకి సంబంధించి లింక్ అందజేయడం జరుగుతుందన్నారు. మీడియా పాయింట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మందుగుండు సామాగ్రి సిద్ధం చేసుకోవాలన్నారు. రెండవ సమావేశం కోవెలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ అప్పారావు, ఆర్‌డిఓ సాయి ప్రత్యూష, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ బి.మీనాక్షి, సంబంధిత శాఖల అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నో డిటెన్షన్ విధానం రద్దు

>> 8వ తరగతుల విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత తప్పనిసరి చేసింది. అయితే ఫెయిలైన విద్యార్థులకి మరో అవకాశం కల్పించనున్నారు. ఫెయిలైన విద్యార్థులకు 2 నెలల వ్యవధిలో మరోసారి పరీక్ష నిర్వహించనున్నారు. ఫెయిలైన వారికి 2 నెలల్లో నిర్వహించే పరీక్షలో పాస్ అయితే పైతరగతికి అనుమతించే అవకాశం ఉంటుంది. నో డిటెన్షన్ విధానం అనేది విద్యాహక్కు చట్టం ద్వారా అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ నిబంధన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 3 వేల స్కూళ్లకు మాత్రమే వర్తించనుంది. వాటిల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ కూడా ఉంటాయి. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలో ఉండటం వలన ఈ విషయంలో రాష్ట్రాలు నిర్ణయం తీసుకునే హక్కు ఉంటుంది. దీంతో దేశ వ్యాప్తంగా ఇప్పటికే నో డిటెన్షన్ విధానాన్ని 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు రద్దు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రస్తుతం నో డిటెన్షన్ విధానం అమల్లో ఉంది. కేంద్ర ప్రభుత్వం 2010లో బాలల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు నిబంధనలను అధికారికంగా సవరించింది. 5వ, 8వ తరగతి విద్యార్థులకు సక్రమంగా బోర్డు పరీక్షలు నిర్వహించే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పించింది. 2009లో అమల్లోకి వచ్చిన నో డిటెన్షన్ విధానానికి దీని ద్వారా చెక్ పడనుంది. చివరగా 2019లో రైట్ టూ ఎడ్యుకేషన్(ఆర్‌టీఈ)లో పలు సవరణలు చేశారు. అందులో ఐదేళ్ల తర్వాత ఇప్పుడు మరోసారి సవరణలు చేపట్టగా... 5వ, 8వ తరగతి పిల్లలకు డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలి నిర్ణయించారు. ప్రాథమిక విద్యను పూర్తి చేసే వరకు ఏ పిల్లవాడిని పాఠశాల నుండి బయటికి పంపించరాదని కేంద్రం స్పష్టం చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 570548
2nd Prize Rs.7000/- 68532
3rd Prize Rs.3500/-
03404 04607 06308 15549 33269
49778 79179 86875 88173 94937
4th Prize Rs.200/-
0096 0802 5494 5997 6235
6629 7504 8454 9122 9907
5th Prize Rs.100/-
0770 3275 3286 4146 4913
5260 5315 5777 7367 7979
6th Prize Rs.50/-
0047 1455 3076 3853 5994 7898
0126 1551 3085 4086 6182 7927
0140 1616 3141 4097 6202 8117
0219 1727 3159 4161 6217 8287
0225 1863 3166 4473 6249 8314
0275 1967 3181 4633 6356 8441
0373 2031 3184 4692 6479 8497
0483 2091 3260 4764 6483 8553
0541 2101 3422 4788 6531 8598
0577 2130 3455 4934 6541 8697
0623 2149 3564 5043 6609 8939
0867 2261 3610 5267 6823 9229
0938 2369 3653 5355 6852 9278
0966 2387 3671 5565 7223 9525
1151 2935 3672 5692 7410 9784
1171 3015 3736 5752 7429
1356 3064 3777 5982 7463

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 434680
2nd Prize Rs.7000/- 54451
3rd Prize Rs.3500/-
03902 23140 23252 33143 43716
45954 52149 54710 65934 84812
4th Prize Rs.200/-
0824 1949 4326 5033 5778
6899 8119 8325 8557 8583
5th Prize Rs.100/-
0304 0433 1176 1256 1553
3598 4903 7625 7709 8827
6th Prize Rs.50/-
0017 1644 2947 4595 6104 8374
0029 1700 2950 4659 6390 8562
0235 1719 2953 4751 6412 8639
0238 1736 3050 4754 6551 8750
0498 1756 3094 4778 6668 8976
0530 1792 3242 4972 6701 9260
0574 1888 3460 5093 6814 9421
0722 1910 3511 5102 6919 9448
0726 1935 3559 5308 6985 9503
1052 1997 3673 5600 7413 9551
1267 2507 3744 5775 7670 9568
1289 2529 4054 5802 7689 9663
1451 2797 4064 5815 7762 9670
1487 2836 4080 5956 7887 9742
1518 2920 4200 6033 8304 9756
1566 2940 4259 6065 8314
1639 2941 4349 6073 8361

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 568578
2nd Prize Rs.7000/- 50575
3rd Prize Rs.3500/-
13130 21382 35565 39899 43139
52813 71120 80513 89369 91446
4th Prize Rs.200/-
1397 1847 1863 2188 2603
2621 3041 8502 8713 8798
5th Prize Rs.100/-
1089 3584 3969 5753 6763
7110 8065 8589 9661 9814
6th Prize Rs.50/-
0353 2012 3455 4736 7116 8418
0400 2076 3470 4888 7142 8549
0449 2147 3525 5010 7204 8626
0510 2164 3543 5323 7270 8712
0528 2223 3649 5361 7326 8899
0530 2345 3658 5387 7363 8926
0691 2368 3676 5703 7488 9148
0859 2387 3765 5914 7568 9231
0927 2787 3774 6039 7570 9352
0952 2901 3807 6157 7709 9417
1212 2978 3814 6247 7911 9485
1449 3000 3815 6251 8056 9551
1548 3052 3898 6349 8069 9559
1650 3223 4054 6368 8122 9663
1668 3371 4180 6564 8353 9680
1851 3398 4207 6616 8382
1927 3447 4355 7030 8413

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 192135
2nd Prize Rs.7000/- 33210
3rd Prize Rs.3500/-
00788 03684 08858 16726 19516
27773 36344 57727 61504 74340
4th Prize Rs.200/-
0864 1809 3575 3737 5429
7369 8325 8789 9049 9062
5th Prize Rs.100/-
0135 0493 1001 4094 4372
4491 5916 6259 6579 8013
6th Prize Rs.50/-
0000 2614 4224 6382 7936 8790
0598 2652 4342 6515 7949 8850
0630 2901 4378 6547 7956 9127
0944 2961 4411 6656 7966 9187
1030 2971 4413 6816 8133 9255
1486 3139 4445 6820 8151 9321
1547 3178 4716 6824 8190 9386
1562 3238 4982 6961 8204 9569
1861 3278 5092 7113 8244 9578
2092 3284 5137 7114 8267 9607
2111 3410 5390 7120 8301 9680
2151 3567 5559 7175 8334 9705
2203 3844 5921 7401 8340 9734
2218 3890 5933 7525 8464 9876
2424 4036 6067 7575 8507 9993
2481 4124 6196 7839 8696
2556 4162 6350 7905 8751

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 764218
2nd Prize Rs.7000/- 39881
3rd Prize Rs.3500/-
12032 29505 42458 56053 69789
81580 90270 91722 96051 96474
4th Prize Rs.200/-
0522 1358 3700 4352 5200
5906 6362 7248 8195 9778
5th Prize Rs.100/-
0312 2568 3127 3355 4863
8385 9166 9447 9877 9991
6th Prize Rs.50/-
0211 1703 2988 3630 6001 8159
0269 1993 3016 3747 6201 8405
0352 2034 3048 4168 6295 8441
0628 2123 3098 4169 6595 8589
0691 2263 3112 4362 6618 8772
0736 2291 3144 4426 6636 8898
0856 2317 3165 4458 6685 8937
1027 2335 3178 4669 6758 8941
1082 2457 3195 4679 7207 9202
1162 2485 3219 4753 7301 9215
1251 2547 3256 5112 7416 9581
1261 2560 3418 5337 7544 9623
1431 2572 3437 5390 7627 9707
1471 2592 3488 5488 7687 9843
1515 2620 3568 5725 7725 9911
1535 2857 3572 5751 7743
1686 2965 3596 5762 7975

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 334292
2nd Prize Rs.7000/- 48322
3rd Prize Rs.3500/-
05548 11303 12608 15504 15772
44236 50008 52215 87087 94301
4th Prize Rs.200/-
0135 4133 6317 6771 6784
7171 7804 8155 8409 9888
5th Prize Rs.100/-
0442 0913 0959 2461 3820
5810 7749 8345 9485 9694
6th Prize Rs.50/-
0169 2101 3048 4839 6530 8445
0351 2117 3158 5124 6534 8675
0361 2229 3290 5327 6560 8864
0409 2241 3384 5362 6709 8890
0438 2311 3427 5414 6827 8960
0594 2480 3573 5553 7029 8964
0625 2483 3661 5579 7120 8992
0739 2511 3728 5797 7166 9293
0742 2599 3748 5861 7203 9372
0747 2617 3783 5905 7216 9443
0934 2621 3893 6123 7495 9454
1358 2667 3933 6287 7660 9467
1402 2680 4208 6328 7713 9470
1413 2687 4445 6359 7797 9946
1695 2778 4474 6379 7937 9986
1791 2868 4510 6432 8148
1976 2888 4628 6460 8393

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 554420
2nd Prize Rs.7000/- 30898
3rd Prize Rs.3500/-
02907 16581 32578 50937 61599
74083 81838 83937 96174 97468
4th Prize Rs.200/-
0244 1200 1267 2057 3270
5280 5717 6461 6465 6945
5th Prize Rs.100/-
0371 1011 2185 2206 5948
6411 8244 8431 9476 9667
6th Prize Rs.50/-
0054 1592 3395 5827 6932 8776
0143 1595 3789 5920 7071 8798
0218 1719 3814 5936 7343 8837
0356 1832 3919 5964 7509 8838
0363 2023 3934 5999 7555 8868
0416 2423 4058 6086 7691 8932
0460 2514 4333 6140 7703 9024
0468 2561 4338 6216 7711 9109
0511 2632 4833 6219 7757 9156
0617 2662 5066 6317 7890 9295
0708 2672 5184 6404 8178 9536
0769 2706 5328 6422 8358 9648
1122 2852 5449 6479 8377 9826
1131 2885 5570 6574 8414 9852
1140 3005 5631 6579 8463 9948
1462 3053 5669 6644 8602
1519 3341 5813 6830 8767

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 762184
2nd Prize Rs.7000/- 15334
3rd Prize Rs.3500/-
02151 04783 21138 42407 49419
62927 77738 77810 80143 88982
4th Prize Rs.200/-
0955 2253 2276 3261 3456
4082 5750 6909 9260 9688
5th Prize Rs.100/-
0148 3422 3855 3998 4160
4659 5960 6460 6800 8731
6th Prize Rs.50/-
0014 2586 4776 6176 8003 9150
0078 2960 4777 6328 8072 9159
0156 3106 4860 6362 8134 9237
0277 3125 4921 6400 8252 9321
0313 3196 5069 6601 8349 9357
0349 3306 5188 6623 8367 9401
0428 3445 5297 6661 8374 9436
0516 3625 5373 6855 8399 9682
0788 3667 5399 7014 8488 9703
0820 3711 5454 7091 8509 9802
0879 4093 5621 7100 8669 9812
0926 4215 5680 7147 8762 9839
1045 4396 5904 7507 8791 9899
1055 4421 6072 7564 8924 9933
1150 4502 6115 7588 8956 9962
1795 4576 6126 7877 9009
2080 4722 6130 7891 9095

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 976389
2nd Prize Rs.7000/- 62797
3rd Prize Rs.3500/-
15651 23814 33033 36305 64002
66227 71688 73824 80165 84973
4th Prize Rs.200/-
0622 2062 2610 3304 3368
3421 4187 5018 5280 9267
5th Prize Rs.100/-
0185 0914 2805 3024 3648
3992 6407 7260 9065 9488
6th Prize Rs.50/-
0135 1862 3441 5138 6323 8219
0204 1967 3474 5242 6371 8224
0583 1976 3488 5281 6395 8287
0601 2059 3578 5290 6494 8343
0714 2472 3690 5333 6553 8460
0796 2483 3736 5426 6573 8509
1056 2657 4036 5510 6868 8599
1064 2751 4051 5601 6908 8919
1107 2811 4076 5811 6950 9074
1122 2918 4165 5862 7383 9365
1365 2939 4415 6003 7481 9399
1483 2947 4416 6029 7851 9584
1573 3016 4466 6159 7892 9788
1647 3147 4661 6167 7993 9874
1711 3219 4666 6205 8002 9951
1796 3308 4856 6228 8003
1838 3315 5125 6294 8095

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 244290
2nd Prize Rs.7000/- 58845
3rd Prize Rs.3500/-
02822 23844 34751 56218 64022
76421 85103 89266 94446 97794
4th Prize Rs.200/-
0231 0388 0920 2981 3245
5531 5797 7324 8807 8964
5th Prize Rs.100/-
0064 1149 1614 3330 3358
4238 4928 6559 6771 9586
6th Prize Rs.50/-
0077 1503 3820 5428 7336 8383
0159 1531 3904 5432 7476 8601
0171 1639 4109 5516 7531 8778
0264 1724 4275 5635 7625 8781
0364 1725 4355 5697 7703 8785
0400 2026 4386 5758 7744 8891
0408 2135 4440 5828 7753 8969
0542 2373 4443 5890 7763 9081
0879 2456 4545 5951 7843 9114
0948 2550 4682 6057 7924 9121
1000 2707 4870 6494 7939 9387
1204 2842 4917 6509 7972 9442
1215 2967 4983 6558 8122 9565
1231 3441 5268 6862 8246 9686
1287 3483 5311 6933 8251 9987
1367 3516 5382 6942 8253
1376 3734 5405 7033 8303

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 831554
2nd Prize Rs.7000/- 97203
3rd Prize Rs.3500/-
18844 29400 31428 42803 53533
64204 64640 75766 86637 97738
4th Prize Rs.200/-
1055 2269 3893 4653 5210
5843 5995 6449 7527 8437
5th Prize Rs.100/-
2261 2628 2632 3227 4488
4717 5059 5948 7001 8260
6th Prize Rs.50/-
0023 2119 3954 5139 7301 8549
0070 2391 3962 5197 7304 8730
0445 2451 4071 5311 7365 8804
0510 2549 4091 5313 7723 8817
0761 2586 4102 5532 7741 9152
0850 2740 4311 5550 7877 9193
0914 2744 4473 5836 7897 9201
0920 2990 4503 6059 8109 9227
0982 2998 4517 6421 8114 9238
1007 3007 4560 6499 8189 9484
1547 3183 4728 6684 8238 9597
1653 3334 4823 6738 8277 9693
1711 3538 4845 6791 8315 9696
1800 3543 4952 7000 8369 9778
1803 3615 4984 7016 8431 9876
1809 3646 5001 7036 8463
1839 3821 5037 7246 8481

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 241460
2nd Prize Rs.7000/- 74913
3rd Prize Rs.3500/-
17689 28761 39931 41262 52489
63663 74297 85959 96198 96451
4th Prize Rs.200/-
0113 0603 0762 1870 2510
3090 5654 6800 6813 8383
5th Prize Rs.100/-
0283 0473 0876 2054 2594
3065 3815 5798 5908 5963
6th Prize Rs.50/-
0033 1210 2799 5193 6917 8703
0049 1288 3173 5258 7069 8765
0302 1530 3315 5441 7084 8794
0356 1544 3337 5450 7245 9059
0357 1704 3364 5494 7274 9079
0458 1726 3768 5510 7342 9132
0629 1835 3812 5511 7436 9157
0636 2000 3847 5659 7498 9270
0724 2085 4008 5730 7531 9325
0806 2101 4160 5922 7578 9359
0817 2176 4203 5945 7938 9364
0825 2289 4374 6027 7976 9472
0839 2296 4514 6029 8209 9498
0891 2329 4775 6039 8337 9609
0935 2369 4835 6136 8423 9742
1008 2564 5003 6665 8476
1014 2566 5037 6851 8503

# ప్రధాన నగరాల అభివృద్ధి

>> సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో 7 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం నుంచి ఆమోదం తెచ్చుకుని, 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టిందని గుర్తు చేశారు. రూ.3.90 లక్షలు ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 7 లక్షల ఇళ్లు పూర్తయ్యేవని తెలిపారు జగన్ ప్రభుత్వం 7 లక్షల ఇళ్లను 2.61 లక్షలకు కుదించిందని విమర్శించారు. ఈ 2.61 లక్షల ఇళ్లు పూర్తి చేసేందుకు 7 వేల 512 కోట్ల రూపాయలు అవసరం అవుతాయన్నారు. కట్టని ఇళ్లకు గత ప్రభుత్వం రుణం తీసుకుని అనేక సమస్యలు తెచ్చిందని మండిపడ్డారు. బ్యాంకులకు 102 కోట్లు కడితే కానీ ఇళ్ల నిర్మాణం ముందుకు కదలని పరిస్థితి నెలకొందన్నారు. బ్యాంకులకు కట్టాల్సిన రూ.. 102 కోట్లు విడుదలకు సిఎం ఆమోదం తెలిపారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణ ఖర్చు భారం ఏదీ ప్రజలపై పడదని తెలిపారు. భూములు అమ్మకం, రాజధాని అభివృద్ధి ద్వారా జరిగే సంపద సృష్టితోనే రాజధాని నిర్మాణానికి తీసుకునే రుణాలు చెల్లిస్తామన్నారు. వైఎస్సార్సీపీ నేతలకు ఇంకా అమరావతి రాజధానిపై కక్ష తీరనందుకే తమ మీడియా ద్వారా విష ప్రచారం కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో మరో 2,723 కోట్ల రూపాయల రాజధాని అమరావతి నిర్మాణ పనులకు సిఎం ఆమోదం తెలిపారు.

ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు సమావేశం నిర్ణయం తీసుకుంది. రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్ ప్రాజెక్టుపైనా చర్చించారు. ఇప్పటివరకూ 47, 288 కోట్ల రూపాయల విలువైన పనులు చేపట్టేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. వచ్చే నెల 15 కల్లా రాజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని సమావేశంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేసి ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 7 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం నుంచి ఆమోదం తెచ్చుకుని, 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టిందని నారాయణ గుర్తు చేశారు. 3.90 లక్షల రూపాయలు ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 7 లక్షల ఇళ్లు పూర్తయ్యేవని తెలిపారు. జగన్ ప్రభుత్వం 7 లక్షల ఇళ్లను 2.61 లక్షలకు కుదించిందని విమర్శించారు. ఈ 2.61 లక్షల ఇళ్లు పూర్తి చేసేందుకు 7 వేల 512 కోట్ల రూపాయలు అవసరం అవుతాయన్నారు. బ్యాంకులకు 102 కోట్లు కడితే కానీ ఇళ్ల నిర్మాణం ముందుకు కదలని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. బ్యాంకులకు కట్టాల్సిన 102 కోట్లు విడుదలకు సీఎం ఆమోదం తెలిపారని వ్యాఖ్యానించారు.

# నేటినుంచి జగన్ పులివెందుల పర్యటన

**విజయవాడ,డిసెంబరు 23, ,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి నుంచి నాలుగు రోజుల పాటు మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్సీ అధ్యక్షుడు వైయస్ జగన్ పులివెందుల పర్యటించనున్నారు.వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరించి ఈ నెల24న ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు, అనంతరం ప్రేయర్ హాల్‌లో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఆ తర్వాత కడప నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారు, మధ్యాహ్నం 3.30 గంటలకు ఇడుపులపాయ నుంచి పులివెందుల వెళ్లి రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారుఈ నెల 25న ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు, ఆ తర్వాత మధ్యాహ్నం 2.30 గంటలకు తాతిరెడ్డిపల్లిలో రామాలయాన్ని ప్రారంభించిన అనంతం పులివెందుల చేరుకుని రాత్రికి బస చేస్తారుఈ నెల26నపులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారుఈ నెల 27నఉదయం 9 గంటలకు పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి హాజరవు తారు, అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

# బలహీనపడిన అల్పపీడనం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:**పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి తీరానికి సమీపంలోనే ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. తీరం వద్దే ఉండటం వల్ల ఆకాశం మేఘావృతమై ఉన్నట్లు తెలిపింది. మరో రెండు రోజులపాటు ఇదే వాతావరణం కొనసాగుతుందని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని పేర్కొంది. విశాఖ పోర్టులో మూడో నెంబర్ సాధారణ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గురువారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. అల్పపీడన ప్రభావంతో సోమవారం నుంచి గురువారం వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ నెల 16న అల్పపీడనం ఏర్పడింది. తర్వాత వాయుగుండంగా బలపడి, తమిళనాడు తీరానికి దగ్గరగా వెళ్లొచ్చని నిపుణులు భావించారు. తర్వాత రెండు రోజులకు తీవ్ర అల్పపీడనంగా బలపడి ఏపీ తీరం వైపు వచ్చింది. మరో రెండు రోజులకు వాయుగుండంగా మారింది.అనంతరం తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది.

## వారం - వర్జ్యం

తేది : 24-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
నవమి రా. 7.53
హస్త మ. 12.16
వర్జ్యం : రా. 9.18-11.06
దు. ఉ. 8.55-9.39,
2) రా. 10.13-10.57
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** అనవసర విషయములతో కాలయాపన అయ్యే సూచనలు గోచరిస్తున్నాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం:** ఆదాయ వ్యయాలతో సమతుల్యత ఏర్పడుతుంది. కీలక నిర్ణయాలు తీసుకొంటారు.

**మిథునం:** భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా కొత్త పెట్టుబడులను పెడతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కర్కాటకం :** నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వస్తులాభం.

**సింహం:** కీళ్లనొప్పులు, వెన్ను నొప్పులు బాధిస్తాయి. వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి.

**కన్య :** నూతన పరిచయాలు ఏర్పడుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:**ప్రభుత్వరంగంలోని వారికి అనుకూలం. తీర్థయాత్రలు చేసే సూచనలున్నాయి.

**ధనుస్సు:** వాహన, గృహం, శుభకార్యాల సంబంధమైన విషయాలకు గాను ఎక్కువగా ఖర్చుచేయవలసి వస్తుంది.

**మకరం:** చిన్ననాటి స్నేహితులను కలుసుకొనటం వలన గతస్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటారు.

**కుంభం:** సేవా కార్యక్రమములకు గాను చందాలను పోగు చేస్తారు. మీ ప్రతిష్ఠపెరుగుతుంది.

**మీనం :** మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరును గడిస్తారు. ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైకుంఠ ఏకాదశిన 'మాజీ'లకు ద్వారదర్శనం 'నో'!

**ఏకాదశి నుండి తొమ్మిదిరోజులు అనుమతి**


**టిక్కెట్, టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు**



**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** వైభానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవని, ఆ పదిరోజులకు సంబంధించి వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించ చుడుతుందని స్పష్టం చేసింది. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ వివిఐపిలకు మినహాయించి మరెవ్వరికీ వివిఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. వైకుంఠ ఏకాదశి జనవరి 10వతేదీ, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా 11వతేదీ నిర్ణయం చారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. భక్తులకు మోక్ష మార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఏర్పాట్లు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులకు అదిక ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆలోపల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. దర్శన టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. రాజ్యాంగ పరిధిలోని ప్రోటోకాల్ వివిఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు, వృద్దులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. భక్తులకు కేటాయించిన టైమ్‌స్లాట్‌టోకెన్లలో నిర్దేశిత సమయానికే క్యూలైన్లలోనికి చేరుకోవాలని సూచిస్తున్నారు.

**జనవరి 10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన జనవరి 10వతేదీ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం జరుగుతుంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

# తిరుమల సమాచారం



## అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్రసాదం విభాగానికి తనవంతుగా ఓ దాత 1,00, 10,116రూపాయలు విరాళమిచ్చాడు. తిరుపతి లక్కీపర్‌యు ఎగ్జిమ్స్ కంపెనీకి చెందిన సూర్య పవన్‌కుమార్ దాత భక్తుడు అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు. దాతను ఈ సందర్భంగా ఇద్దరు అధికారులు అభినందించారు.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం: జస్టిస్ మహేశ్వరి

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ జెకె మహేశ్వరి తెలిపారు. స్వా మివారి ఆశీస్సులు లభించాయని తెలిపారు. సోమవారం ఉదయం జస్టిస్ మహేశ్వరి కుటుం బంతో కలసి తిరుమలేశుని ఆలయంలోనికి చేరు కున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు.

## దైవ నామస్మరణతోనే మోక్షం: విద్యేశతీర్థ శ్రీపాదరు

**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రతి ఒక్కరూ దైవనామస్మరణ, భక్తిభావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని ఉడిపి భండారికేరి మఠం పీఠాధిపతి హెచ్‌హెచ్ విద్యేశతీర్థ శ్రీపాదరు స్వామి తెలిపారు. తిరుమల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే లోకక్షేమం ఉంటుందని అన్నా రు. సోమ వారం ఉద యం శిష్యు లతో కలసి తిరుమ లకు వచ్చిన స్వా మికి టిటిడి అద నపు ఇఒ చిరుమామిళ్ళ వెం కయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు.

**CORRIGENDUM**

**OFFICE OF THE MADANAPALLE MUNICIPALITY**

RFP NOTIFICATION IFB.No.1332/MDP/CBG/2024-25, Tender ID: 760040

Roc.No.26109/2024/JA(6)Mpl/E1 Dated : 23.12.2024

Refering to the Notification issued on 12.11.2024 in "VAARTHA" and 'THE HINDU" daily newspaper, the schedule is revised as follows.

Bid Submission Start Date & Time : 23-12-2024 at 04.00 PM

Bid submission Closing Date & Time : 26-12-2024 at 04.00 PM

*NOTE : All other Terms and Conditions are unaltered.*

**Commissioner**

**Madanapalle Municipality**

# అన్యమత ఉద్యోగులపై చర్యలకు నేడు బోర్డు కీలక నిర్ణయం

**రాజకీయ వ్యాఖ్యలపై మరింత కఠినంగా చట్టం అమలుకు తీర్మానం**

**తిరుమల జలాశయాలు ప్రభుత్వ జలవనరులశాఖకు అప్పగించేందుకు చర్చ**

**వైకుంఠ ఏకాదశి,ద్వాదశి టిక్కెట్లపై స్పష్టత**



**తిరుమల,డిసెంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధ హోదాల్లో ఉద్యోగులు హిందువులే ఉండాలనే చట్టం ప్రకారం అన్యమత ఉద్యోగులపై అనుసరించాల్సిన చర్యలపై మంగళవారం (నేడు)తిరుమలలో జరిగే బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే 31 మందివరకు టిటిడిలో హిందూయేతర ఉద్యోగులున్నట్లు టిటిడి విజిలెన్స్ అధికారులు గుర్తించారు. వీరందరినీ ప్రభుత్వ శాఖలకు పంపడం, విఆర్ఎస్ ఇవ్వాలని బోర్డు నిర్ణయం మేరకు చర్యలు తీసుకునే దిశగా రెండవసమావేశంలో నేడు వారిపై తుది నిర్ణయం వెలువడించనున్నారు. హిందూయేతర ఉద్యోగుల వల్ల తిరుమలలో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయనేది టిటిడి గ్రహించింది. గత తొలి సమావేశంలోనే టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తీర్మానించారు. దీనిపై నేడు మరి కీలకంగా ఆమోదం తెలియజేయనున్నారు. శ్రీవాణి ట్రస్ట్ పేరును మార్పుచేయాలని గత సమావేశంలో నిర్ణయించినా అందుకు తలెత్తే సమస్యలు, లోటుపాట్లను ఎలా అధిగమించాలనేది నేడు చర్చించనున్నారు. తిరుమలకొండపై తాగునీటి అవసరాలకు టిటిడి జలవనరులవిభాగం ఆధీనంలో ఉన్నటువంటి ఐదు ప్రధానజలాశయాలు రాష్ట్రప్రభుత్వం జలవనరుల శాఖకు అప్పగించే అంశంపై చర్చించి నిర్ణయం వెలువడించనున్నారు. ఈ జలాశయాల భద్రతతోబాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వీటిని ప్రభుత్వం ఆధీనంలోకి అప్పగించాలనేది ప్రస్తుత బోర్డు నిర్ణయం. దేవుని దర్శనానికి వచ్చిన రాజకీయనేతలు ఎవరూ కూడా రాజకీయ వ్యాఖ్యలు ,వివాదాస్పద వ్యాఖ్యలు చేయరాదని తీర్మానించినా,దానిపై చట్టం చేసి మరింత కఠినంగా వ్యవహరించాలని విజిలెన్స్, పోలీసులకు ఆదేశాలివ్వనున్నారు. అంతేగాక ఎవరైనా రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసి నోరుజారితే వాళ్ళు తిరుమలదిగేలోపు కేసు నమోదుకు పోలీసులకు అవసరమైన అధికారాలు కల్పించనున్నారు. ఇదేగాక రానున్న జనవరి 10వతేదీ నుండి 119వతేదీ వరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో బోర్డు సభ్యులు, వారి కుటుంబాలకు, కేంద్ర, రాష్ట్రమంత్రులకు ,ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, వైకుంఠ ఏకాదశి, ద్వాదశిన టిక్కెట్లు కేటాయింపు అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొండపై అనధికార తట్టలు, పట్టలు, దుకాణాదారుల ఆక్రమణలపై బోర్డులో కీలక నిర్ణయం తీసుకుని తదుపరి చర్యలకు ఉపక్రమించేలా అధికారులకు ఆదేశాలివ్వనున్నారు. టిటిడి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు రెండవ సమావేశం మరింత కీలకంగానే ఉండనుందనేది తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో 76మందికి రైల్వే జిఎం విశిష్ట రైల్ సేవ పురస్కారం

## 30న అవార్డులు ప్రదానం

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 23,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే 69వ వారోత్సవాలను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచిన వారికి రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అతివిశిష్ట్ రైల్‌సేవ పురస్కారంతో సత్కరించనున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే శాఖ జోన్ పరిధిలో 2023-24ఆర్థిక సంవత్సరంలో విశిష్టప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన పన్నెండు విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించి వ్యక్తిగత జీఎం అవార్డులకు ఎంపిక చేశారు. ఈ మేరకు తాజాగా సోమవారం జీఎం అవార్డులను ప్రకటించారు. ఈనెల 30న జరిగే కార్యక్రమంలో జనరల్‌మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తారు. **గుంతకల్లు రైల్వే డివిజన్ నుంచి జీఎం అవార్డులకు ఎంపికైన వారు**: సీనియర్ సెక్షన్ ఇంజనీర్(పి-వే)గా పనిచేస్తున్న ప్రితం కుమార్,ట్రాక్ మెయింటైనర్‌గా పనిచేస్తున్న దేవ కుమార్ కమర్షియల్ ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వడ్డేమాను ఉమామహేశ్వర్‌రెడ్డి,సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (డీజిల్/ఎలక్ట్రికల్)గా పనిచేస్తున్న సి మనోజ్ కుమార్,ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కె మల్లికార్జున,మెయిల్/ఎక్స్‌ప్రెస్ గార్డుగా పనిచేస్తున్న సి చంద్రమోహన్‌లు జీఎం అవార్డులకు ఎంపిక అయ్యారు.

**విభాగాల వారిగా ఎంపికైన వారి వివరాలు ఇలా వున్నాయి :** సాధారణ పరిపాలన విభాగం నుంచి ఇద్దరు,అకౌంట్స్-01,కమర్షియల్-06,ఎలక్ట్రికల్-10,సివిల్ ఇంజనీరింగ్-15, మెకానికల్-16, పర్సనల్ విభాగం నుంచి 02,మెడికల్-02, ఆపరేటింగ్-13,ఎస్అండ్‌టి-5,సెక్యూరిటీ-02, స్టోర్స్ విభాగం నుంచి ఇద్దరు చొప్పున మొత్తం పన్నెండు విభాగాల నుంచి 76మంది సిబ్బందికి రైల్వే జీఎం విశిష్ట రైల్ సేవ పురస్కార్ అవార్డులను ఎంపిక చేసినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి.

# ఆర్టీసీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు

## కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నందు 8 నూతన ఆర్టిసి బస్సులను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీని బలోపేతం చేసి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందని రాబోయే కాలంలో ఏపీఎస్ఆర్టీసీని పూర్తి ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవలందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజులలో ఎక్కడ చూసినా ఎలక్ట్రిసిటీ తో నడిచే బస్సులను రోడ్లపైకి తీసుకురావడం జరుగుతుం దన్నారు.

# ఓ విద్యార్థిని పట్ల మంత్రి లోకేష్ ఉదారత



**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉదారతను ఓ విద్యార్థిని పట్ల చూపించారు. సామాజిక మాధ్యమాల్లో తన దృష్టికి వస్తున్న సమస్యలపై త్వరిత గతిన స్పందిస్తూ ఔరా అనిపించుకుంటున్నారు. విద్యార్థుల సమస్యలపై లోకేష్ స్పందిస్తున్న తీరుపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఓ విద్యార్థికి తాను అండగా ఉన్నానంటూ నారా లోకేష్ భరోసా ఇచ్చారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి చెందిన ఓ విద్యార్థిని మెదడు సంబంధిత సమస్యతో తీవ్రంగా బాధపడుతోంది. విద్యార్థిని సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో లోకేష్ స్పందించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. మంత్రి లోకేష్ చేసిన సాయంపై విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన మురపాల అనూష అనే విద్యార్థిని నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. ఎంతో చురుగ్గాఉండే అనూషకు హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె ప్రాణం నిలబెట్టేందుకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదిక 'ఎక్స్" ద్వారా మంత్రి నారా లోకేష్‌కు అనూష సహచర విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులు విజ్ఞప్తి చేశారు. దాంతో లోకేష్ వెంటనే స్పందించి తన టీం ద్వారా అవసరమైన వైద్యసాయం అందించాలని సూచించారు. అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు ట్రిపుల్ ఐటీపూర్వ విద్యార్థిని పద్మజ ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ధన్యవాదాలు లోకేష్ అన్న అంటూ నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పోస్టులు పెడుతూ అభిమానం చాటుకున్నారు.గతంలో కూడా పలువురు విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బాసటగా నిలిచిన వైనాన్ని విద్యార్థులు గుర్తుకు తెచ్చుకున్నారు. ఆపదలో సాయం చేయడంలో లోకేష్ ఎప్పుడూ ముందు ఉంటారని విద్యార్థులు నారా లోకేష్‌కు ధన్యవాదాలు చెబుతున్నారు.

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్

10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర). ఫోన్: 7995565212

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

**బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్** తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో **ROSAR బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్**కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికీ ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఇన్‌ఫ్రాటెక్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **2. కుమారి. జగుపిల్ల సాయి సిరి లాస్య,** తండ్రి : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **3) కుమారి. జగుపిల్ల దూండి ప్రియ,** తండ్రి : శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **4. శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు,** తండ్రి: పోతన్న, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **5. శ్రీమతి జగుపిల్ల ఉమామహేశ్వరి,** భర్త : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **6. శ్రీ పిల్లా సింహాచలం,** తండ్రి: పిల్లా రాంబాబు, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, **7. శ్రీమతి పిల్లా సత్యవతి,** భర్త: పిల్లా సింహాచలం, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, **8. శ్రీ సోమనాథ్ నాగోతి,** తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.6-21-24, కె.టి.రోడ్డు, టైలర్ పేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520009, **9. శ్రీ నాగోతి అశోక్ కుమార్,** తండ్రి: లేటు శ్రీ రామమూర్తి, 15-7-37/ఎ, ఇస్మాయిల్ వీధి, రామకృష్ణ పేట, కాకినాడ రూరల్, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001, **10. శ్రీ నాగోతి వెంకట నాగేశ్వరరావు,** తండ్రి: నాగోతి ఆంజనేయ దాస్, డి.నెం.1-3-26-11ఎ, పార్థసారధి వీధి, విద్యాధరపురం, కామకోటినగర్, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520012, **11. శ్రీ నాగోతి సీతారామాంజనేయులు,** తండ్రి: నాగ నరసింహరావు, డి.నెం.11-148/1, శ్రమశక్తి నగర్, శారదా పీఠం ఎదురుగా, చినముషిడివాడ, వార్డు నెం.70, పెందుర్తి, సుజాతనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -531173. **12. శ్రీ నాగోతి పాండురంగారావు,** తండ్రి: నాగోతి ఆంజనేయదాస్, డి.నెం.9-3-30, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001.

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 06-04-2021 | 08-11-2021 | 12-11-2021 | 18-12-2024 |

**చెల్లించవలసిన మొత్తం: తేది.31.03.2021** నాటికి **రూ.3,56,87,042/-** (అక్షరాల మూడు కోట్ల యాభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.31-03-2021** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**

**ఐటమ్ నెం.1:** సమాన తనఖాలో గల కృష్ణా జిల్లా, డిఆర్‌ఓ, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, లంబాడిపేట, విద్యాధరపురం గ్రామ పోర్షన్, బ్లాకు నెం.16, ప్రస్తుత రెవెన్యూ వార్డు నెం.13, మున్సిపల్ వార్డు నెం.5/బి, ఎన్‌టిఎస్ నెం.29, అసెస్‌మెంట్ నెం.3845బి మరియు 3845సి, కొత్త అసెస్‌మెంట్ నెం.40857 మరియు 40858, ఆర్.ఎస్.నెం.40ఎ/1బిలో 484 చ॥గ॥ల విస్తీర్ణంలో డి. నెం.4-1-133తో గల ఆర్‌సిసి భవనంతో గల ఖాళీ నివాస స్థలం 1) జగుపల్లి దూండి ప్రియ మరియు 2) జగుపల్లి సాయి శ్రీ లాస్య గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** లింగుపల్లి రామకృష్ణ గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** ఆళ్ళ రామస్వామి గారి ఆస్తి, **ఉత్తరం:** 30.0 అ॥ల వెడల్పు రోడ్డు.

**ఐటమ్ నెం.2:** సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్టర్డ్ ఆఫీస్ ఏరియా, కృష్ణా జిల్లా, విద్యాధరపురం, కె.టి.రోడ్డు దగ్గర, సమీప డి.నెం.5-6-60, పాత ఆర్.ఎస్.నెం.142/2, కొత్త ఆర్.ఎస్.నెం.142/2బిలో 255.01 చ॥గ॥ల ఖాళీ స్థలం 1) నాగోతి అశోక్ కుమార్ మరియు 2) నాగోతి సోమనాథ్ గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఆంజనేయస్వామి వారి గుడి దారి - 45.6 అ॥లు, **దక్షిణం:** శ్రీ ఆంజనేయస్వామి వారి గుడి - 51.3 అ॥లు, **పడమర:** కె.టి.రోడ్డు - 44.0 అ॥లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు - 51.3 అ॥లు.

**ఐటమ్ నెం.3:** సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, విజయవాడ, విద్యాధరపురం, కె.టి.రోడ్డు దగ్గర, సమీప డి.నెం.5-6-60, పాత ఆర్.ఎస్.నెం.142/2, కొత్త ఆర్.ఎస్.నెం.142/2బిలో 382.43 చ॥గ॥ల ఖాళీ స్థలం 1) నాగోతి వెంకట నాగేశ్వరరావు, 2) నాగోతి పాండురంగారావు మరియు 3) నాగోతి సీతారామాంజనేయులు గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఇతరుల ఆస్తి, **దక్షిణం:** ప్రసాద్ థియేటర్ యొక్క ఆస్తి, **పడమర:** కె.టి.రోడ్డు, **ఉత్తరం:** శ్రీ ఆంజనేయ స్వామి వారి గుడి ఆస్తి.

**తేది : 23-12-2024** సం/- అధీకృత అధికారి

**ప్రదేశం : విశాఖపట్నం** బ్యాంక్ ఆఫ్ బరోడా

# వరుసగా మూడో రోజూ భూకంపం

**ఒంగోలు (ముండ్లమూరు), డిసెంబరు 23, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలంలో గత 10 సంవత్సరాల కాలంలో తొమ్మిది సార్లు భూకంపం రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయపడుతున్నారు. 9 సార్లు మండలంలో పలు గ్రామాల్లో భూకంపం రావడానికి కారణం ఏమి అయి ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నదులలో గుండ్లకమ్మలు ఇసుక తోలడం వలన కానీ బోరు బావులు ఎక్కువగా తవ్వడం వలన కాని మట్టి తవ్వకాలు ఎక్కువగా తవ్వడం వలన కానీ భూమి ఒత్తిడికి గురై భూకంపం వస్తుందని లేదా ఇతర ఏ కారణాల వలన ఉత్తరం వినుకొండ మూల నుండి ఒంగోలు మూలకు భూమి కంపిస్తుందని అధికారులు భూగర్భ శాస్త్రవేత్తలు భూమి ఎందుకు కంపిస్తుంది కనుగొనాలని



ఆదివారం 10.30 నిమిషాలకు మూడు సెకండ్ల పాటు పెద్ద శబ్దం తో భూమి కనిపించడంతో ఇండ్లలోని వస్తువులు కింద పడగా పాఠశాలలో ప్రహరి గోడలు బీటలు బారాయి. పోలేరమ్మ గుడి ప్రహరి గోడ బీట లు పారగా సోమవారం 10.30కి మండలంలోని పలు గ్రామాల్లో స్వల్పంగా భూమి కనిపించినట్లు తిరిగి మంగళవారం 1024 నిమిషాలకి స్వల్పంగా భూకంపం రావడంతో మండలంలోని ఈదర, భీమవరం, ఉమామహేశ్వరపురం, వేముల, వేములబండ, ఉల్లగల్లు, పసుపుగల్లు, ముండ్లమూరు, సింగన్నపాలెం, చంద్రగిరి, వేంపాడు, పోలవరం, శంకరాపురం గ్రామాల్లో స్వల్పంగా భూమి కంపించడంతో ముండ్లమూరు మండలానికి భూకంపం కంపించిందని జిల్లా అధికారులు మండలంపై పరిశోధన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దాం: మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలి పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యా లయంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీ స్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లా డుతూ, శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతి దూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపం చానికి వెలుగని, ప్రేమ, శాంతితో జీవిస్తూ ఆ ప్రేమ మూర్తి మార్గంలో పయనిద్దామని మంత్రి సవిత పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరే షన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి, టీడీపీ నాయ కులు ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి టిడిపి కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సవిత

# భోగాపురం విమానాశ్రయ పనులను వేగంగా పూర్తిచేయాలి

## సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్



**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ నిర్మాణ పను లను నిర్ధిష్ట కాలపరిమితికి లోబడి సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖలు, ఏజెన్సీలకు సూచించారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన మొదటి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం సిఎస్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈఅంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను వేగవంతంగా సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విమానాశ్రయ నిర్మాణంతో పాటు అక్కడ వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు,ఏజెన్సీల ద్వారా ఏర్పాటు చేయాల్సిన ఏర్పాట్లను కూడా సిఎస్ సమీక్షించారు.ముఖ్యంగా కస్టమ్స్,బ్యూరో ఇమిగ్రేషన్,సిఐఎస్ఎఫ్ భద్రత,ఆరోగ్య తదితర శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.అదే విధంగా విశాఖపట్నం నగరం నుండి భోగాపురం విమానాశ్రయానికి మెరుగైన కనక్టవిటీ తదితర అంశాలపై కూడా సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో కార్యదర్శి డా.ఎన్.యువరాజ్,ఏపి మారిటైం బోర్డు సిఇఒ ప్రవీణ్ ఆదిత్య పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ సంస్థల ప్రతినిధులు,పౌర విమానయాన సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన యుటీఎఫ్ నేతలు

**విజయవాడ,డిసెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేతలు సచివాలయంలో సోమవారం కలిశారు. జనవరి 5నుంచి 8 వరకు నాలుగు రోజుల పాటు కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవాలకు హాజరవ్వాలని సంఘం అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రచురణ కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతురావు కోరారు. 5వ తేదీ నుండి జరిగే మహాసభలను ప్రారంభించాలని సీఎంను కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఇటీవల ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో విజయం సాధించిన బొర్రా గోపీమూర్తిని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, యూటీఎఫ్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

వార్త

దేనినైనా ఆశించబోయే ముందు అందుకు కావలసిన అర్హతను సంపాదించుకో.

-బెర్ట్రండ్ రస్సెల్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు

మా నవ జీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైనది. ఆ అవిశ్వాసం సన్నగిల్లే దేశంలో అన్నం పెట్టే రైతన్నలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు మరెవరూలేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఒకరు కాదు, ఇద్దరు కాదు వందలు కాదు యేటా దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆహుతవుతున్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెప్తున్నా మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి ఎన్నోకార్యక్రమాలు చేపట్టారు.రుణమాఫీ, ఉచిత విద్యుత్ లాంటి కార్యక్రమాలు కొంత ఊరట కలిగించినా రైతులను నష్టాల బారినుండి కాపా డలేకపోతున్నాయి. గతంలో కూడా రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సబ్సిడీ రేట్లకు అందించే కార్యక్రమాలు ఎన్నోజరిగాయి.స్పింక్లర్లు, డిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద కోట్లాది రూపాయల సబ్సిడీ ఇస్తున్నారు. అయినా రైతు ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ముఖ్యంగా పప్పు దినుసుల సాగు గణనీయంగా తగ్గుతున్నది. ప్రభుత్వ విధానాలు, ఆచరణలో జరుగుతున్న అవకతవకలతో రైతు బతుకులు ఛిద్రమవుతున్నాయి. మద్దతు ధరలు రైతులను కుంగదీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించే పంటలకు కనీస మద్దతు ధర దక్కడంలేదు. రైతులు పెడుతున్న పెట్టుబడికి ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరకు పొంతన లేకుండాపోతున్నది. యేడాదియేడాదికి ఖర్చులు పెరిగిపోతున్నాయి. కూలీల రేట్లు ఎరువుల ధరలు అందుకోలేనంతగా పెరిగాయి. ఈపరిస్థితుల్లో రైతులు ఆశించిన మేరకు కొంతమేరకైనా గిట్టుబాటు ఉండేలా ధరలు నిర్ణయిస్తారని ఆశించారు. కానీ వారి ఆశలన్నీ నిరాశలయ్యాయి. కనీస మద్దతుధర ఏ ప్రాతిపదికపై నిర్ణయిస్తారో, ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధరలను నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనాలేదని, వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్ 1998లో భాను ప్రతాప్‌సింగ్ కమిటీకి ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1965లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫార్సు మేరకు 'వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్'ను కేంద్రం ఏర్పాటు చేసింది. తర్వాత కాలంలో వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు డాక్టర్ సేన్‌కమిటీ సూచనల మేరకు 'వ్యవ సాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను ఏర్పాటు చేశారు. మద్దతు ధరను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే. సాగువ్యయంతోపాటు పన్నెండు రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ కమిషన్ మద్దతుధరను నిర్ణయిస్తుంది. విధానం అమలులో ఉన్నలోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటుధర లభించడం లేదనేదివాస్తవం.దీనికితోడు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన ఎరువులు,కూలీల రేట్లు, సాగు ఖర్చు చుక్కలను అంటుకున్నాయి. ప్రధానంగా జాతీయ ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ రైతులకు వ్యవసాయరంగాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. వ్యవసాయానికి ఈ పథకాన్ని అనుసంధానం చేస్తామని ఎప్పటినుంచో పాలకులు చెప్తున్నా అదిపూర్తిగా నెరవేరకపోవడంతో కూలీల కొరత వ్యవసాయాన్ని కుదిపేస్తున్నది. కూలీల కొరతతో వేలాదిమంది రైతులు సాగుకు స్వస్తిచెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం కొనసాగించాలా లేదా? అని రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.మరోకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు, వ్యవసాయాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి. సబ్సిడీలుకూడా రైతులకు సకాలంలో అందించలేకపోతున్నారు. అయితే ఇలాంటి సబ్సిడీలు, మాఫీలు రైతులను భిక్షగాళ్లుగా మారుస్తుందని కొందరుమేధావులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఆర్థికవ్యవస్థ కూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క విషయం ఆలోచించాలి. దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద ఎన్ని లక్షలకోట్ల రూపాయల మాఫీలకింద ఇసున్నారో సబ్సిడీలు అందచేస్తున్నారో, వడ్డీలనురద్దు చేస్తున్నారో ప్రజలకు తెలియందికాదు. అలాగే ఖాయిలాపడ్డ భారీ పరిశ్రమల యాజమాన్యాలకు ఎంతటి చేయూతనిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. పారిశ్రామికంగా అభివృద్ధిచెందాలంటే అదితప్పదు.అదే సిద్ధాంతాన్ని ఇక్కడ ఎందుకు వర్తింపచేయరు. వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది. అమెరికా,జపాన్, చైనావంటి దేశాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారీప్రోత్సాహకాలతో రైతులకు చేయూ తనిస్తున్న విషయం తెలియంది కాదు. ఒకపక్క అభివృద్ధి చెందినసాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్పత్తుల్లో నిమగ్నమవుతుంటే మరోకపక్క కాలంచెల్లిన పద్ధతులతో అం తంతమాత్రం ప్రోత్సాహకాలతో మన రైతులు పోటీపడా లని ఆశించడం అవివేకమే అవుతుంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మనిషిజీవనానికి ఆహారం తప్పని సరి అనే విషయం విస్మరించరాదు. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి.

వినయ సంపన్నుడైన వాడు తనను గురించి తాను ఎప్పుడూ చెప్పుకోడు.



గౌతమబుద్ధుడు

సంతృప్తిపడే వ్యక్తి ఏనాటికీ పేదవాడు కాదు. అలాగే అసంతృప్తి చెందే వ్యక్తి ఎన్నటికీ సంపన్నుడు కాలేడు.



థామస్ జెఫర్సన్

# ప్రజావాక్కు



## సభామర్యాదలు పాటించని సభ్యులు

చెక్కు చెదరని ప్రజాస్వామ్య వ్యవస్థగా ప్రపంచంలోనే ప్రసిద్ధికెక్కిన మన భారతదేశంలో పార్లమెంటరీ వ్యవహారాలురానురాను క్షీణదశకు చేరుకున్నాయా అనిపిస్తోంది. మొన్న శుక్రవారంతో ముగిసిన పార్లమెంట్ సెషన్స్‌లో కాంగ్రెస్‌బిజెపి పార్టీనాయకులమధ్య జరిగిన తోపులాట వలన ఉద్రిక్త వాతావరణం ఏర్పడడం, రాహుల్ గాంధీ మీద హత్యారోపణ, పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయడం చకచకా జరిగిపోయాయి. హోమ్‌మంత్రి అయిన అమిత్ షా అంబేద్కర్ పేరునుపలుసార్లు పలకడంతో ఆయన్ను అవమాన పరచారనికాంగ్రెస్ వారు గలాభా చేయడంతో సమావేశాలు అసంపూర్తిగా, అసభ్యంగా గందరగోళాల మధ్య ముగిసాయి. పార్లమెంటు చరిత్రలో ఇది ఎప్పటికి చెరగని ముద్రగా నిలిచిపోతుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నేటికీ మరువలేని భోపాల్ గ్యాస్ విషాదం

పంతొమ్మిదివందల ఎనభైనాలుగో సంవత్సరం డిసెంబర్ 2వ తేదీ అర్ధరాత్రి మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్‌లో యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుండి లీకైన విష వాయువుకారణంగావేలాదిమంది శ్వాసకోశ సంబంధమైన వ్యాధులకు గురైనారు. ఈ ఘోర విషాద దుర్ఘటన జరిగి 40 ఏళ్లు అయ్యినా నేటికీ ఈ విషాదాన్ని దేశ ప్రజలు మరువలేదు. బాధితులు న్యాయం కోసం ఇప్పటికీ పోరాడుతూనే వున్నారు. అదనపు పరిహారం కోసం తాజాగా సుప్రీంకోర్టులో బాధితసంఘాలుపిటిషన్‌దాఖలు చేశాయి. కేన్సర్, కిడ్ని వ్యాధులతో బాధపడుతున్న వారికోసమైనా ఆ రాష్ట్ర, కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సరైనోడు

గతంలో మధ్యప్రదేశ్, కర్ణాటక, ఇంకా మరికొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనమయ్యాయి. ఆ పార్టీలో ఉన్న బలహీనతలను అవకాశంగా తీసుకొని ఈ రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. తెలంగాణలోను అలానే జరుగుతుందని బిజెపి, బిఆర్‌ఎస్ నాయకులు అనుకున్నారు.ఎవరూ ఊహించని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చాలా బాగా నడిపిస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

## తన కోపమే..

నేడు సమాజంలో కోపం అనేది ఒక వ్యసనంలా మారింది. ఎవరిని కదిలించినా కోపమే. పలకరించినా పలకరించకున్నా కోపమే.నవ్వినా ఏడ్చినాకోపమే.అన్నా అనకున్నా కోపమే. చూసినా చూడకున్నా పటించుకున్నా పట్టించుకోకపోయినా చేసినా చేయకున్నా, అడిగినా అడగకున్నా కోపమే. ఎందుకు మనిషి ఇంత కోపిష్టి గా మారుతున్నాడు. తీవ్ర అసహనం అసంతృప్తి ఒత్తిడి అహంకారం వల్ల కోపం బాగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. అసూయా ద్వేషాలు పగాప్రతీకారాలు కూడా కోపమనే అగ్నికి ఆహుతి ఇస్తాయి. కొందరిలో అధిక రక్తపోటు ఆందోళన వల్ల కోపం బాగా వస్తుంది. తన కోపమే తన శత్రువు అని అంటారు పెద్దలు.కోపాన్ని తగ్గించుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## హైస్కూల్ ప్లస్ పాఠశాలలను రద్దు చేయవద్దు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌ప్లస్ పాఠశాలలను రద్దుచేస్తున్నట్లు ఇటీవల ప్రకటించినది. వీటిని రద్దు చేయటం వల్ల అందుబాటులో ఉన్న ఇంటర్ విద్య గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కార్పోరేట్ ప్రైవేట్ ఇంటర్ కాలేజీలలో తమ బిడ్డల చదువు కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేసి తల్లిదండ్రులు అప్పులు పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసించడానికి హైస్కూల్ ప్లస్ పాఠశాలలు బాగా ఉపయోగపడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం వాటిని రద్దుచేయకుండా జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా మార్చి ఇంటర్ విద్యబలోపేతం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి

అంతులేని సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, విస్తరణ వాదంకారణంగా ప్రపంచ భూసారం తగ్గి కనీస పోషకాలు లేని పంటలతో ప్రపంచ దేశాల ప్రజలు రోగనిరోధక శక్తిని కోల్పోతున్నారు. గత మూడు దశాబ్దాలలో ఐదు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలపాలయ్యారని పలు నివేదికలు తెలుపుతున్నాయి.ఒక్క వాయు కాలుష్యం కారణంగా ఏటా 16 లక్షల మంది చనిపోతున్నట్లు నివేదికలుచెబుతున్నాయి.రైతులను స్థితిమంతులను చేయడమే తమ ప్రభుత్వలక్ష్యంగా పేర్కొన్న ప్రభు త్వం, రైతులకు వ్యవసాయం పండుగలా మారేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

- సి. హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చిక్కిపోతున్న చట్టసభల భేటీకాలం!

*గత కొంత కాలంగా చట్టసభల్లో ప్రజాసమస్యల (చట్టాల)పై అర్థవంతమైన చర్చలు జరగడం లేదు. భేటీ వ్యవధి తగ్గుతోంది. అంతేకాదు వ్యక్తిగత (పార్టీల) ప్రతిష్టపై ప్రజల విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారు. అంతేకాదు ప్రజాధనానికి కాపలాదారులం అంటూనే తగ్గేదే లేదంటూ? లూటీ చేయడంలో పోటీ పడుతున్నారు. ఈ పెడధోరణలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమే! ఇలానే ప్రజాప్రయోజనాల, ప్రజా ఆకాంక్షల మేరకు చట్టాల తయారీలో విస్మరిస్తూపోతే,నాటి స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలకు, సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది.ఆర్థిక, రాజకీయ, సామాజిక, అంతరాలుపెరిగిపోతాయి.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనే ఘనకీర్తికి భంగం కలుగుతోంది. ప్రజాప్రయోజనాలు, ఆకాంక్షలు పరిరక్షి ంచబడిప్పుడే వారిత్యాగాలకు సార్థకతచేకూర్చిన వారవుతారు.రాబోవుతరం ముందు దోషులుగా నిలబడకండి.చట్టసభల్లోఅర్థవంత మైన చర్చలు జరిపి అంతరాలులేని సమాజాన్ని నెలకొల్పండి.*



మేకిరి దామోదర్

ఆంగ్లేయులు మనకు అధికార పాలనా పగ్గాలు అప్పగించినంత మాత్రాన స్వతంత్ర భారతం ఆవిష్కృతమైనట్లు కాదు. మన ప్రజా పాలనలో అధికార దుర్వినియోగాన్ని ఎదిరించగలిగే శక్తినిప్రజానీకం సముపార్జించుకున్న నాడే నిజమైన స్వరాజ్యం సిద్ధిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలను ప్రశ్నించాలి. వాటి ఆగడాలను నిరసించాలి. అధికారమనే మత్తులో పాలకులు పెడతోవలు పట్టకుండా ప్రజలే చూసుకోవాలి. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు పారదర్శకంగా పనిచేయాలి. చట్టసభల ద్వారా ప్రజలకుఅవి జవాబుదారీ కావాలి. అంటే పాలకులు ఏ నిర్ణయం, ఎందుకు తీసుకున్నారో ప్రజలకు తెలియాలి. సర్కారీ విధానాలు వెనుక వాస్తవాలు ఏంటో జనాలకు అవగతం కావాలి.'పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభలు ప్రజావాణిని వినిపించాలి'. ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పాలిస్తుందో లేదో కనిపెట్టుకొని ఉండాల్సింది పార్లమెంటే. మన పార్లమెంటు శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమైనవి. మొత్తం 26 రోజులకు గాను లోక్‌సభలో 20 రోజులు, రాజ్యసభలో 19 రోజులు కార్యాకలాపాలు జరిగాయి. లోక్‌సభలో 54.5 శాతం, రాజ్యసభలో 40 శాతం ఉత్పాదకత జరిగింది. కొత్తగా ఐదు బిల్లులను లోక్‌సభ ప్రవేశపెట్టగా లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. 75 ఏళ్ల రాజ్యాంగంపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. దీనిపై చర్చలు జరిగాయి. లోక్‌సభలో 15.43 గంటలు చర్చలో 62 మంది ఎంపీలు పాల్గొన్నారు. రాజ్యసభలో 17.41 గంటల పాటు జరిగిన చర్చలో 80 మంది సభ్యులు పాల్గొన్నారు. అధికార విపక్షాలు రాజ్యాంగబద్ధ పాలన విస్మరించింది మీరంటే! కాదు మీరే అని వాదులాడారు. పై చర్చకు లోక్‌సభలో ప్రధానమంత్రి, రాజ్యసభలో అమిత్ షా చర్చలకు సమాధానం ఇచ్చిన సందర్భంలో డా॥బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానించాడని తీవ్ర దుమారం రేగింది. అలాగే వివాదాస్పద జమిలి ఎన్నికల బిల్లు (ఒక దేశం, ఒకే ఎన్నికకు) సంబంధించిన రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు 39 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)వేశారు. ప్రజాసమస్యలపై చర్చ లేకుండానే లోక్‌సభలో 20, రాజ్యసభ 19రోజులు కార్యాకలాపాలు జరిగాయి. రెండింటిలోనూ కలిపి కొత్తగా ఏడు బిల్లులు ఆమోదం పొందగ, వాయిదాలు అంతరాయాలతో విలువైన ప్రజాకాలం వృథా అయ్యింది. ప్రజాసమస్యలు చర్చించాల్సిన చోట రణరంగంగా మారింది. ప్రజాస్వా మ్య దేశంలో చట్టసభలను దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలు అంటూనే కదనరంగంగా మార్చుచున్నారు. భరత జాతి తలరాతాలు మార్చాల్సిన అత్యున్నత విధాన నిర్ణేతలే



వ్యక్తిగత విమర్శలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజల విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారు. తమనుతాము పరిపాలించుకోవాలన్న ప్రజాభిష్టంలోంచి ఊపిరి పోసుకున్నదే ప్రజాస్వామ్యం, అది మేడిపండు చందం కాకూడదు. ప్రజాప్రతి నిధులుగా చట్టసభల సభ్యులందరూ శాసన నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలి. కానీ ప్రభుత్వ ప్రతిపాదిత బిల్లుల్లో అనేకం నిమిషాల వ్యవధిలో సభామోదం పొందుతున్నాయి. అధికారపక్షం పట్టు విడుపులు ప్రదర్శిస్తూ ప్రతిపక్ష స్వరాలను ఆలకించాలి. సర్కారును వ్యతిరేకించడమే పనిగా సభలను స్తంభింప చేయకుండా అర్థవంతమైన విమర్శలకు విపక్షాలు కట్టుబడాలి. అప్పుడే ప్రజాప్రయోజనాలకు రక్షణరేఖగా పార్లమెంటు ప్రతిష్ట ఇనుమడిస్తుంది. మన స్వాతంత్ర్య సముపార్జనకు సార్థకతమవుతుంది. ప్రజాస్వామ్య పాలనలో ప్రభుత్వ పనితీరును నిశితంగా పరిశీలించడం, శాసనాలను రూపొందించడం, చట్టసభల ప్రధాన కర్తవ్యం. ప్రజ సమస్యలపై లోతుగా చర్చించడంతోపాటు వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించడం చట్టసభల సభ్యుల ముఖ్యబాధ్యత. ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులను కూలంకశంగా పరిశీలించి, చర్చించి వాటిలో తప్పొప్పులను గుర్తించాల్సింది ప్రజాప్రతినిధులే. అస్పష్టమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమైన నిబంధన లేవి చట్టసభల్లోకి జొరబడకుండా చూడాల్సింది వారే. ఆ మేరకు బాధ్యతల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు విజయవంతం కావాలంటే ముందు చట్టసభలు ఎక్కువ రోజులపాటు సమావేశం కావాలి. కానీ పార్లమెంటుతో పాటు రాష్ట్రాల శాసనసభలు భేటి అయ్యే రోజులు సంఖ్య క్రమంగా తగ్గిపోతుంది. మొదటి లోక్‌సభ(1952–57) సగటున ఏడాదికి 175 రోజులు పాటు భేటీ అయింది.17వ,లోక్‌సభ(2019–24)కు వచ్చేసరికి ఆ సంఖ్య 55కు పడిపోయింది. ఆయా లోక్‌సభలు ఏడాదికి సగటున ఎన్ని రోజుల పాటు భేటీ అయ్యాయంటే..1వ,లోక్‌సభ 135రోజులు, 2వ,116,3వ 117, 4వ లోక్‌సభ 123, 5వ,105, 6వ 110, 7వ93, 8వ,99, 9వ,85, 10వ86, 11వ 80, 12వ,78రోజులు 13వ 82, 14వ 66, 15వ 71, 16వ 66, 17వ 55 రోజులు మాత్రమే జరిగాయి. ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజా ప్రయోజనాలు ప్రజా ఆకాంక్షల మేరకు అర్థవంతమైన చర్చలే ప్రజాస్వామ్యానికి బలిమి. గత కొంత కాలంగా చట్టసభల్లో ప్రజాసమస్యల(చట్టాల)పై అర్థవంతమైన చర్చలు జరగడం లేదు. భేటీ వ్యవధి తగ్గుతోంది.అంతేకాదు వ్యక్తిగత (పార్టీల) ప్రతిష్టపై ప్రజల విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారు. అంతేకాదు ప్రజాధనానికి కాపలా దారులం అంటూనే తగ్గేదే లేదంటూ? లూటీ చేయడంలో పోటీ పడుతున్నారు. ఈ పెడధోరణలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమే! ఇలానే ప్రజా ప్రయోజనాల, ప్రజా ఆకాంక్షల మేరకు చట్టాల తయారీలో విస్మరిస్తూపోతే,నాటి స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలకు, సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుంది.ఆర్థిక, రాజకీయ,సామాజిక, అంతరాలుపెరిగిపోతాయి.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమనే ఘనకీర్తికి భంగం కలుగుతోంది.ప్రజాప్రయోజనాలు,ఆకాంక్షలు పరిరక్షించబడిప్పుడే వారిత్యాగాలకు సార్థకతచేకూర్చిన వారవుతారు.రాబోవుతరం ముందు దోషులుగా నిలబడకండి.చట్టసభల్లోఅర్థవంత మైన చర్చలుజరపి అంతరాలులేని సమాజాన్ని నెలకొల్పండి. ●

# ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగితే ఇవ్వాల్సిందే!

లకావత్ చిరంజీవి

దేశంలోని సామాన్యుడికి చేతిలో పాశుపతాస్త్రం సమాచార హక్కు చట్టం పాలనలో పారదర్శకత, అధికారులలో జవాబుదారీతనం కోసం కేంద్ర ప్రభుత్వం 2005లో ఈ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, విద్యాలయాలలో, పురోగతి సమస్యలపై ప్రజాప్రతినిధులే కాకుండా సామాన్యులు సైతం ప్రశ్నించే విధంగా ఈ చట్టాన్ని రూపొందించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 18 ఏళ్లపూర్తి కావస్తున్నప్పటికీ నేటికీ గ్రామాలలో, పట్టణాలలో సామాన్యులకు అవగాహన కల్పించకపోవడంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులకు ఏం పట్టనట్టు వ్యవహరిస్తుంది. భారత రాజ్యాంగం గణతంత్ర ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పింది. ప్రజలతో ఏర్పడిన ప్రజాస్వామ్యం, అధికారులు పటిష్టంగా పనిచేయాలన్న ఆలోచనతో అవినీతిని అరికట్టాలన్నా, ప్రభుత్వాలు వాటిని ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్నా, ప్రజాస్వామ్యంలో పౌరులకు విషయపరిజ్ఞానం ఉండడం కోసం సమాచారంలో పారదర్శకత చాలాముఖ్యం. ఈ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏమి రహస్యంగా పని చేయకూడదు. దేశ రక్షణ వంటి కొన్ని అంశాల గురించి తప్ప సాధారణ పాలనావ్యవహారాలకు సంబంధించిన దరఖాస్తు అడిగినా ప్రతి వివరాలు అన్ని దరఖాస్తు దారునికి చెప్పి తీరాల్సిందే. ఏమి చేస్తున్నారు? ఎలా చేస్తున్నారు? ఏమి చేయబోతున్నారనే సమాచారాన్ని పాలకులు కచ్చితంగా జనానికి చెప్పాలి. అందుకు వీలు కల్పిస్తూ సమాచార హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. మొదట్లో కొన్ని సంవత్సరాల పాటు పద్ధతిగానే ఈ చట్టం అమలైంది. ఎన్నో అవినీతి భాగోతాలను అది బట్టబయలు చేసింది. దీని దెబ్బకు పార్టీలకతీతంగా పౌరులందరికీ సమాచార హక్కు చట్టం అంటే కంటగింపుగా అయింది. ప్రతి ప్రభుత్వ కార్యాల యంలో ఈ చట్టం గురించి వివరిస్తూ అప్పట్లో ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డులను సైతం కొన్ని కార్యాలయాల్లో, విద్యాసంస్థలలో మూలనపడ్డాయి. ఈ కారణంగా సామాన్య జనాలకు ఇలాంటి చట్టం ఒకటుందనే విషయం కూడా తెలి యని పరిస్థితి నెలకొంది. దరఖాస్తు విధానం తెలియక కొం దరు, తెలిసిన ఎలాంటి సమాచారం అడగాలో తెలియక మరికొందరు, అన్ని సక్రమంగా దరఖాస్తు చేసినా నెల రోజులో సమాచారం ఇవ్వాల్సిందిపోయి గడువు దాటినా సమాచారం ఇవ్వడంలో అలస్యం అవుతుంది. వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెలరోజులో సమాచారం ఇవ్వాల్సిపోయి ఏదో ఒకవంకతో దరఖాస్తు దారులకు తిప్పిపంపడం, సమాచారం లేదనిచెప్పడం, సమాచారానికి ఇన్ని పేజీలు అంటూ రుసుము వసూలు చేయడం, లేదంటే వారిని బెదిరించడం ఇలానే కొన్నిచోట్ల జరుగుతూనే ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జిల్లాలలో సమీక్షా సమావేశాలు నిర్వహించినప్పుడు ఉన్నతాధికారుల సమావేశాలలో కూడా సమాచార హక్కుచట్టం అమలుపై చర్చించిన దఖలు లేదని స్పష్టంగా చెప్పవచ్చు. ఈచట్టం గురించి పాలకులకు, అధికారులకు పూర్తిగా అవగాహన లేదు. వివిధ కార్యాలయాలలో, విద్యాలయాలలో,సంస్థలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, అభివృద్ధి పనులు, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల దగ్గర నుండి ఏమేరకు ఫీజులు వసూలు చేస్తున్నారు? అర్హత కలిగిన ఉపాధ్యాయులున్నారా? పాఠశాలలో ఫైర్, విద్యార్థులకు ఆడుకోవడానికి ఆట స్థలం, సరిపోను మరుగుదొడ్లు, ప్రభుత్వ గురుకులాలలో విద్యార్థులకు భోజన సమయంలో ఏవిధంగా మెనూ పెడుతున్నారు? విద్యార్థులు లేకుండా ఉన్నట్లు రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటునట్లు, వారి పేరు మీద బిల్లును డ్రా చేస్తున్నట్లు అవినీతిని నిర్మూలించడానికి సమాచారం కోసం దరఖాస్తు చేస్తే సంబంధిత అధికారులే అడిగిన సమాచారం ఇవ్వకుండా దరఖాస్తుదారులు తమను బ్లాక్‌మెయిల్ చేసున్నారని దరఖాస్తుదారులపై అసత్య ఆరోపణలుచేసి,వారిపై కేసులు పెడతామని అధికారులే తిరిగి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు అవగాహన లేకపోవడంతో ఈ చట్టం రానురాను మరుగున పడిపోయే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.సామాన్యుడు అడిగిన సమాచారాన్ని ఇచ్చేందుకు అధికారులు మొండికేస్తే ప్రజలు కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్‌లను ఆశ్రయిస్తారు. అలా దాఖలాలైతే రెండో ఫిర్యాదులను విచారించి సర్కార్ యంత్రాంగం నుంచి జనానికి సమాచారం ఇప్పించడం కమిషన్‌ల మొదటి కర్తవ్యం. ఈ చట్టం నిబంధనలను పాటించని అధికారులపై జరిమాన విధించే పని ఈ కమిషన్‌లదే. అంతటి కీలకమైన కమిషన్ పోస్ట్ ఖాళీగా ఉంటే మరి సామాన్యులు ఎవరికి ఫిర్యాదు చేయాలనే సందిగ్ధంలో ఫిర్యాదుదారులు ఉన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజలచేతిలో ఒక వజ్రాయుధం లాంటిది. ●

# వినియోగదారులకు సత్వర న్యాయం అవసరం



రామ కిష్టయ్య సంగన భట్ల

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర,ప్రమాణం వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగిఉండటమే వినియోగదారుల హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం,వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు.భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు, అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు, అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు, వినియోగదారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటుచేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు, వినియోగ దారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈకామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసుకుంటున్నాయి. వినియోగదారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది.దీంతో వినియోగదారుల హక్కుల రక్షణకోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు




నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్నిరూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో,శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరువేరు స్థాయిలలో వినియోగ దారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు.నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్ర స్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు.గరిష్ఠవయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి. ●

# ముగ్గురు ఖలిస్తానీ మిలిటెంట్ల ఎన్‌కౌంటర్

## పంజాబ్-యుపి పోలీస్ జాయింట్ ఆపరేషన్



**ఛండీఘర్, డిసెంబరు 23:** పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ పోలీస్ స్థావరాలపై దాడులకు పాల్పడినట్లు అనుమానిస్తున్న ఖలిస్తానీ ఉగ్రవాదులు ముగ్గురు పోలీస్ ఎన్‌కౌంటర్‌లో హతం అయ్యారు. యుపి, పంజాబ్ పోలీసుల జాయింట్‌ఆపరేషన్‌లో ఫిలిభిత్‌వద్ద వీరున్నట్లు గుర్తించి చుట్టుముట్టారు. ఆపై వీరు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పుల్లో వీరుముగ్గురు చనిపోయారని యుపి పోలీస్‌ప్రకటించింది. రెండు ఎకె47 తుపాకులు, రెండు గ్లోక్ పిస్టళ్లు, భారీ ఎత్తున ఆయుధసామగ్రి వారినుంచి పట్టుకున్నట్లు తెలిపారు. చనిపోయిన ముగ్గురుని వారిందర్‌సింగ్ అలియాస్ రవి, భైని బనియా మొహల్లాకు చెందిన గుర్వీందర్‌సింగ్, కాలనౌర్ లోని షుర్‌ఖుర్ద్ ప్రాంతానికి చెందిన జాషాన్ ప్రీత్‌సింగ్ అలియాస్‌ప్రతాప్‌సింగ్ అని గుర్తిం చారు. ఈ మాడ్యూల్‌నుఖలిస్తాన్ జిందాబాద్ ఫోర్స్ పర్యవేక్షిస్తోంది. ఆ సంస్థ చీఫ్ రంజీత్ సింగ్ నీతా గ్రీస్‌లో స్థిరనివాసం ఉంటూ అక్కడి నుంచి కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్నాడు. జస్వీందర్‌సింగ్ మన్ను కూడాఅగ్వాన్ గ్రామానికి చెందినవాడే అయితే గ్రీస్ వేదికగా వ్యూహాలు అమలుచేస్తున్నాడు.

ఈనెల 18వ తేదీ గురుదాస్‌పూర్‌జిల్లాలోని కాలా నౌర్ పోలీస్ స్టేషన్‌పై గుర్తుతెలియని దుండగులు బక్షివాలా పోలీస్ పోస్టుపై చేతిగ్రేనేడ్ ఒకటి విసరడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ సంఘ టనకు తామే బాధ్యులమంటూ కెజడ్‌ఎఫ్ సోషల్‌మీడియా వేదికగా ప్రకటించుకుంది. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్‌మాట్లాడుతూ ముగ్గురు సభ్యులు పోలీస్ పార్టీపై కాల్పులు జరపడంతో ఇక ప్రతిగా కాల్పులు జరపకతప్ప లేదన్నారు. తమకు అందిన సమాచారాన్ని వెంటనే యుపి పోలీస్‌లకు చేరవేసామని, జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ముగ్గురినీ హతమార్చినట్లు తెలిపారు. ఈ సంఘటన వివరాలను బోర్డర్‌రేంజి డిఐజి సతీందర్‌సింగ్ మాట్లాడుతూ నిందితులు యుపికి పరారయి అక్కడ ఫిలిబిత్‌లో తలదాచుకుంటున్నట్లు తేలిందన్నారు. గురుదాస్‌పూర్‌పోలీసులు వెంటనే ఫిలిభిత్‌పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. వెనువెంటనే గురుదాస్‌పూర్‌నుంచి పిలిభిత్‌కువెళ్లి జాయింట్ ఆపరేషన్ నిర్వహించామన్నారు. కాల్పులు ఎదురుకాల్పుల్లో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయని వారిని వెంటనే సిహెచ్‌సి పురాన్‌పూర్‌కు తరలించామని అక్కడ మృతిచెందినట్లు తేలిందన్నారు.

గురుదాస్‌పూర్ ఎస్‌ఎస్‌పి హరిష్ దాయమా మాట్లాడుతూ తదుపరి దర్యాప్తును వేగవంతం చేసామని, ఈ టెర్రర్ మాడ్యూల్‌లోని అందరిని పట్టుకుంటామన్నారు. రానున్న కాలంలో మరిన్ని అరెస్టులు, గాలింపులు ఉంటాయన్నారు. బిఎన్‌ఎస్ పరిధిలో సెక్షన్ 109, 324(4), ఆయుధ చట్టం సెక్షన్ 4(5)పరిధిలో కాలనౌర్‌లో కేసులునమోదు చేసామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టాన్ని కూడా నమోదుచేసినట్లు తెలిపారు. గతనెలలోనే రాష్ట్రంలోని విభిన్న పోలీసు స్టేషన్లపరిధిలో పేలుళ్లు సంభవించాయి. ఈపేలుళ్ల నిందితులను కూడా గుర్తించామని, ఐదు చోట్ల జరిగిన పేలుళ్లలో గుర్తించినవారిని అరెస్టుచేసామని, మరో రెండుకేసులు దర్యాప్తు కొనసాగుతున్నదన్నారు.

# హసీనాను అప్పగించండి

## భారత్‌కు దౌత్యపరంగా లేఖ ఇచ్చిన బంగ్లాదేశ్



**ఢాకా, డిసెంబరు 23:** దేశంలోని తాత్కాలిక ప్రభుత్వం తమ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని వివరిస్తూ దౌత్యపరమైన లేఖను భారత్‌కు అందచేసింది. 77 ఏళ్ల హసీనా గత ఆగస్టు ఐదో తేదీనుంచి భారత్‌లోనే నివసి స్తున్నారు. విద్యార్థులు ఉవ్వెత్తున నిర్వహించిన నిరసనలతో ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేసి 16 ఏళ్ల ప్రధాన మంత్రిత్వానికిసైతం గుడ్‌బై చెప్పి భారత్‌కు వచ్చేసారు. బంగ్లాదేశ్‌లోని అంత ర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఇప్పటికే హసీనా, మరికొందరు కేబినెట్ మంత్రులు, సలహా దారులు, మిలిటరీ, సివిల్ అధికారుల కోసం లుక్‌ఔట్ నోటీసులు జారీచేసింది. మానావాళిపై జరిగిన నరమేధంలో వీరందరికి ప్రమేయం ఉందంటూ లుకౌట్ నోటీసులు జారీచేసింది. న్యాయప్రక్రియను కొనసాగించేందుకు హసీనాను తమ దేశానికి పంపించాలని ఇప్పటికే మౌఖిక విజ్ఞపినతని పంపించామని, విదేశాంగ సలహా దారు తౌహిద్ హుస్సేన్ మీడియాకు తెలిపారు. అంతకుముందు హోంశాఖ సలహాదారు జహం గీర్ ఆలమ్ మాట్లాడుతూ తమ కార్యాలయం ఇప్పటికే విదేశాంగశాఖకు లేఖను ఇచ్చిందని, ఉద్యాసనకు గురయిన ప్రధాని హసీనాను భారత్‌నుంచి రప్పించాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈప్రక్రియ కొనసాగుతున్నదని హసీనాను దేశానికి రప్పించేందుకే తమవంతు ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్ భారత్‌ల మధ్య ఈఒప్పందం ఇప్పటికీ కొనసాగు తోందని, అందువల్లనే హసీనాను భారత్‌నుంచి తమ దేశానికి రప్పించగలమని ఆయన ధీమా వ్యక్తంచేసారు.

తాత్కాలిక ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు మహ్మద్‌యూనస్ మాట్లా డుతూ హసీనాను భారత్‌కు అప్పగించాలని ఒత్తిడి తెస్తామని ప్రకటించారు. ప్రతి హత్యకు మేం న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్నదని, ఏకపక్ష పోకడలతో పాలనచేసిన షేక్ హసీనాను తమకు అప్పగించాలని భారత్‌ను ఒత్తిడిచేస్తామని వెల్లడించిన సంగతి తెలిసిందే. యూనస్ బాధ్య తలు స్వీకరించినతర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ 1500 మంది ఇప్పటివరకూ చనిపోయారని, 19,931మంది ఇతరులు కూడా తీవ్ర గాయాలపాలయ్యారని అన్నారు.



## బుల్లెట్‌రైలుకంటే వేగంగా దూసుకు పోతున్న

# ద్రవ్యోల్బణం

## మోడీ సర్కారుపై జైరామ్‌రమేష్ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** దేశంలో నిత్యావసరాల ధరలు భారీ స్థాయిలోపెరుగుతున్నాయని ఇందుకు మోడీప్రభుత్వ విధానాలే కారణ మనికాంగ్రెస్ ఆరోపించింది. మోడీ ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్‌ట్రైన్ ఇంకా రాకపోయినా ద్రవ్యోల్బణం మాత్రం ఆరైలుకన్నా వేగంగా దూసుకుపోతోందని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ అన్నారు. దీనివల్ల సామాన్యుడి నడ్డి విరుగుతోందని ఈవిషయంపై ప్రజలకు సమాధానాలు చెప్పాలని పార్టీతరపున డిమాండ్ చేసారు. గడచిన పదిన్నరేళ్లలో ద్రవ్యోల్బణం రెండుమూడు రెట్లు పెరిగిందని, కూరగాయలు వంటనూనె, నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కటీ ఖరీదైపోతోందని టమాటాలనుంచి ఆలుగడ్డలవరకూ నూనెలు పాలు సామాన్యులకు దూరం అవుతున్నాయని జైరామ్ రమేష్ అన్నారు. మోడీ హామీ ఇచ్చిన అచ్ఛేదిన్ ఇవేనా అని ఎక్స్‌వేదికగా కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రజలు సమాధానం కోరుతున్నారన్నారు.

## జీతాలకోసం ఎమ్మెల్యేల ఎదురుచూపులు

**శ్రీనగర్, డిసెంబరు 23:** జమ్ముకాశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండునెలలైనా ఎమ్మెల్యేలకు ఇప్పటివరకూ తొలినెల జీతాలు రాలేదు. ఇదే విషయమై స్పీకర్ అబ్దుల్ రహీమ్‌రాథర్‌దృష్టికి వెళ్లడంతో ఎమ్మెల్యేల వేతనాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలపై వివరణ కోరుతూ ఆయన జమ్ముకాశ్మీర్ ప్రభుత్వానికి అధికారికంగా లేఖరాసారు. ఈ అంశంపై తక్షణ స్పష్టత ఇవ్వా లని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ అడ్మినిస్ట్రే టివ్ సెక్రటరీని కోరారు. ప్రస్తుత నిబంధనలు సరిపోవని భావించినట్లయితే ఎమ్మెల్యేల జీతభ త్యాలు పెంచే బిల్లును ప్రవేశపెట్టే అధికారం శాసనసభకు ఉంటుందని అధికారులు తెలిపారు. జమ్ముకాశ్మీర్‌పునర్‌వ్యవస్థీకరణ చట్టంప్రకారం జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ స్వంత చట్టాన్ని రూపొం దించేవరకూ లెఫ్టినెంట్ గవర్నర్ విధిగా ఎమ్మె ల్యేల జీతాలను నిర్ణయించాల్సి ఉంటుంది,

## నేడు సీమ మీదుగా క్రిస్మస్ ప్రత్యేక రైలు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 23,ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ప్రయా ణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు- గుల్బర్గా- బెంగ ళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06589ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న రాత్రి 9.15గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06590ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25న బుధ వారం ఉదయం9.35గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగ ళూరు చేరుకుంటుందన్నారు. ఈ రైలు మార్గ మధ్యలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, రాయచూరు, యాద్గీర్, షాహాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

# బంగ్లా పాక్‌లమధ్య బలపడుతున్న బంధం

## చిట్టగాంగ్ రేవుకు చేరుతున్న పాక్ నౌకలు



**ఢాకా, డిసెంబరు 23:** షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత తాత్కాలిక సారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పు భారీగా కనిపిస్తోంది. భారత్‌కు దూరం జరుగుతూ పాకిస్థాన్ అనుకూల వైఖరితో ముందుకు వెళుతోంది. రెండు దేశాల మధ్య వాణిజ్యబంధం బలపడుతోంది. దానిలో భాగం గానే 53 ఏళ్లలో తొలిసారి గతనెల పాక్‌నుంచి నేరుగా బంగ్లాకు తొలి కార్గోషిప్ రాగా ఆదివారం మరో సరకురవాణా నౌక చిట్టగాంగ్‌పోర్టుకు చేరు కుంది. పనామా జెండాతో ఉన్న ఆ రెండో నౌక 811 కంటైనర్లలో సోడా యాష్; మార్బుల్ బ్లాక్, ముడివస్త్రాలు, షుగర్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వంటి వాటిని మోసుకొచ్చిందని తేలింది ఈజిప్టులో పాక్‌ప్రధాని షహబాజ్‌షరీఫ్ బంగ్లా తాత్కాలిక సారథి మహ్మద్‌యూనస్ భేటీ జరి గిన గంటల వ్యవధిలోనే ఈ పరిణామం సంభ వించింది. రెండుదేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలని ఇద్దరు నేతలు భేటీలో నిర్ణయించినట్లు తేలింది. బంగాళా ఖాతంలోని చిట్టగాంగ్‌పోర్టు ఎంతో కీలకమైనది. హసీనా నాయకత్వంలో గత బంగ్లా సర్కార్‌తో ఉన్న మైత్రికారణంగా ఆపోర్టు కార్యకలాపాలపై భారత్ ఓ కన్నేసి ఉంచేది. దానివల్లనే 2004లో 1500 బాక్సుల చైనా ఆయుధాలను స్వాధీనంచేసుకో గలిగింది.

ఆ సరకు రవాణా వెనక పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ సూత్రధారి అని వాటిని భారత్ లోని ఉగ్రసంస్థ ఉల్ఫాకు అందించడంకోసమనే ఆరో పణలు వచ్చాయి. ఇపుడు చిట్టగాంగ్ మోంగ్లా పోర్టులు వినియోగించేందుకు వీలు కల్పించేలా రెండుదేశాలమధ్య ఉన్న షిప్పింగ్ ఒప్పందాన్ని యూనస్ సర్కారు సమీక్షిస్తోంది. హసీనా ప్రభుత్వం ఉన్నపుడు పాక్‌కార్గోను భౌతికంగా తనిఖీ చేయాలనే నిబంధన ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం ఆనిబంధన తొలగించింది. దాంతో కార్గో తరలింపు పాక్‌నౌకలకు సులువవుతోంది. అప్పట్లో పాక్‌నుంచి వచ్చే సరకు మలేషియా, సింగపూర్, శ్రీలంకల్లో అన్‌లోడ్‌చేసేవారు. తర్వాత ఆలోడ్‌ను వేరే నౌకల్లోకి ఎక్కించి బంగ్లాకు పంపేవారు. ప్రస్తుత నిబంధనలు సడలించడంతో సరకు రవాణా ముసుగులో ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటు గ్రూపులకు ఆయు ధాలు అందవచ్చన్న అనుమానాలున్నాయి. బెంగాల్‌లోని శాంతినికేతన్‌లో ప్రతి ఏటా పౌస్ మేళా నిర్వహిస్తారు. దానికి మనదేశం వ్యాపా రులు, బంగ్లా, నేపాల్, భూటాన్ వ్యాపారులు స్టాల్స్ ఏర్పాటుచేస్తారు. ఈసారి వాటికోసం ఎవరూ బంగ్లా వ్యాపారులు దరఖాస్తులు చేసు కోలేదు. 1892లో రవీంద్రనాథ్ ఠాగూర్ తండ్రి దేవేంద్రనాథ్ ఈమేళానుప్రారంభించారు. తర్వాత శాంతినికేతన్ ట్రస్ట్ ఈ మాసం నిర్వహిస్తోంది. వారంరోజులుజరిగే ఈమేళాలో సుమారు 20 లక్షలమంది సందర్శకులువస్తారు. బంగ్లాలో ప్రచురించిన పుస్తకాలు, అక్కడి చీరెలు, ఇతర దుస్తులను ఈస్టాల్స్‌లో ప్రదర్శిస్తారు. గతంలో పాక్,బంగ్లా, ఒకేదేశంగా ఉండేవి. నాటి పశ్చిమ పాకిస్థాన్ అణచివేతలను భారత్ సాయంతో ఎదిరించిన తూర్పు పాకిస్థాన్ 1971లో బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించింది.


# అసద్ నుంచి విడాకులు కోరిన భార్య



**డమాస్కస్, డిసెంబరు 23:** తిరుగుబాటు దారులు మొత్తం దేశాన్ని ఆక్రమించుకోవడంతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సిరియాను వీడి రష్యాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో అసద్ వ్యక్తిగత జీవితంగురించి ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. అసద్‌నుంచి ఆయన భార్య విడాకులు కోరినట్లు తెలుస్తోంది. అసద్‌భార్యపేరు అస్మా ఇంగ్లండ్ రాజధాని లండన్‌లో సిరియన్ తల్లితండ్రులకు జన్మించిన ఆమె అక్కడే పెరిగారు. 2000వ సంవత్సరంలో 25 ఏళ్లవయసులో సిరియాకు వచ్చారు. ఆ ఏడాదే అసద్‌ను వివాహంచేసుకు న్నారు. తర్వాతనుంచి ఆదేశ మొదటి మహిళగా కొనసాగారు. ఇటీవలే అధికారం కోల్పోయిన అసద్ కుటుంబంతో సహా రష్యాలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ తరుణంలో అస్మా భర్త నుంచి విడాకులు కోరుతూ రష్యాకోర్టులో దరఖాస్తు చేసుకున్నారు. తిరిగి లండన్‌కు వెళ్లి పోయేందుకు ప్రత్యేక అనుమతి కోరినట్లు తెలు స్తోంది. ఆమె అభ్యర్థనను రష్యా అధికారులు పరిశీలిస్తున్నారు. మాస్కోలోఆశ్రయం పొందడం ఇష్టంలేక ఈ విడాకులు ప్రస్తావించినట్లు ప్రచారం జరుగుతోంది. 24 ఏళ్లపాటు సిరియాను పాలిం చిన అసద్ పాలన ముగిసింది. డమాస్కస్‌ను తిరుగుబాటుదళాలు ఆక్రమించుకున్న సమయం లోనూ తాను దేశాన్ని వీడి వెళ్లిపోవాలని అనుకో లేదని ఇటీవల ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే. రష్యా బేస్‌నుంచే పోరాటం చేయా లనుకున్నానని చెప్పారు. అయితే ఆసైనిక స్థావరంపై డ్రోన్ల దాడులు జరగడంతో రష్యా సైన్యం తనను సురక్షిత ప్రాంతానికి తరలించిందని అన్నారు.

# ఏరియల్ లైట్ షోలో పరస్పరం ఢీకొన్న డ్రోన్లు!

## ఫ్లోరిడా క్రిస్మస్ వేడుకల్లో ఊహించని ప్రమాదం



**వాషింగ్టన్, డిసెంబరు 23:** క్రిస్మస్ వేడుకల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఊహించని ప్రమాదం జరిగింది. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలో డ్రోన్లు పరస్పరం ఢీకొన్న ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఫ్లోరిడా లోని ఇయోలా సరస్సుపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఏరియల్ లైట్ షోలో భాగంగా డ్రోన్ల ప్రదర్శన సైతం ఏర్పాటు చేశారు. దీంతో వాటిని చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ప్రదర్శన జరుగుతున్న సమయంలో అనుకోకుండా గాలిలో ఎగురుతున్న వందలకొద్దీ డ్రోన్ల పరస్పరం ఢీకొట్టుకున్నాయి. అవి వేగంగా వచ్చి కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రేక్షకులపై పడడంతో ఏడేళ్ల బాలుడితోపాటు పలువురు గాయాలపాలయ్యారు. గాయపడిన పిల్లాడి పరి స్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. డ్రోన్లుకూలిపోతున్న దృశ్యాన్ని ఓ నెటిజన్ సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. ఒర్లాండో సిటీ భాగస్వామ్యంతో స్కై ఎలిమెంట్స్ సంస్థ డ్రోన్ల ప్రదర్శనను నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఈకార్యక్రమానికి ఫెడరల్ ఏవియే షన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌ఎఎ) అనుమించిందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఏమై ఉంటాయి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

# హెజ్‌బొల్లా చుట్టూ కృత్రిమ ప్రపంచం సృష్టి




**జెరూసలేం, డిసెంబరు 23:** లెబనాన్‌లో హెజ్‌బొల్లాను అంతం చేయడానికి ఇజ్రాయెల్ దాదాపు పదేళ్ల క్రితమే పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకొందట. అందులో భాగంగా ఆ గ్రూపు చుట్టూ ఏకంగా ఓ కృత్రిమ ప్రపంచాన్నే సృష్టిం చిందట. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసి ఇటీవల రిటైరైన ఇద్దరు అధికారులు స్వయంగా వెల్లడించారు. దీంతో హెజ్‌బొల్లాపై వాకీటాకీల ఆపరేషన్‌కు సంబం ధించి మరిన్ని కీలక విషయాలు బయటకొ చ్చాయి. తాము లక్ష్యాలకు గురిపెట్టి యేళ్ల తరబడి సిద్ధమైనట్లు పేర్కొన్నారు. అమెరికాలోని ఓ ఛానెల్ నిర్వహించిన 60 మినిట్స్ కార్యక్రమంలో ఈ విషయాలను వెల్లడించారు. పేలుడు పదార్థాలు నింపిన వాకీటాకీలను హెజ్ బొల్లా కేడర్‌లోకి చొప్పించాలన్న ప్లాన్ దాదాపు 10 యేళ్ల క్రితమే ఊపిరి పోసుకొందని వారిలో ఒక ఏజెంట్ తెలిపాడు. ఇజ్రాయెల్ నుంచి తాము వాకీటాకీలు కొంటున్నామన్న విషయాన్ని అసలు హెజ్‌బొల్లా గ్రహించలేకపోయిందన్నారు. ఆ సంస్థ చుట్టూ ఏకంగా కృత్రిమ ప్రపంచాన్నే సృష్టించినట్లు పేర్కొన్నారు. ఇక పేలుడు పదార్థాలు అమర్చిన పేజర్లను కూడా హెజ్‌బొల్లా లోకి చేర్చే పనిని 2022లోనే మొదలు పెట్టా మన్నారు. తైవాన్ నుంచి ఆ సంస్థ కమ్యూని కేషన్ పరికరాలు కొనాలని నిర్ణయించగానే.. ఒక్కసారిగా మొస్సాద్ అప్రమత్తమైంది. తాము మిలిటెంట్ గ్రూప్‌నకు అంటగట్టాల్సిన పేజర్ల సైజును.. తగిన మొత్తంలో పేలుడు పదార్థాలు అమర్చేలా స్వల్పంగా పెద్దగా ఉండేటట్లు చూసు కొంది. అది కేవలం దానిని వాడే హెజ్‌బొల్లా ఫైటర్‌ను మాత్రమే గాయపరిచేలా పలుమార్లు డమ్మీలను పరీక్షించింది. ఆ పేజర్లలో ఎలాంటి రింగ్‌టోన్ మోగితే తక్షణమే దానిని జేబులోంచి తీసి లిఫ్ట్ చేస్తారనే దానిపైనా ప్రయోగాలు చేసింది. హెజ్‌బొల్లాతో ఆ పేజర్లను కొనుగోలు చేసేందుకు ఒప్పించేలా యూట్యూబ్‌లో వాణిజ్య ప్రకటనలను ఇవ్వడం మొదలుపెట్టింది. ఈ సరి కొత్త పేజర్లు డస్ట్‌ప్రూఫ్, వాటర్ ప్రూఫ్, లాంగ్ బ్యాటరీ లైఫ్‌ను ఇస్తాయని నమ్మబలికింది.

# ట్రంప్ కార్యవర్గంలో మరో భారతీయుడు!



**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 23:** అమెరికాకు త్వరలో అధ్యక్షబాధ్యతలు స్వీకరిస్తున్న డొనాల్డ్ ట్రంప్ ఈసారి తన కార్యవర్గంలో భారత అమెరికన్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. పలువురు భారత సంతతికిచెందిన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించినట్రంప్ తాజాగా తన పాలకవర్గంలో మరో భారత అమెరికన్ వ్యాపార వేత్తకు చోటుకల్పించారు. కృత్రిమ మేధపై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వయిజర్‌గా వెంచర్ క్యాపిటలిస్ట్ శ్రీరామ్‌కృష్ణన్‌ను నియమిస్తు న్నట్లుప్రకటించారు.

వైట్‌హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీలో సీనియర్ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్ పనిచేస్తారు. శ్వేతసౌధం ఎఐ క్రిప్టో జార్ డేవిడ్ ఓ శాక్స్‌తో కలిసి ఆయన పనిచేస్తారు. కృత్రిమ మేధతో అమెరికన్ న్యాకత్వాన్ని మరింత ముందుకు తీసుకెళతారని ట్రంప్ తెలిపారు. శ్రీరామ్‌కృష్ణన్ స్పందిస్తూ అధ్యక్షుడికి తన కృత జ్ఞతలు తెలిపారు.

తమిళనాడు చెన్నైలో జన్మించిన శ్రీరామ్ కృష్ణన్ అన్నా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసారు. 2007లో మైక్రోసాఫ్ట్‌లో ప్రోగ్రామ్ మేనేజర్‌గా తన కెరీర్ ఆరంభించారు. ఆతర్వాత ఫేస్‌బుక్ యాహూ ట్విటర్ స్నాప్ వంటిసంస్థల్లో పనిచేసారు. 2022లో ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన సమయంలో కృష్ణన్ అక్కడే ఉన్నారు. ఆసమయంలో సంస్థకానున్న సిఇఓగా కృష్ణన్ వస్తారన్న ప్రచారంకూడా జరిగింది.

# పుణేలో ఫుట్‌పాత్‌పై దూసుకెళ్లిన డంపర్ లారీ

## నిద్రిస్తున్న పసిపిల్లలు సహా ముగ్గురు మృతి

**ముంబై, డిసెంబరు 23:** ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి డంపర్ లారీ దూసుకెళ్లింది. ఇద్దరు పసిపిల్లలుసహా ముగ్గురు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని పుణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాఘోలీలోని కేస్నంద్ ఫాటా సమీపంలో ఫుట్‌పాత్‌పై 12 మంది నిద్రించారు.

సోమవారం తెల్లవారుజామున మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్ వారి మీదుగా దూసుకెళ్లాడు. వీరిలో 9 మంది ఆ డంపర్ కింద నలిగిపోయారు. ఇద్దరు పసిపిల్లలుసహా ముగ్గురు మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను 22 యేళ్ల విశాల్ వినోద్ పవార్, యేడాది వయసున్న వైభవి రితేష్ పవార్, రెండేళ్ల వయసున్న వైభవ్ రితేష్ పవార్‌గా గుర్తించారు. గాయపడిన ఆరుగురిని సాసూన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసు అధికారి తెలిపారు. మద్యం మత్తులో డంపర్‌లారీని నడిపిన 26 యేళ్ల డ్రైవర్ గజానన్ శంకర్ టోత్రేను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మాజీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** మాజీ ఐఎఎస్ ప్రొబేషనరీ అధికారిణి పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆమెపై నమోదుచేసిన ఫోర్జరీ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఖేడ్కర్ దాఖలుచేసిన పిటిషన్‌ను సోమవారం ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. పూజాఖేడ్కర్ ముందస్తు బెయిల్‌ను తిరస్కరిస్తూ ఆమెను అరెస్టుచేయకుండా ఆగస్టులో ఇచ్చిన మధ్యంతర రక్షణను కూడా రద్దుచేస్తున్నట్లు వెల్లడించింది. ఖేడ్కర్ నకిలీపత్రాలు ఉపయోగించి ఐఎఎస్ క్లియర్‌చేసినట్లు బలమైన ఆధారాలున్నాయని సర్టిఫికేట్ వెరిఫికేషన్ సమయంలో సమర్పించిన రిజర్వేషన్లకు ఆమె అర్హురాలు కాదని న్యాయ స్థానంపేర్కొంది. ఖేడ్కర్ తన చర్యలతో ప్రపం చంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పనరీక్షల్లో ఒకటైన యుపిఎస్‌సీ వ్యవస్థనే తారుమారుచేయ డానికి ప్రయత్నించారని ఇపుడు ముందస్తు బెయిల్ మంజూరుచేస్తే దర్యాప్తును సైతం ప్రభావితంచేసే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తంచేసింది. ఈకేసులో దర్యాప్తు పరిధిని విస్తృతంచేయాలని న్యాయబద్ధంగా విచారణ జరపాలని దర్యాప్తుసంస్థను ఆదేశించింది. పుణెలో ట్రైనీ సహాయ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో పూజా ఖేడ్కర్‌పై అధికార దుర్వినియోగంతోపాటు యుపిఎస్సీలో తప్పుడు అఫిడవిట్‌పత్రాలు సమర్పించారనే అరోపణలు వచ్చాయి.

ఈవ్యవహారంపై దర్యాప్తు చేసినయుపిఎస్సీ ఆమెను ముస్సోరిలోని లాల్‌బహదూర్‌శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదే శించింది. నకిలీపత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించిన యుపిఎస్‌సీ వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులిచ్చింది. ఆమెపై ఫోర్జరీ కేసు నమోదుచేయడంతో పాటు అభ్యర్థి త్వాన్ని రద్దుచేసింది. దీనితో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. తాను ఏపత్రాలను ఫోర్జరీ చేయ లేదని తెలిపారు. యుపిఎస్సీకి తనపై అనర్హత వేటువేసే అధికారం లేదని వాదించారు.

# పర్భణీ దళితుని కస్టడీ హత్య పోలీసులదే!: రాహుల్

**ముంబయి, డిసెంబరు 23:** మహారాష్ట్ర పోలీసు లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలతో ధ్వజమెత్తారు. పర్భణీలో జరిగిన అల్లర్లలో అరెస్టయిన వ్యక్తి మరణించడానికి పోలీ సులే కారణమంటూ ఆయన ఆరోపించారు. ఆతడు ఒకదళితుడని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్న ఆ వ్యక్తిని హత్యచేసారంటూ కీలక వ్యాఖ్యలు చేసారు. మహారాష్ట్రలోని పర్భణీలో సిమెంట్‌తో తయారుచేసిన రాజ్యాంగ ప్రతినమూనాను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసంచేసారు. దీనితో అల్లర్లు చెలరేగాయి. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసారు. అయినా నిరసనలు ఆగలేదు. పరిస్థితులు ఆందోళన కరంగా మారాయి. హింసాకాండకు పాల్పడ్డారని 50 మందిని పోలీసులు అరెస్టుచేసారు. వీరిలో న్యాయవిద్య చదువుతున్న సోమ్‌నాథ్ సూర్య వంశీ కూడా ఉన్నారు. కస్టడీలో ఉన్న ఆతడికి ఛాతిలో నొప్పిరావడంతో ఆసుపత్రికి తరలిం చారు. అప్పటికే ఆతడుమృతిచెందాడు. తాజాగా బాధిత కుటుంబాన్ని రాహుల్ పరామర్శించి ఇది పోలీసులు చేసిన హత్యేననిఆరోపించారు. సోమ్ నాథ్‌ది కస్టోడియల్ డెత్ పోలీసులే ఆతడిని చంపేసారు. ఆతడు రాజ్యాంగాన్ని పరిరక్షిస్తు న్నాడని ఆ వ్యక్తిని హత్యచేసారు. అసెంబ్లీలోనూ సిఎం ఫడ్నవిస్ ఈఘటనగురించి అవాస్త వాలు మాట్లాడారు. రాజ్యాంగాన్ని నాశనం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం. దీనికి సీఎం ఫడ్నవిస్ కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులకు చెక్‌పెడుతూ గేట్లకు బీగాలు తగిలించిన దృశ్యం

## ధనుర్మాసం అభిషేకాలకు రద్దీ: కొత్త సంస్కరణలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి,డిసెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆలయం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో రద్దీ చోటు చేసుకుంది. ముఖ్యంగా సోమవారం అభిషేకాలకు సంబంధించి మొదటి రెండు కాలాల్లో భక్తులకు అనుమతి లేదు కాబట్టి మూడవ కాలం అభిషేకానికి లెక్కకు మించి భక్తులు హాజరు కావటంతో రెప్పపాటు దర్శనానికి పరిమితమౌతున్నారు. ఉదయం నుంచి భక్తుల సంబరం కనబడింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పునీతం కాగా, రాహుకేతుదోష నివారణ పూజలతో ఉపశమనం కల్గింది. ఆలయానికి వచ్చిన భక్తులకు సుదర్శనం కోసం ఇఓ టి.బాపిరెడ్డి కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దళారులను అరికట్టుటకు సంస్కరణలు అమలు చేస్తున్నారు. దాంతో సిబ్బంది పరుగులు తీస్తున్నారు. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు ఒకే కాలంలో 128 జరిగాయి. సాయంత్రం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 42 జరిగినట్లు వివరించారు. రాహుకేతు దోష నివారణ పూజలు 4వేలు జరిగాయి. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు 5వేలు విక్రయించారు.

**మృత్యుంజయునికిషోడశాభిషేకాలు:** ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతోశోభాయమానంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలను మహామంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఏర్పాట్లను ఆలయఇఓ టి. బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్‌ఇన్స్పెక్టర్ హరియా దవ్, ఎస్ఓనాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.

## 17 కేజీల గంజాయి స్వాధీనం, ఇద్దరు అరెస్ట్

**పుత్తూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త :** ముందస్తు సమాచారం మేరకు శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి తమిళనాడులోని ఈరోడ్‌కు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి నుంచి 17 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన పుత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. సిఐ సురేంద్రనాయుడు తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. తిరువళ్లూరు జిల్లా కుత్తంబాకం తాలూకా ఇరులపాళ్యం గ్రామానికి చెందిన ఎం.ప్రభాకరన్ (25), తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూరు జిల్లా అవనాశి తాలూకాలోని చెన్నమలైపాళ్యం గ్రామానికి చెందిన సి.మణి మేఖలై (35)లు ఇద్దరూ శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి ఈరోడ్‌కు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు వీరిని పట్టణంలోని పున్నమి సర్కిల్ వద్ద కాపు కాసి పట్టుకుని వీరి నుంచి సుమారు రూ. 2,55,000 లక్షల విలువైన 17 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. మణిమేఖల గతంలో మూడు సార్లు గంజాయి అక్రమ రవాణా చేసినట్టు పోలీసుల ఎదుట అంగీకరించగా, ప్రభాకరన్‌కు ఇదే తొలిసారి. తిరువళ్లూరు జిల్లాలో ఆన్‌లైన్ మార్కెటింగ్ కంపెనీలకు చెందిన గోదాముల్లో పనిచేస్తున్నపుడు ప్రభాకరన్‌కు సహచరుల వల్ల గంజాయి సేవించడం అలవాటైంది. మణిమేఖల తిరుపూరులోని బనియన్ల ఫ్యాక్టరీ ఔట్‌లెట్ నుంచి బనియన్లు కొనుగోలు చేసి రిటైల్‌గా వీధుల్లో విక్రయిస్తూ జీవనం సాగించేది. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల క్రితం గంజాయి స్మగ్లింగ్ చైన్‌లోని ఒక వ్యక్తి వీరిద్దరనీ ఫోన్ ద్వారా కాంటాక్ట్ అయి ఈరోడ్ రైల్వే స్టేషన్‌కు పిలిచి అక్కడ మరో వ్యక్తి ద్వారా ఈ డీల్ అప్పగించాడు. ఆ మేరకు వీరిద్దరూ శ్రీకాకుళం జిల్లాలోని పలాసకు వెళ్లగా అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వచ్చి వీరికి గంజాయి ప్యాకెట్లు అప్పగించాడు. అక్కడ నుంచి వీరు బస్సులో ప్రయాణించి రేణిగుంట వద్ద దిగి, అక్కడ నుంచి చెన్నైకు బస్సులో వెళుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు. శ్రీకాకుళం నుంచి గూడూరు మీదుగా చెన్నైకు నేరుగా పలు రైళ్లు వుండగా స్మగ్లర్లు బస్సు మార్గం ఎంచుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అదే సమయంలో తిరుపతి నుంచి కూడా నేరుగా ఈరోడ్‌కు వెళ్లే అవకాశం వున్నప్పటికీ పుత్తూరు రోడ్డు మార్గాన్ని ఎంచుకోవడం వెనుక పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

గత రెండు, మూడు సంవత్సరాలుగా పుత్తూరు, నగరి పట్టణాల్లో గంజాయి రవాణా, వినియోగం యదేచ్ఛగా జరుగుతోందన్న విషయం బహిరంగ రహస్యమే. ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ సైతం గంజాయి వినియోగంపై ఒక సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులను గట్టిగా ప్రశ్నించారు. తమ వద్ద వున్న గంజా యిలో కొంత భాగాన్ని పుత్తూరు, నగరి పట్టణా ల్లో కొంత మందికి సరఫరా చేసేందుకు పుత్తూరు రోడ్డు మార్గాన్ని స్మగ్లర్లు ఎంచుకున్నారా అనే సందేహాలు వ్యక్తమవు తున్నాయి.

## హెడ్మాస్టర్ ఆత్మహత్య

### స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి నష్టపోయారు స్నేహితులు మోసం చేశారని ఫిర్యాదు

**అనంతపురం, డిసెంబరు 23, (ప్రభాతవార్త బ్యూరో)** తక్కువ కాలంలో సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు స్టాక్ మార్కెట్ వైపు యువకులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు ఎగబడుతూ తీవ్రంగా నష్టపోతున్నారు. అప్పులు చేసి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టి ఎక్కువ శాతం మంది నష్టపోతు అప్పుల ఊబిలో కురుకు పోతున్నారు. చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.. అందుకు ఉదాహరణ అనంతపురం జిల్లాకూడేరు మండలం కమ్మూరులో అప్పుల బాధ తాలలేక హెడ్మాస్టర్ భాస్కర్ రాజు(57) ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కూడేరు మండలం బ్రాహ్మ ణపల్లి వద్ద ఉన్న అగ్రిగోల్డ్ వెంచర్ సమీపంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియ వచ్చింది. డి.హీరె హాల్ మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పనిచేసే భాస్కర్ రాజు ఆత్మహత్య చేసుకోవడం ఉద్యోగుల్లో ముఖ్యంగా ఉపాధ్యాయుల్లో చర్చనీయాంశంగా మారింది. స్టాక్‌మార్కెట్‌లో నష్టపోయిన భాస్కర్ రాజు. సుమారు రూ. 60 లక్షలు అప్పు చేసినట్లు తెలుస్తోంది. స్నేహితులు మోసం చేశారంటూ మనస్తాపంతో పురుగుల మందు తాగినట్లు భాస్కర్ రాజు ఒక స్నేహితునికి ఫోన్ ద్వారా తెలియజేసినట్లు తెలియ వచ్చింది. శ్రీనివాసులు, నరేష్ అనేవారు తనను మోసం చేశారని , పెట్టుబడులు పెట్టించి ఇబ్బందులు గురి చేశారని, బ్యాంకులో తెచ్చిన రుణాలకు వడ్డీలు కట్టలేక భాస్కర్ రాజు ఇబ్బంది పడినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహారాష్ట్ర 420 పరుగులకు ఆల్ అవుట్

### మహారాష్ట్ర బ్యాట్స్‌మెన్ సుశ్రుత్ సావంత్ అద్భుత సెంచరీ

### 34 ఓవర్లులో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసిన ఆంధ్రా జట్టు





132 పరుగులు చేసిన సూరత్ సవంత్

**అనంతపురం, డిసెంబరు 23(ప్రభాత వార్త బ్యూరో)** బీసీసీఐ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహిస్తున్న అండర్ - 19 కూచ్ బెహార్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భాగంగా రెండో రోజైన సోమవారం బ్యాటింగ్ బడిలో దిగిన మహారాష్ట్ర జట్టు గడిచిన 143.4 ఓవర్లలో 420 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. మిడిల్ ఆర్డర్ దిగిన సుశ్రుత్ సావంత్ 372 బంతుల్లో 18 ఫోర్లుతో 130 పరుగులు చేసి సెంచేరి పూర్తి చేసి వికెట్ కోల్పోయాడు. దీనితో రెండో రోజు జరిగిన మ్యాచ్లో మహారాష్ట్ర జట్టు గడిచిన 143.4 ఓవర్లలో 420 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. తర్వాత బౌలింగ్ బరిలో దిగిన ఆంధ్ర జట్టు బౌలర్ ఎం యువన్, ఆదిత్య రెడ్డిలు తలొక మూడు వికెట్లు తీసుకున్నారు. ఎన్ రాజేష్ రెండు వికెట్లు కైవసం చేసుకోగా బి యశ్వంత్, ఎ. ఎన్.వి లోహిత్ తలొక వికెట్లు కైవసం చేసుకున్నారు. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆంధ్రా జట్టు అంతగా రాణించలేకపోయింది. కేవలం 34 ఓవర్లులో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసిన పరిస్థితి నెలకొంది. వరుణ్ సాత్విక్ 33 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు, లోహిత్ లక్ష్మినారాయణ 28 పరుగులు చేశారు.

# క్రైస్తవ, మైనారిటీలకు ప్రభుత్వం అండ

### గుంటూరులోని క్రిస్టియన్ భవనం త్వరలో పూర్తి

### విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు





క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి సహనం,పొరుగువారి పట్ల ప్రేమ అత్యుత్తమ మానవీయ లక్షణాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. హింసను అహింసతో ఎదుర్కొవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇవి ప్రబోదించడమే కాకుండా ఆచరించి చూపించిన మహనీయుడు ప్రభువైన క్రీస్తు అన్నారు. ప్రపంచమంతా పెద్ద ఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాలులో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి పాస్టర్లకు ముఖ్యమంత్రి తినిపించారు. అనంతరం వేడుకలకు వచ్చిన వారిని ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రభువు త్యాగాన్ని ఎల్లప్పుడూ స్మరించుకోవాలిప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రిస్టియానిటి. సంక్షేమం, భద్రతకు అండగా ఉంటాం సమైఖ్య రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెమీ క్రిస్మస్, క్రిస్మస్ వేడుకలు జిల్లాల్లో కూడా చేయాలని ఆదేశాలు ఇచ్చాం. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, భద్రతతకు ఎప్పుడూ అండగా ఉంటాము. రాష్ట్ర విభజన తర్వాత కూడా క్రిస్టియన్ సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందించామని అన్నారు. సేవా కార్యక్రమాలు చేసే ఒక్కో సంస్థకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశాం. గుంటూరులో క్రిస్టియన్ భవనానికి 2 ఎకరాలు కేటాయించి రూ.10 కోట్ల నిధులు కేటాయించాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం నిలిచిపోయింది. త్వరలోనే ఈ భవనాన్ని పూర్తి చేసి క్రిస్టియన్‌లకు అంకితం చేస్తాం. విజయవాడలోని సీఎస్ఐ సెయింట్ బాసిలికా చర్చికి రూ.1.5 కోట్లు ఇచ్చాం. క్రైస్తవ స్మశానవాటికల కోసం నిధులు మంజూరు చేశాం. ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా అండగా నిలుస్తాం. జెరూసలెం వెళ్లే వారికి మొట్టమొదటిసారి ఆర్థిక సాయం అందించే విధానానికి శ్రీకారం చుట్టాం.

**క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు:** రాష్ట్రంలో క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తాం. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తాం. ముఖ్యమంత్రిగా పని చేసిన మూడుసార్లు లేని ఇబ్బందులు ప్రస్తుతం ఉన్నాయని తెలిపారు.

గత 6 నెలల నుంచి రాత్రి పగలు ఆలోచిస్తూ పట్టుదలగా పరిశోధిస్తున్నా జరిగిన విధ్వంసానికి మాత్రం దారి క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విజయవాడలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు సవిత, కొల్లు రవీంద్రతో పాటు స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నాణ్యత లోపిస్తే చర్యలే

### కంకిపాడు బస్టాండు నుంచి రొయ్యూరు రోడ్డును పరిశీలించిన డి.సిఎం పవన్



రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. అందుకు బాధ్యులు ఎవ్వరైనప్పటికి కఠినచర్యలు తప్పవన్నారు. పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు బస్టాండ్ నుంచి గొడవర్రు మీదుగా రొయ్యూరు రోడ్డు. రెండు నెలల క్రితం నడిచేందుకు కూడా అనువుగా లేని పరిస్థితి నుంచి ఇప్పుడు సాఫీగా ప్రయాణం చేసేలా నిర్మాణం అవుతోంది. పాలకుడు మాటిస్తే కలలో కూడా మర్చిపోకూడదు అంటారు. గత రెండు నెల క్రితం కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదే వేదికపై పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గొడవర్రు రొయ్యూరు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నివేదించారు. ప్రజలు కనీసం ఆ రోడ్డు నుంచి నడవలేకపోతున్నారనే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చారు. దానిపై అప్పట్లోనే సభా వేదిక నుంచి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దానికోసం వెంటనే నిధుల సమీకరణ చేసి ఐదు కిలోమీటర్ల రోడ్డుకు మోక్షం కలిగించారు. కంకిపాడు, రొయ్యూరు, గొడవర్రు పంచాయతీల్లో ఉన్న 21 వేల మంది ప్రజలకు ఈ రోడ్డు ద్వారా ప్రయోజనం కలగనుంది. కేవలం రెండే నెలల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణం పూర్తి కావొచ్చింది. రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతా ప్రమాణాల పరిశీలన కోసం సోమవారం పవన్ కళ్యాణ్‌గొడవర్రు గ్రామంలో పర్యటించారు.

**స్వయంగా రోడ్ల నాణ్యత పరిశీలన:** పల్లె పండుగ కార్యక్రమం ద్వారా కంకిపాడు, గొడవర్రు, రొయ్యూరు రోడ్డును వేస్తున్న తీరును అడిగి తెలుసుకున్న తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అధికారులు చెప్పిన లేయర్లకు తగ్గట్లుగా రోడ్డు వేస్తున్నారా లేదా? అన్నది రోడ్డును తవ్వించి మరీ పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర , పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఇక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా, గుడివాడ నియోజకవర్గం పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు.

# అమరావతి అభివృద్ధి వ్యయాన్ని ప్రజలపై మోపం

### మంత్రి పొంగూరు నారాయణ





**విజయవాడ, డిసెంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏ దేశానికైనా, రాష్ట్రానికి కైన ఒక రాజధాని తప్పని సరిగా ఉంటుందని ఏపీ పురపాలన. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం సాయంత్రం మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. అదే విధంగా అంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి పర్చేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. పూలింగ్ ద్వారా రైతుల నుండి సేకరించిన భూములు అమ్మగా వచ్చే సొమ్ముతోనే అమరావతి అభివృద్ధికై తీసుకున్న రుణాలు తీర్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావులేదని, ఎవరు ఎటు వంటి విపర్శలు చేసిన ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు 2014-19 మధ్య కాలంలోనే తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విజయనగరం జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని, విశాఖ జిల్లాకు ఐఐఎం, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అనర్జీ ను, కాకినాడకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ ను, తాడేపల్లి గూడానికి నిట్ ను, మంగళగిరికి ఎయిమ్స్ ను, విజయవాడకు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, తిరుపతికి ఐఐటి, ఐజర్ లను, కర్నూలుకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ మ్యాన్యుఫ్రాక్చరింగ్ సంస్థను, అనంతపురానికి సెంట్రల్ యూనివర్సిటీని కేటాయించడం జరిగిందన్నారు. ఇదే విధంగా విశాఖపట్నంలో టిసిఎస్, గుగూల్ వంటి సంస్థలతో పాటు గత ప్రభుత్వం తరమేసిన లూలూ గ్రూప్‌ను మళ్లీ వెనక్కు తీసుకువస్తున్నామన్నారు. కర్నూలులో 350 ఎకరాల్లో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, రాయలసీమ జిల్లాల్లో మ్యాన్యుప్యాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగు చున్నదన్నారు.

**వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు ఇంకా అమరావతిపై కక్ష తీరలేదు:** రాష్ట్రంలోని 26 జిల్లాలనూ సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలోని రాష్ట్రానికి, దేశానికైనా రాజధాని అవసరమన్నారు. అమరావతి రాజధానిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీంతో పాటు అన్ని ప్రాంతాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. రుణాలు తీసుకొచ్చామని వాటి భారం ప్రజలపై మోపేది లేదని స్పష్టం చేశారు. భూముల విలువ పెరిగాక రుణాలు తిరిగి చెల్లిస్తామన్నారు. ప్రజలపై భారం లేకుండా పనులు సాగుతాయని చెప్పారు. గతంలో మేం తీసుకొచ్చి పరిశ్రమలను వైకాపా ప్రభుత్వం తరిమేసింది. మళ్లీ పరిశ్రమలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. జనవరి 15 కల్లా రాజధాని నిర్మాణ పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తాం. కటని ఇళ్లకు గత ప్రభుత్వం రుణం తీసుకొని అనేక సమస్యలు తెచ్చింది. బ్యాంకులకు రూ.102 కోట్లు చెల్లిస్తే గానీ ముందుకు కదలని పరిస్థితి, ఆ నిధుల విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. భూముల అమ్మకం, సంపద సృష్టితోనే రుణాలు చెల్లిస్తాం. వైకాపా నేతలకు ఇంకా అమరావతి రాజధానిపై కక్ష తీరలేదు. అందుకే ఆ పార్టీ విష ప్రచారం చేస్తోంది అని నారాయణ విమర్శించారు.

# జనవరి 2 నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

### వేదిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానం

**విజయవాడ,డిసెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే 35వ పుస్తక మహోత్సవం నగరంలోని ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో జనవరి 2 నుంచి నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పి.లక్ష్మయ్య, టి.మనోహర్ నాయుడు తెలిపారు. సోమవారం గవర్నరుపేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ.. జవవరి రెండు నుంచి 12 వరకు ఈ పుస్తక మహోత్సవం జరుగుతుందన్నారు. తొలుత నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించాలని అనుకున్నామని, ఆ తర్వాత ఎం.జి.రోడ్డులో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించుకునేలా అనుమతులు ఇప్పించారని తెలిపారు.

సొసైటీ తరపున పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 200 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పబ్లిషర్స్ తరలి రానున్నారన్నారు. పుస్తక మహోత్సవ్ ప్రాంగణానికి పిడికిటి రామకోటేశ్వర రావు (సాహితీ నవజీవన్ బుక్‌లింక్స్), ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ పత్రిక సంపాదకులు చెరుకూరి రామోజీరావు (ఈనాడు గ్రూప్స్ చైర్మన్ ), ప్రతిభా వేదికకు ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా పేరు పెట్టినట్లు తెలిపారు.

రెండవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవం అనంతరం సాయంత్రం ఏడు గంటలకు చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఈనాడు ఎడిటర్ ఎం.నాగేశ్వర రావు హాజరవుతారని తెలిపారు. జనవరి ఆరవ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పుస్తక ప్రియుల పాదయాత్ర ఉంటుందని, ఈ కార్యక్రమం మొగల్‌రాజపురం సిద్దార్థ ఆడిటోరియం నుంచి పుస్తక మహోత్సవ్ ప్రాంగణం వరకు జరుగుతుందని తెలిపారు. ప్రతిభా వేదికపై ప్రతిరోజూ పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. జనవరి 12న ముగింపు సభ ఉంటుందని తెలిపారు.

పుస్తక మహోత్సవ్‌లో ప్రతిరోజూ సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు 'నాకు నచ్చిన పుస్తకం నన్ను ప్రభావితం చేసిన పుస్తకం, నన్ను మార్చిన పుస్తకం' అనే అంశంపై ఎవరైనా మాట్లాడవచ్చని తెలిపారు. అయితే ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు.

ఈ సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబ్జి, ఉపాధ్యక్షులు జె.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ కె.రవి, ట్రెజరర్ జి.లక్ష్మీ. గోళ్ల నారాయణరావు పాల్గన్నారు.

# 2వ రోజు దుర్గమ్మను దర్శించుకున్న 86వేలమంది భవానీలు



**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి ప్రాంగణం, ఆలయ పరిసరాలన్నీ దుర్గమ్మ నామస్మరణతో ఆద్యాత్మిక శోభలీనుతున్నాయి. ఇంద్రకీలాద్రికి వెళ్ళే దారులన్నీ భవానీలతో నిండిపోయాయి. రాష్ట్రం నుండే కాక పక్క రాష్ట్రాలంఐన తమిళనాడు తదితర ప్రాంతాల నుండి అశేషంగా తరలివస్తున్న భవానీలు జై భవానీ, జై దుర్గా అని భక్తితో బెజవాడ దుర్గమ్మ ఆలయానికి చేరుకుంటున్నారు. క్యూలైన్లన్నీ భవానీలతో నిండిపోయాయి. మాల విరమణలకోసం అశేషంగా తరలివస్తున్న భవానీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ కెవిస్ రామారావు, డిపూ ్యటి ఇఓ ఇతర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పలు ప్రాంతాలనుండి నగరానికి చేరుకున్న భవానీలు గిరి ప్రదక్షణ చేస్తూ తరువాత దుర్గమ్మను దర్శించుకున్నారు. తదుపరి మాల విరమణలు గురుభవానీల నేతృత్వంలో చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శతచండీయాగం ను భక్తులు దర్శించుకుంటున్నారు. భవానీ మాలధారుల దీక్షవిరమణ ల సందర్భంగా తీసుకున్న చర్యలను ఇఓ సోమవారం పోలీస్ అధికారులతో చర్చించారు. పరిశీలించారు. ఇఓ కెవిస్ రామారావు ఆలయ ప్రాంగణ మంతా కలియ తిరుగుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. భవానీ మాలధారులు దుర్గమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇరుముడి పాయింట్ల వద్ద ఇరుముడులను గురుస్వాములకు సమర్పించారు. అనంతరం శ్రీ అమ్మవారి పవిత్ర అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కేశఖండనశాల, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్నప్రసాద వితరణ తదితర అన్ని ప్రాంతాలు భవాణీలతో నిండిపోయాయి. కనకదుర్గానగర్‌లోని కౌంటర్లలో భక్తులు శ్రీ అమ్మవారి లడ్డూ, పులిహోర ప్రసాదాలను కొనుగోలు చేశారు. అధికారులు, సిబ్బంది అందరూ కమాండ్ కంట్రోల్‌రూం నుండి వచ్చే సమాచారం మేరకు చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దుర్గమ్మ ఆలయం భవానీ దీక్ష 2024 యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని భక్తులు వినియోగించాలన్నారు.

**2వ రోజు 86వేల మందికి దర్శనం:** దుర్గమ్మను భవానీ మాలదీక్షల విరమణల సందర్భంగా రెండవరోజైన ఆదివారం నాడు 86వేల మంది దర్శించుకున్నట్లు ఇఓ కెవిస్ రామారావు తెలిపారు. రెండవరోజు 21వేల మందికి అన్నప్ర సాదం (పులిహోర, దద్యోజనం) అందించినట్లు ఇఓ తెలిపారు. మొదటిరోజైన శనివారం 42వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు.

**భవానీల సేవలో బ్యాటరీకార్లు :** భవానీ దీక్షల విరమణలకు తరలివస్తున్న భవానీల సేవలో బ్యాటరీ కార్లు విశేష సేవలందిస్తున్నాయి. వృద్దులు, వికలాంగులను దుర్గమ్మవారి ఆలయానికి ఈబ్యాటరీకార్ ద్వారా చేరుస్తున్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# సామాజిక సేవలు కూడా పాఠ్యాంశంలో భాగమే : మాజీ జెడ్పిటిసి గంగుమళ్ళ




**అమలాపురం రూరల్ , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

చింతనలంక గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అమలాపురం పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె.వి.ఆర్.ఎన్ నరసింహారావు సమకూర్చిన నూతన వస్త్రాలను పంపిణీ చేసి తాత్కాలిక వసతులకు కొంత పైకం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నది పాఠ్యాంశంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం సేవల ద్వారా నిరూపిస్తున్నారని గత కొన్నేళ్లుగా ఈ మండలంలో వరద,కరోనా బాధితులకు ఆహార పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేసారు. విద్యార్థుల విషయాని గమనించి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంస్థలే కాకుండా వ్యక్తులు కూడా సమాజంలో పట్ల ప్రమాద బాధితుల పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా అండగా నిలవాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో సేవా రత్న కరాటం ప్రవీణ్, ప్రిన్సిపల్ కె.మనోహర్,యాలంగి వరప్రసాద్ చోడే జాన్ పాల్, సూరజ్,కె. శ్రావణ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి : హెచ్ఎం సాయిరామ్



**అంబాజీపేట , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాయిరామ్ అన్నారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 91మంది విద్యార్థులకు హైదరాబాద్ కు చెందిన డీఎన్ శెట్టి,అన్నపూర్ణ దంపతులు సబ్జెక్ట్ వారీగా 105 మోడల్ పేపర్స్ పుస్తకాలను విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం సాయిరామ్ మాట్లాడుతూ గత పబ్లిక్ పరీక్షలలో ఇచ్చిన ప్రశ్నాపత్రాలను క్రోఢీకరించి, వాటిలో విలువైన ప్రశ్నలను ఎంపిక చేసి మోడల్ పేపర్ లను తయారు చేశారన్నారు. ఇంతటి విలువైన సమాచారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సబ్జెక్టు వారీగా మోడల్ పేపర్స్ పంపిణీ చేసిన డిఎన్ శెట్టి, అన్నపూర్ణ దంపతులను పాఠశాల యాజమాన్యం కొనియాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పితాని త్రిమూర్తులు, వైస్ చైర్ పర్సన్ బందారు అమ్మాజీ, ఉపాధ్యాయులు వి.సత్యనారాయణ,బి వెంకటేశ్వరరావు,ఎస్వీఆర్ఎస్ శర్మ, ఏవిఎల్ఎస్ రామలింగేశ్వర రావు, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎనిమిది అర్జీలు



**పెద్దాపురం , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం ఆర్ డి ఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎనిమిది అర్జీలు వచ్చినట్టు ఆర్డీవో శ్రీ రమణి తెలిపారు. భూ సమస్యలు పింఛన్ పట్టాదారుపా స్వస్థతలు సర్వే సంబంధించి అర్జీలు అందయ్ అన్నారు వాటిని పరిష్కార నిమిత్తం ఆయా శాఖలకు బదిలాయించినట్టు తెలిపారు. సత్వరమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో మాధవరావు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కె గంగవరం , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

సోమవారం ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దర్శించుకున్న మంత్రి సుభాష్.ఆయనకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మంత్రి సుభాష్ స్వామివారికి అభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన పూజాలు చేశారు.ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ ఆవరణలో శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన క్యాలెండర్ ను మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అల్లు వెంకట దుర్గాభవాని,ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కె.గంగవరం గుంతలమయం



- ఛిద్రమైన ప్రధాన రహదారి
- గాయాల పాలైన బిజెపి కార్యకర్త
- కంటి చూపు కోల్పోయిన శ్రీనివాస్ చౌదరి
- ఆమడ దూరంలో అధికారులు.. ప్రమాదంలో ప్రయాణికులు

**కె.గంగవరం , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

అర కిలోమీటర్ రోడ్డు ఆపసోపాలు పెడుతుంది.. తన మీదుగా వెళుతున్న ప్రయాణికులను తెగ ఇబ్బంది పెడుతోంది. నిత్యం వందలాది వాహనాలు,వేలాది మంది ప్రజలు ప్రయాణించే ఆ ప్రధాన రహదారిలో అర కిలోమీటర్ మేర గుంతలమయం కావడంతో నిత్యం ఎంతోమంది ప్రమాదాల బారిన పడుతున్నారు. కొందరికి గాయాలపాలయితే, మరి కొందరు అవయవాలను కోల్పోతున్నారు. రహదారిని బాగు చేయాలని ఎంత మొత్తుకుంటున్నా ప్రజా ప్రతినిధులు,అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. గత వైసిపి ప్రభుత్వంలో నిరాధరణకు గురై ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చి వచ్చే సంక్రాంతి నాటికి రహదారులపై చిరునవ్వుతో ప్రయాణించేలా చర్యలు తీసుకుంటామని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకటనలు చేసింది. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు ఉండేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.860 కోట్లతో మరమ్మతులు చేపడుతున్నట్టు వెల్లడించారు. ఇదిలా ఉండగా రామచంద్రపురం నియోజకవర్గం మండల కేంద్రమైన కె .గంగవరం గ్రామంలో కాకి నాడ-కోటిపల్లి రహదారి రోడ్డుపై అర కిలోమీటర్ మేర అధ్వానంగా తయారవడంతో గుంతలను పూడ్చే పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి కొబ్బ రికాయ కొట్టారు.రోడ్డు మరమ్మ త్తు పనులకు శ్రీకారం చుట్టి దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఆ గుంతలు ప్రయాణికులను వెక్కిరిస్తున్నాయి. తెల్లవారితే మొదలు ఆ దారిలోనే ప్రయాణించే ఆర్టీసీ బస్సులు, మోటార్ బైకులు ఆటోలలో వెళు తున్న ప్రయాణి కులు, కాలేజీ, స్కూల్ బస్సుల్లో విద్యార్థులు గుంతల ఉన్నంత మేర నరకయాతన పడుతున్నారు. నియోజ కవర్గ,మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు అదే మార్గంలో నిత్యం ప్రయాణం చేస్తున్నారు. అయినా సరే గుంతలు పుడ్చడానికి తగు చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు ,ప్రజలు వాపోతున్నారు.ఆ అర కిలో మీటర్ రోడ్డు మీద వెళ్లే ప్రయాణి కులకు



ఇబ్బంది పడకుండా గుంతలను పూడ్చడానికి అధికారులు ఆపసోపాలు పడుతున్నారు. పది రోజుల క్రితం ద్రాక్షారామం-గంగవరం వస్తున్న బిజెపి కార్యకర్త కాద లోవలక్ష్మీదుర్గ సౌభాగ్య లక్ష్మి రైస్ మిల్ వద్ద ఉన్న గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డారు.అలాగే అదే మండలంలో టేకి-గంగవరం రోడ్డు మార్గమున ప్రయాణిస్తున్న కె.గంగవరం నీటి సంఘం వైస్ చైర్మన్ నేమాని శ్రీనివాస్ చౌదరి పామర్రు హెరిటేజ్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న గుంతల్లో పడి తీవ్రంగా గాయపడ్డారు.ఆయన మానవత సేవాకేంద్రం నిర్వహిస్తున్న ఉచిత హెూమియోపతి సర్వీస్ పనులపై మాచర వెళ్లి వస్తుండగా ఈ సంఘటన జరగడం బాధాకరం. ఆయనకు మెరుగైన చికిత్స అందించేందుకు హుటాహుటిన కాకినాడలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆయనను పరీక్షించిన వైద్యులు ఎడమ కంటి చూపు పూర్తిగా కోల్పోయారని చెప్పారన్నారు. ఇకనైనా ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా రహదారుల అధికారులు రోడ్ల మీద అధ్వానంగా ఉన్న గుంతలు పూడ్చడానికి చర్యలు చేపట్టాలని గంగవరం గ్రామ కూటమి నాయకులు వట్టికూటి రామప్రసాద్ కోరారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన జ్యోతుల నవీన్



**గండేపల్లి , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలంలో పలు కుటుంబాలను జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించారు. మురారిలో సీనియర్ టిడిపి నాయకులు చావా సత్యనారాయణ చౌదరి తల్లి గంగాభవాని ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని,తాళ్లూరు గ్రామానికి చెందిన గుడిసె రామిరెడ్డి,పి అనంతలక్ష్మి,సత్యవతి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్,తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు,గోరిజాల వెంకన్న దొర,పాలచర్ల సత్యనారాయణ,గద్దె అబ్బన్న.కోంద్రు అప్పలరాజు,ఉండవల్లి బుల్లిరాజు. అదుసుమిల్లి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ నియామకం



**ప్రత్తిపాడు , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

ప్రతిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం మరియు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ ,సభ్యులుగా వెలుగుల కొండలరావు, (నాని) బొలు వెంకటేశ్వరరావు (చిన్నోడు) తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ కృషి చేస్తుందని. ఆస్పత్రిలో సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా ఆధునికరించడానికి కృషి చేస్తానని తెలిపారు.. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ఈ ఆసుపత్రి నందు అన్ని విభాగాలలో వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రత్తిపాడు సిహెచ్సి ని రాష్ట్రంలోనే అత్యుత్తమ సిహెచ్ సి గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అభివృద్ధి కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎయిడ్స్ వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**రావులపాలెం , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే నిర్మూలించడం సాధ్యమని ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.డి.ఎం.ఎస్.కుమార్ అన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ హెచ్.ఐ.విపై చేపట్టిన ప్రచారంలో భాగంగా రావులపాలెం ఆర్టీసీ డిపో వద్ద ఏర్పాటు చేసిన అవగాహన శిబిరాన్ని డిపో మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్.ఐ.వి, ఎయిడ్స్ కు సంబంధించిన సమాచారంతో కూడిన కరపత్రాలను ఐ.ఈ.సి. స్టాల్స్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ హెచ్.ఐ.విపై విస్తృత ప్రచారం చేయడంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం, రామచంద్రపురం, రావులపాలెంలలో ఐఇసి స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టిబి వైద్దాయాధికారి భరతలక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీ కాంప్లెక్స్ లో సోమవారం నుంచి శనివారం వరకు హెచ్ఐవి ఎయిడ్స్ సమాచారం తెలుసుకుని అవసరమైన వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు




చేయించుకోవచ్చన్నారు. హెచ్.ఐ.వి ఉన్నట్లయితే వారికి అమలాపురం, రామచంద్రపురం ఏరియా ఆసుపత్రుల్లో పూర్తి ఉచితంగా జీవితకాలం అందజేస్తారన్నారు . ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి హెచ్.ఐ.వి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సుఖ వ్యాధులకు సంబంధించి కూడా ఏరియా ఆసుపత్రుల్లో పూర్తి చికిత్స అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ డిపోమేనేజర్ ఎం.వి.ఎన్.ఎస్.అచ్యుతాంబ, ఐ.సి.టి.సి కౌన్సిలర్ ఎం.దుర్గాప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ ఎ.వెంకటరత్నం, జె.కె.డబ్ల్యూ.ఎస్. ప్రోగ్రాంమేనేజర్ జి.శ్రీను, ఎ.పి.ఎస్.ఆర్టీసి సిబ్బంది, జె.కె.డబ్ల్యూ.ఎస్.టార్గెట్ ఇంటర్వెన్షన్ స్టాప్ లింక్ కె. వెంకటరమణి, కె. సత్యనారాయణ, మహేంద్రవర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంతెన కుటుంబాన్ని పరామర్శించిన పిల్లి సుభాష్ చంద్రబోస్



**ప్రత్తిపాడు , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు లో సోమవారం ఏలేశ్వరం మండలం సిరిపురం పంచాయతీ కార్యదర్శి మంతెన అచ్యుత రామరాజు భార్య ఇటీవల అకాలంగా మరణించడంతో వారి కుటుంబాన్ని రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజవర్గ వైసిపి నేత ముదునూరి మురళి రాజు లు పరామర్శించారు.అచ్యుత రామరాజు కుటుంబంతో గత కొన్ని సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. అధినేత జగన్ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజాక్షేత్రంలో పోరాటం చేయడానికి ప్రతి వైసిపి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో , బెహరా దొరబాబు,కోలా తాత బాబు, బొల్లు నాగేశ్వరరావు, మాగపు శివ తదితరులు పాల్గొన్నారు.

# పశువులను కట్టడి చేయండి



**ముమ్మిడివరం, డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

ముమ్మిడివరం పట్టణ పరిధిలో పశువులు విచ్చలవిడిగా సంచరించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మార్కెట్ మెయిన్ రోడ్ లో పశువుల సంచారంఎక్కువగా ఉందని రాత్రి సమయాలలో రోడ్డుకి దారి లేకుండా ఇరువైపులా అడ్డుగా ఉంటున్నాయని స్థానికులు వాపోతున్నారు సాయంత్రం వేళలలో వాహనదారులు వ్యాపారస్తులు స్కూల్ కాలేజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు స్పందించి ఆవులను కట్టడి చేయాలని వారు కోరుతున్నారు.

# ఘనంగా రామానుజన్ జయంతి

**మామిడికుదురు , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం గణిత దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. నిరంజని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు దాత నయినాల శ్రీనివాస్ అందించిన రూ.25 వేల విరాళంతో బహుమతులు



అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మైలవరపు రవీంద్రనాథ్, ఎస్.ఎం.సి.చైర్మన్ వేగి శ్రీనివాస్,దాత తండ్రి నయినాల తమ్మారావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెంట్రల్ జోన్ మెన్ ఫుట్ బాల్ పోటీలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

**గండేపల్లి , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం సూరంపాలెం లో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన విద్యార్థులు జెఎన్టియుకె సెంట్రల్ జోన్ మెన్ ఫుట్ బాల్ గేమ్ స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నర్సాపూర్ లో జరిగిన పోటీలో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు.తమ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు జెఎన్టియుకె మెన్ ఫుట్ బాల్ లో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ కాలికట్, కేరళ లో నిర్వహించు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లో



పాల్గొనే జెఎన్టియుకె మెన్ ఫుట్ బాల్ టీం లో ఆదిత్య విద్యార్థులు పాల్గొంటారని రమేష్ తెలిపారు.

# ఆంధ్ర శబరిమలైలో కోటి దీపాలు పూజ



**శంఖవరం , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని సిద్ధిపుణ్యక్షేత్రంలో కొలువైన ఆంధ్ర శబరిమలై అయ్యప్పకు భక్తులు కోటి దీపాల పూజ నిర్వహించారు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు స్వామివారి పడినట్టాంబడి ఎదురుగా గల ప్రాంతంలో కోటి దీపాల నుంచి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కూసుమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తులు తమ కోరికలు నెరవేరడంతో స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహించి ముక్కులు చెల్లించు కుంటున్నారని పేర్కొన్నారు ప్రకృతి దృశ్యాల మధ్య ప్రశాంత వాతావరణంలో నెలకొన్న ఆంధ్ర శబరిమల ఆలయాన్ని పలువురు ప్రముఖులు దర్శించుకున్నప్పుడు స్వామివారి దర్శనం కేరళ అయ్యప్ప ని దర్శించుకున్నంత సంతృప్తిగా ఉ ందని పేర్కొంటున్నారని ఆలయంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతు ందని పేర్కొన్నారు కోటి వత్తులు వెలిగించిన భక్తులు స్వాములు మూల విరాట్ కి అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు ఆలయంలో మకర జ్యోతి దర్శనానికి భారీ ఏర్పాట్లు చేపడుతున్నామని భక్తులందరూ పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు

# శృంగార వల్లభుడికి రూ 28 లక్షల ఆదాయం

**- దేవాదాయా శాఖ అధికారుల పర్యవేక్షణలో హుండీల లెక్కింపు**

**పెద్దాపురం , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శృంగార వల్లభ స్వామి వారికి మూడు నెలల కాలానికి హుండీల ద్వారా రూ 28 లక్షలు ఆదాయం సమకూరినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్డీ శ్రీనివాస్ తెలిపారు. 93 రోజులకు హుండీ ఆదాయం రూ. 21,69, 272 ,అన్నదానం హుండీ ద్వారా రూ. 6,74,695, మొత్తం రూ. 28,43,967 ఆదాయం సమకూరి నట్టు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ, అధికారులు కాకినాడ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్, గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి సాయి



ప్రసాద్, తిరుపతి గ్రామ సర్పంచ్ మెయిళ్ల కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం గ్రామస్తులు, దేవస్థానం అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణా చార్యులు , కాండ్రకోట చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది సూర్య ప్రకాష్ , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గణిత మేధావి రామానుజన్

**'రామానుజన్ సంఖ్య' విశిష్టతను తెలిపిన ఉపాధ్యాయులు**



**అంబాజీపేట , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

గణిత మేధావిగా శ్రీనివాస రామానుజన్ ఎంతో కీర్తి ప్రతిష్టలు సాధించి, దేశ గౌరవాన్ని ఇనుమడింప చేశారని తొండవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వి.కేశవాచార్యులు అన్నారు. గణిత దినోత్సవాన్ని తొండవరం హైస్కూలు లో సోమవారం నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ గాదె శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు పాటి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ కు ఎంతో ఇష్టమైన సంఖ్య 1729 అని,దీనిని రెండు ఘనముల మొత్తంగా వ్రాయ గల చిన్న సంఖ్య కావటంతో దీనిని" రామానుజన్ సంఖ్య" అంటారని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామా నుజన్ జీవిత చరిత్ర తెలియ జేసే కరపత్రాలను ఆంగ్ల ఉ పాధ్యాయుడు ఎ.వి. అప్పారావు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా జూనియర్, సీనియర్ విద్యార్థులకు వక్తృత్వ ,క్విజ్, రంగోలి,పోటీలు నిర్వహి ంచి బహుమతులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఉ పాధ్యా యులు మానుకొండ చంద్ర రావు, పిల్లి త్రిమూర్తులు, పినిపే సత్యనారాయణ, వాణి తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక అందజేత



**గండేపల్లి , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం మల్లేపల్లి కి చెందిన నట్టే నాగలక్ష్మి సిహెచ్ కిరణ్ కుమార్ దంపతులకు జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వివాహం చేసుకొనే పేదింటి వధువు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలనిదీనికోసం 9 రోజులు ముందుగా ఫౌండేషన్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి బాబ్జి,జాస్తి వసంత్,దిడ్డి శ్రీను, జ్యోతుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ సహనం క్షమ సమ్మేళనమే క్రిస్మస్ : ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడ , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త )**

ప్రేమ, సహనం, క్షమ సమ్మేళనమే క్రిస్మస్ ముఖ్యోద్దేశ్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు జిల్లా కార్యక్రమం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు.

కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి, ఎమ్మెల్యే కొండబాబు ముఖ్య అతిథులుగా హాజంయ్యారు. ఈసందర్భంగా పలువురు దైవ సేవకులు క్రీస్తు సందేశం వినిపించారు.

# దేశ భవిష్యత్ ని నిర్ధేశించేది విద్యార్థులే

**- చదువు ప్రగతికి మూలం**
**- పటిష్టమైన విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వ కృషి**
**- కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి దుర్గేష్**
**- మంత్రులతో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**
**- ఘనంగా స్వాగతం పలికిన తిరుమల స్కూల్స్ యాజమాన్యం**




**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**




విద్యే దేశ ప్రగతికి మూలమని, విద్యను మరింత పటిష్ట పరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం రాజమండ్రి రూరల్ మండలం కాతేరు వద్ద గల తిరుమల స్కూల్స్ లో "ఇన్ స్పిరిట్ 2024" కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలో ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అనంతరం మంత్రితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. సభా ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని.. మొక్కను నాటిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలరామమూర్తి సేవలకు గుర్తింపు..అవార్డు అందజేయనున్న ప్రభుత్వం



**అంబాజీపేట , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త )**

వినియోగదారుల ఉద్యమంలో అరిగెల బలరామ్మూర్తి చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అవార్డుతో సత్కరించనుంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కోకో ఫెడ్ చైర్మన్ గా సేవలందిస్తున్న బలరామమూర్తి 1989లో అంబాజీపేట మండల వినియోగదారుల సంక్షేమ సంఘం స్థాపించి అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం కోనసీమ డివిజన్లోని వినియోగదారుల సంఘాలను సమాఖ్యగా ఏర్పాటు చేసి దానికి కన్వీనర్ గా బలరామమూర్తి వ్యవహరించారు. 1994 లో గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల ఉద్యమ వ్యాప్తికి చేసిన కృషికి ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు, సినీ నటులు అక్కినేని నాగేశ్వరరావు, సినీ గేయ రచయిత సి.నారాయణ రెడ్డి చేతుల మీదుగా రవీంద్రభారతిలో రూరల్ అవేర్నెస్ అవార్డు అందుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను అధికారులతో చర్చించి డీలర్స్, వివిధ ప్రభుత్వ శాఖలకు నోటీసుల ద్వారా ఆర్బిట్రేషన్ మధ్యవర్తి పరిష్కారం ద్వారా సమస్యలను పరిష్కరించారు. కోనసీమ ప్రాంతం ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన తర్వాత కోనసీమ వినియోగదారుల సంఘముల సమాఖ్య కో కో ఫెడ్ ఏర్పరిచి, దానికి చైర్మన్ గా అరిగెల బలరామమూర్తి వ్యవహరిస్తున్నారు . డిసెంబరు 24న (నేడు) జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రభుత్వపరంగా రాష్ట్రస్థాయి అవార్డు తీసుకోవడానికి అరిగెల బలరామమూర్తిని పౌరసరఫరాల శాఖ ఆహ్వానించింది. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు బలరామమూర్తికి అభినందనలు తెలిపాయి.

## ఏనుగు మృతిపై పిర్యాదు

**సీతానగరం , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త )**

మండలంలో ఇటీవల మృతిచెందిన ఏనుగు లీల మరణంపై ఆందోళన అనుమానాలు వ్యక్తం చేస్తూ భారత జంతు సంక్షేమ సంఘానికి పిర్యాదు చేయడం జరిగిందనీ నకుల సురేష్ అన్నారు. రాపాక పంచాయతీ పరిధిలో శ్రీ చిట్టిబాబా ఆశ్రమంలో 19ఏళ్ల ఏనుగు మృతిపై దర్యాప్తు సమగ్రంగా స్వతంత్రంగా నిర్వహించి మండలంలో ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, గత 15 ఏళ్లగా ఏనుగు జీవించిన విధానం తిన్న ఆహారం సక్రమంగా లేదని కావున పిర్యాదును భారత జంతు సంక్షేమ సంఘానికి, ఆంధ్రప్రదేశ్ చీఫ్ కన్సర్వేటర్ అటవీ శాఖ, జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఇతర అధికారులకు పంపించడం జరిగిందని అన్నారు.

# మండల సమావేశానికి ఎంపిపి గైర్హాజరు

**తొండంగి , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోవలసిన సమావేశాలకు, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులే గైర్హాజరు అవ్వడం పట్ల విమర్శలు వినిపిస్తున్నా యి. ప్రతీ మూడు నెలలకు ఒకసారి జరిగే తొండంగి మండల సర్వసభ్య సమావేశం సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు జరిగింది. ఈ సమావేశం ఎంపిపి సువర్ణలత అధ్యక్షతన జరగాల్సి ఉండగా, ఆమె గైర్హాజరు కావడం వల్ల, వైస్ ఎంపిపి - 2 యాదాల రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు సంబంధించిన పలు అంశాలపై అన్ని శాఖల అధికారులతో ఎంపిడివో బి. రాజేశ్వరరావు చర్చించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు



సక్రమంగా నిర్వహించాలని విద్యాశాఖాధి కారులకు సూచిం చారు. అన్ని గ్రామాల ప్రజలకు వైద్యం సక్రమంగా సకాలంలో అందజేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. రైతాంగ సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సత్వరమే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు విధులు నిర్వహించా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పద్మలత , సందర్భంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు మండలానికి రావలసిన జిల్లా పరిషత్ నిదుల మంజూరుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతోపాటు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణి



**అమలాపురం రూరల్ , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త )**

స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ అమలాపురం వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద అమలాపురం , కొంకాపల్లి , కందికుప్ప మరియు రాజోలు లోని వివిధ స్కూళ్లలోని పది మంది పేదవిద్యార్థినులుకు సైకిళ్ళు పంపిణి చేశారు ఈ సందర్భంగా అమలాపురం స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్ ఎమ్.వంశి కృష్ణ మాట్లాడుతూ విద్య అనేది ప్రజల జీవితాలను మరియు సమాజాన్ని మెరుగుపరచడంలో సహాయపడే ప్రాథమిక హక్కు అందునా బాలిక లకు సాధికారత కల్పించడంలో, సామాజిక అడ్డంకులను ఛేదించడంలో మరియు కుటుం బాలు మరియు దేశానికి మంచి భవిష్యత్తును అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు , ఆడపిల్లలకు విద్యను అందించడం కేవలం హక్కు మాత్రమే కాదు, కానీ ప్రకాశవంతమైన రేపటిలో పెట్టుబడి. అలంటి విధ్యను ప్రోత్సహిం చటానికి మా వంతు సహాయ సహకారాలు ఇలా నే అందింస్తామని తెలియజేసారు. ఈ కార్య క్రమం లొ స్కూళ్ల హెడ్ మాస్టర్లు డి. నాగేంద్ర రావు, కామేశ్వరరావు, ఘణ సత్యనారాయణ, స్టేట్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగనాటికి గుంతలు లేని రోడ్లు : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**- ముమ్మిడివరప్పాడులో రోడ్డు మరమ్మత్తు పనుల పరిశీలన**

**రావులపాలెం , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలంలో జాతీయ రహదారి నుంచి ముమ్మిడివరప్పాడు మీదుగా వెళ్లే రోడ్డు మరమ్మత్తు పనులను సోమవారం ఆయన,



తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణతో కలిసి పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు మరమత్తుల పనులన్నీ పూర్తి చేసి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

# కోడిపందెం శిబిరంపై పోలీసులు దాడి

**అంబాజీపేట , డిసెంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని గంగలకుర్రు అగ్రహారం కౌశిక గట్టు వద్ద కోడిపందెల శిబిరంపై పోలీసులు దాడిచేశారు. ఎస్ఐ కె. చిరంజీవి ఆధ్వర్యంలో సిబ్బంది దాడిచేసి చాట్ల వీరాంజనేయులు, ఈతకోట ధనప్రసాద్, మట్టపర్తి ప్రసాద్ లను అదుపు లోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు కోళ్లు, రెండు కత్తులు, రూ. 2,140 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అక్కడ నుంచి బండారు సూరిబాబు తప్పించుకున్నాడని, నలుగురిపై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పల్లెకు ఆన్‌లైన్ అంగడి అందుబాటులో..

ఫ్లిప్‌కార్ట్, బ్లింకిట్, జెప్టో.. నగరవాసి నేస్తాలు. పల్లె ప్రజలకు మాత్రం ఇవి అర్థం కాని పదాలు. పట్నంలో బతికేవారికే సౌలత్‌లు! పల్లెకు పోతే.. ఈకామర్స్ జాడ వెతికినా దొరకదు. వారికేం కావాలన్నా బజారులో ఉండే పచారీ కొట్టుకు దారితీయాల్సిందే! ఈ పరిస్థితిని సమూలంగా మార్చేయాలని సంకల్పించింది సూర్యదేవర నాగశృతి. మెట్రో నగరాలకే పరిమితమైన ఈకామర్స్ వేదికను పల్లెసీమకూ పరిచయం చేయాలనుకుంది. కోరుకున్న వెచ్చాలన్నీ క్షణాల్లో ఇచ్చేలా'డొసైల్ కార్ట్' పేరుతో ఆన్‌లైన్ అంగడిని అందుబాటులోకి తెచ్చింది. బడా వ్యాపార సంస్థలతో పోటీపడుతూ గ్రామాల్లో ఈకామర్స్ సేవలను అందిస్తున్న డొసైల్ కార్ట్ సహ వ్యవస్థాపకురాలు నాగశృతి స్టార్టప్ స్టోరీ ఆమె మాటల్లోనే..



మా ఆయనకు సిద్దిపేటతో ఆత్మీయ అనుబంధం ఉంది. ఏ కొత్త వ్యాపారమైనా అక్కడినుంచే మొదలుపెడతాం. ప్రస్తుతం ఆయన సిద్దిపేటలోనే చార్టెడ్ అకౌంటింగ్ సేవలను అందిస్తున్నారు. ఆర్యవైశ్య సామాజిక వర్గం కావడంతో అందరిలానే వ్యాపార రంగంలోకి అడుగుపెట్టినా.. కొంత వైవిధ్యంగా ఉండాలని ఆంత్రప్రెన్యూర్‌గా అవతారమెత్తాను. ఈకామర్స్ సేవలను మరింత సులభతరం చేయడం లక్ష్యంగా డొసైల్‌తో పనిచేస్తున్నా!

**వేలమందికి ఉపాధి దిశగా..** ప్రస్తుతం ఇన్వెంటరీ లేకుండా చాలా సంస్థలు డెలివరీ సేవలను అందిస్తున్నాయి. దీంతో మార్కెట్ ధరల కంటే ఎక్కువ ధరలకు వస్తువులు కొనుగోలు చేయాల్సి వస్తుంది. అందుకే నేరుగా కస్టమర్లకు అందించేలా ప్రొక్యూర్, మార్కెటింగ్, డెలివరీతో డొసైల్ కార్ట్ పనిచేస్తున్నది. బుక్ చేసుకున్న 10 నిమిషాల్లో వస్తువులను డెలివరీ చేసేలా స్టోర్లను నెలకొల్పుతున్నాం. రూ.500 విలువచేసే కొనుగోళ్లపై కనీసం రూ.5080 ఆదా చేసుకునేలా సరసమైన ధరలకు వస్తువులు విక్రయిస్తున్నాం. ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో 14 డొసైల్ స్టోర్లను అందుబాటులోకి తీసుకువచ్చాం. రానున్న ఏడాదిలో 300 దాకా నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నాం. ఒక్కోస్టోర్ ద్వారా కనీసం 60 మందికి ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. తద్వారా 18 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భావిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ కామర్స్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నాం. మహిళలకు వ్యాపార అవకాశాలు.. ప్రస్తుతం లక్షల్లో ఆర్థిక వనరులను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళా సంఘాలను ఈ కామర్స్ రంగంలోకి తీసుకువచ్చేలా ప్రత్యేకంగా దృష్టిపెట్టాం. ఇందుకోసం మొదటి దశలో టైర్2 నగరాల్లో ఉండే మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నాం. ఆయా సంఘాల్లో ఉండే మహిళల ఇంటి అవసరాలకు సరిపోను నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తూనే, సంఘం తరఫున ఆంత్రప్రెన్యూర్‌గా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నాం. ఫ్రాంచైజీ ద్వారా ఈ సేవలను విస్తరిస్తున్నాం. వరంగల్ జిల్లాలో చేపట్టిన పైలట్ ప్రాజెక్టుకు అనూహ్య స్పందన వస్తున్నది. గిరాకీని బట్టి ప్రోత్సాహకాలు, ఫిక్స్‌డ్ ఇన్‌కం వంటి సదుపాయాలూ కల్పిస్తున్నాం.అనూహ్య స్పందన గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్‌లో డొసైల్ కార్ట్ యాప్ అందుబాటులో ఉంది. మొబైల్ అప్లికేషన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అతి తక్కువ సమయంలోనే 40వేలకుపైగా యూజర్లను పొందాం. ఇందులో 6070 శాతం వరకు లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రస్తుతం మా టర్నోవర్ రూ.4.5 కోట్లకు చేరింది. ఏడాది నాటికి రూ.45 కోట్లు అందుకోవాలనే లక్ష్యంతో ఉన్నాం. ఇప్పటికే బడా ఉత్పత్తిదారులు కూడా డొసైల్‌తో తమ ఉత్పత్తులను విక్రయించేందుకు ఆసక్తి చూపుతు న్నారు. ఏడాదిలోపు పూర్తిస్థాయిలో స్టోర్లను తీసుకు వచ్చి ఎఫ్ఎంసీజీ (ఫాస్ట్ మూవింగ్ కన్స్యూ మర్ గూడ్స్)లో నవ శకానికి నాంది పలుకుతాం.

## తిరుప్పావై

## 9వ పాశురము



తూమణిమాడత్తుశుత్తుమ్
విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్
కణ్ వళరుమ్ మామాన్‌మగళే!
మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్,
మామీర్! అవళై యెళుప్పీరో,
ఉన్మగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో,
ఆనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్
ఎన్ఱెన్ఱు
నామమ్ పులవుమ్ నవిన్ఱేలో
ఎమ్బావాయ్.

భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామకూతురైన ఓ గోపిక, ఆ గదితలుపులు మణులతో నిర్మించబడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్ళెము తీయమని కోరుతున్నారు.ఆమెతల్లిని "నీకూతురు మూగదా? చెవిటిదా? రోగిష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా?ఖిఖి అడుగుతున్నారు.మహామాయావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠ వాసా, ఖిమాధవాఖి అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు.

ఫలం: 'భక్తి కలుగుతుంది.'

# పని వేళల్లో ఇలా..

**వెన్నునొప్పి:** గంటల తరబడి పనిలో వెన్నెముక సమస్యలు సర్వసాధారణం. క్రమంగా ఇది స్పాండిలైటిస్‌కు దారి తీసే ప్రమాదం ఉంది.

**పరిష్కారం :** సరైన కుర్చీలో కూర్చుంటే వెన్నెముక సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. నడుము కటిభాగంలో సపోర్ట్ ఉండాలి. కంప్యూటర్‌పై పనిచేసే వాళ్ల టేబుల్, కుర్చీ ఎత్తులు నిర్ణీత కొలతల్లో ఉండేలా చూసుకోవాలి. పని మధ్యలో పది నిమిషాలైనా విరామం తీసుకుని, నాలుగు అడుగులు వేస్తుండాలి.



కంటి సమస్యలు: కంప్యూటర్‌పై గంటలకొద్దీ పని చేయడం వల్ల కండ్లు పొడిబారు తుంటాయి. కండ్లపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది కంటి సమస్యలకు దారితీస్తుంది.

పరిష్కారం : కంప్యూటర్‌పై సరైన వెలుతురు పడేలా చూసుకోవాలి. మానిటర్ వెలుగు నిర్దిష్టంగా ఉండేలా సెట్ చేసుకోవాలి.

**తలనొప్పి:** ఉద్యోగులు ఎక్కువగా ఎదుర్కొనే సమస్య తలనొప్పి. పనిలో ఒత్తిడి, కూర్చునే విధానం, నీరు సరిగ్గా తాగకపోవడం ఇవన్నీ తలనొప్పికి కారణాలు.

పరిష్కారం: పనిలో ప్రతీ రెండు గంటలకు ఒక పది నిమిషాలు విరామం తీసు కోవాలి. క్రమం తప్పకుండా నీళ్ల తాగాలి. వేళకు ఆహారం తీసుకోవాలి.

# అందానికి మెరుగులు

**అందానికి మెరుగులు అందాన్ని అందరూ కోరుకుంటారు.** అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. అందాన్ని అందరూ కోరుకుంటారు. అందుకోసం భారీగా ఖర్చు చేసేస్తుంటారు కూడా! అయితే, చిన్నచిన్న పొరపాట్ల వల్ల ఆ ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. అలా కాకుండా ఉండాలంటే.. ఇలా చేయండి. సన్‌స్క్రీన్ లోషన్స్ బయటికి వెళ్లినప్పుడే రాసుకోవాలని చాలామంది అనుకుంటారు. కానీ, ఇంటిలోపల కూడా యూవీ కిరణాల ప్రభావం ఉంటుంది. అందువల్ల ఇంట్లో ఉన్నప్పుడు కూడా సన్‌స్క్రీన్ లోషన్స్ వాడటం మంచిది. అలాగే.. మేకప్ బ్రష్‌లను రెగ్యులర్‌గా శుభ్రం చేస్తుండాలి. లేకుంటే, అందులో బ్యాక్టీరియా చేరి, చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇక మరికొందరైతే రాత్రిపూట మేకప్ తీయకుండానే



పడుకుంటారు. ఇలా చేయడం వల్ల చర్మరంధ్రాలు మూసుకు పోయి.. మొటిమలు, డల్ స్కిన్‌కు దారితీస్తుంది. అందుకని పడుకునే ముందు మేకప్ తీయడం ఉత్తమం. ముఖాన్ని ఎక్కువసార్లు కడగడం కూడా ఇబ్బంది తెచ్చిపెడుతుంది. చర్మంలోని సహజసిద్ధమైన నూనెలను కోల్పోవాల్సి వస్తుంది. దీనివల్ల చర్మం పొడిబారుతుంది. అందువల్ల రోజుకు రెండుసార్లు మాత్రమే ముఖాన్ని కడుక్కోవడం అలవాటు చేసుకోండి. మరో విషయం.. ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిన బ్యూటీ ప్రొడక్ట్స్ వల్ల ఎలాంటి ఉపయోగం లేకపోగా.. చర్మానికి హాని కలుగుతుంది కూడా! అందుకే, వాటిని వాడటం ఏమంత మంచిది కాదు.



ఒత్తిడితో సతమతమైనా, శరీరంలో హార్మోన్ల అసమతుల్యత తర్వాత తలెత్తినా, డెలివరీ.. వివిధ సందర్భాల్లో పొట్ట పెరగడం మనకు తెలిసిందే! పొట్ట చుట్టూ

# ఏ పొట్టను ఎలా తగ్గించుకోవాలి?

ఉండే అవయవాల్లో కొవ్వు పేరుకుపోవడానికి కారణమంటున్నారు నిపుణులు. నిజానికి ఇలా పెరిగిన పొట్టంటే ఎవరికీ నచ్చదు.. వెంటనే దీన్ని తగ్గించుకొని తిరిగి నాజూకైన నడుమును సొంతం చేసుకోవాలని ఆరాటపడుతుంటారు. అయితే ఒకరకంగా ఈ ఆలోచన మంచిదే అంటున్నారు నిపుణులు. పొట్ట చుట్టూ పేరుకుపోయిన చెడు కొవ్వు ఎప్పటికైనా ఆరోగ్యానికి హానికరమే అంటున్నారు నిపుణులు. అందుకే దీన్ని ఎంత త్వరగా తగ్గించుకుంటే అంత మంచిదంటున్నారు. అంతేకాదు.. ఏ పొట్టను ఎలా తగ్గించుకోవాలో వివరిస్తూ కొన్ని చిట్కాలు కూడా సూచిస్తున్నారు.

**ప్రసవానంతర పొట్టా?!** డెలివరీ అయ్యాక కూడా పొట్ట ఎత్తుగా కనిపించడం సహజమే! అయినా దీన్ని అంగీకరించడానికి చాలామంది మహిళలు ఇష్టపడరు. ఈ వెనువెంటనే పొట్ట తగ్గించుకొని తిరిగి నాజూగ్గా మారాలని ఆరాటపడుతుంటారు. ఒత్తిడికి గురవుతారు. దీనివల్ల ఆరోగ్యానికి నష్టం తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే ఒత్తిడికి లోనవకుండా, చక్కటి జీవనశైలిని పాటిస్తే కొన్ని రోజుల్లోనే మార్పు గమనించవచ్చు.

ఈ విధంగా ప్రసవం అయ్యాక ఆరు నుంచి ఎనిమిది వారాల తర్వాత గైనకాలజిస్ట్ సలహా మేరకు "చిన్న చిన్న వ్యాయామాలు ప్రారంభించవచ్చు. ఈ నడక, పాపాయిని ఎత్తుకొని కాసేపు అటూ ఇటూ నడవడం, యోగా, ధ్యానం.. ఇలా కుట్లపై ఒత్తిడి పడని వ్యాయామాలు చేయొచ్చు. ఇక ఆహారం విషయానికొస్తే.. నట్స్, డ్రైఫ్రూట్స్, ఆలివ్ నూనె, అవకాడో.. వంటి మంచి కొవ్వుల్ని నిపుణుల సలహాతో పోస్ట్ పార్టమ్ స్లిమ్మింగ్ బెల్ట్, చీర చుట్టుకోవడం.. స్థిర ప్రయత్నించచ్చు.

**కూర్చొని తింటే లావైపోరూ!** కొంతమందికి శరీరం పైభాగం స్లిమ్గా.. పొట్ట దగ్గరకొచ్చేసరికి కాస్త లావుగా కనిపిస్తుంది. మొదటిది ఎక్కువ సేపు కూర్చొని పనిచేయడం, శారీరక శ్రమ లేకపోవడం, జంక్‌ఫుడ్ ప్రాసెస్డ్ ఫుడ్‌కు అలవాటు పడడం.. వంటి వాటి వల్ల పొట్ట చుట్టూ కొవ్వులు పేరుకుపోతాయి.

ఇక రెండోది జీర్ణ సంబంధిత సమస్యలు, గ్యాస్ట్రిక్ సమస్యల వల్ల ఎప్పుడు చూసినా పొట్ట ఉబ్బరంగా కనిపిస్తుంటుంది. మరి, ఇలాంటి పొట్టను తగ్గించుకోవాలంటే పీచు అధికంగా ఉండే బీన్స్, బ్రకలీ, బెర్రీ పండ్లు, అవకాడో, యాపిల్, తృణధాన్యాలు, డ్రైఫ్రూట్స్,, దేశాలు ఎక్కువగా తీసుకోవాలి. ఇందులోని ఫైబర్.. తీసుకున్న ఆహారం సులభంగా జీర్ణ మయ్యేలా చేస్తుంది.



ఇక నీళ్లు ఎక్కువగా తాగడం, నీటి శాతం అధికంగా ఉండే పండ్లు, కాయగూరలు తీసుకున్నా ఫలితం ఉంటుంది. వీటితో పాటు పొట్టపై ఒత్తిడి పడే కోర్ వ్యాయామాలు, బరువులెత్తడం, మెట్లెక్కడం.. స్థిర సాధన చేయచ్చు. అక్కడ పొట్ట చుట్టూ పేరుకున్న కొవ్వు కరగడంతో పాటు అక్కడి కండరాలు కూడా దృఢమవుతాయి.

**ఒత్తిడి వల్ల..**మన ఆహారపుటలవాట్లు, జీవనశైలి మార్పులు శరీరంలో హార్మోన్లపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. అలాగే మనసులో కలిగే ఆందోళనలుఒత్తిడి వల్ల.. ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయులు కూడా పెరుగుతాయి. పొట్ట ఎత్తుగా కనిపించడానికి ఇది కూడా కారణమే అంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్య నుంచి విముక్తి పొందాలంటే ఒత్తిడి తగ్గించుకోవడంతో పాటు జీవనశైలిలో మార్పులు అవసరం అంటున్నారు.


**యోగా, ధ్యానం..** స్థిరంగా సహకరిస్తాయి. ఇవి సాధన చేయడం వల్ల రాత్రిళ్లు నిద్ర కూడా చక్కగా పడుతుంది.. ఫలితంగా శరీరం పునరుత్తేజితం అవుతుంది. అలాగే అనారోగ్యకరమైన కొవ్వులు నిండి ఉండే జంక్ ఫుడ్ ప్రాసెస్ట్ ఫుడ్, నూనె సంబంధిత పదార్థాలను దూరం పెట్టండి. ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్న చేపలు, నట్స్, డ్రైఫ్రూట్స్, అలాగే వీటిని తీసుకోవాలి. ఇక వీటితో బరువు ఎక్కువగా ఉన్నవారు, స్థూలకాయుల్లో కూడా పొట్ట లవిఇఉగానేఉంటుంది.కాబట్టి పొట్ట పెరిగిపోవడానికి కారణమేదైనా సరే. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు పాటించడం, తీసుకునే ఆహారంలో చక్కెర తగ్గించడం, వ్యాయామాలు చేయడం. వంటివి రోజువారీ అలవాట్లుగా మార్చుకుంటే సమస్య నుంచి త్వరగా విముక్తి పొందచ్చు. ఆరోగ్యంగానూ ఉండచ్చు.

# గంగానది ప్రక్షాళన కోసం ..

**అమ్మాయిలు అనుకుంటే చేయలేనిది ఏమీ లేదు.** ఇదే చెప్పాలనుకుంది బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్). అందుకే, తాజాగా ఓ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. పవిత్రమైన గంగానది పరిశుభ్రత, పరిరక్షణ కోసం దేశంలోనే మొట్టమొదటిసారి 20 మందితో కూడిన ఆల్ విమెన్ ర్యాఫ్టింగ్ బృందాన్ని ఏర్పాటు చేసింది. నవంబర్2న ఉత్తరాఖండ్లోని దేవప్రయాగ నుంచి గంగానది ప్రక్షాళన కోసం ప్రారంభమైన ఈ బృందం పశ్చిమ్ బంగలోని గంగా సాగర్ వరకూ 2500 కి.మీ మేర చిన్నపాటి తెప్ప మీద నదిలో ప్రయాణం చేసింది. . శారీరక, మానసిక దృఢత్వం అవసరం. అందుకే, ఆరువారాలపాటు ర్యాఫ్టింగ్‌లో అధికారులు, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ్ బంగ మీదుగా 53 రోజులపాటు ప్రయాణించారు ఈ టీం. నదీ తీర ప్రాంతాల గ్రామా లు, పట్టణా ల్లోకి వెళ్లి పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించడం, గంగా హారతి నిర్వహించడం, మహిళా సాధికారత వంటి వాటిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడతారు. ప్రజలను నేరుగా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా నది శుభ్రతకు కట్టుబడి ఉండేలా చేయడం వారి లక్ష్యం. బీఎస్ఎఫ్, నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగ (ఎన్ఎమ్సీజీ) ఉమ్మడిగా చేపట్టిన కార్యక్రమమిది. డిసెంబరు 24న పూర్తికాబోయే ఈ క్యాంపెయిన్‌కు ప్రయా మీనా నాయకత్వం వహిస్తున్నారు. గంగానది మన జీవనరేఖ. ఆధ్యాత్మిక కేంద్రం. దీని పరిరక్షణ మన తక్షణ కర్తవ్యం. ఆ బృహత్తర బాధ్యతను ఈ అమ్మాయిలకు అప్పగించారు అధికారులు. మరి వీరి సంకల్పంతో విజయవంతం చేసింది.



# రంగ వల్లి



16 చుక్కలు, 6 వరుసలు, ఇటు అటు వదిలి 6 వరకు



- వీణ పుల్లమరాజు
సీతారాంబాగ్

## ముగ్గులకు ఆహ్వానం



మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్,
డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
e mail: cheli@vaartha.com

# చిట్టి ఆవాలు గట్టి ప్రయోజనాలు!

పోపుల డబ్బాలోని చిట్టిచిట్టి ఆవాలు.. మన ఆరో గ్యాన్ని కాపాడటంలో గట్టిగానే పని చేస్తాయి. వంటలకు రుచితోపాటు కమ్మని వాసనతోపాటు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తాయి. అనేక పోషక విలువలతో పాటు ఎన్నో ఔషధ గుణాలు కూడా కలిగిన ఆవాలు.. ఆయుర్వేదంలోనూ ఉపయోగపడు తాయి.ఆవాలలో మెగ్నీషియం, కాల్షియం, మాంగనీస్, జింక్, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్లు, పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. డైటరీ కొవ్వులు, కార్బొహైడ్రేట్లు, బీటా కెరోటిన్, పొటాషియం, సోడియంతోపాటు అన్ని రకాల విటమిన్లు అధిక మోతాదులో లభిస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి.ఆవాలు జీర్ణశక్తిని వృద్ధి చేస్తాయి. మలబద్ధకాన్ని నివారిస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంటాయి. ఆవాలలో ఉండే ఘాటైన నూనెలు.. రక్తప్రసరణ ను వేగవంతం చేస్తాయి. క్యాన్సర్‌కు వ్యతి రేకంగా పోరాడుతాయి. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం వేధిస్తుంటే.. మరుగుతున్న నీళ్లలో చిటికెడు ఆవపొడి, తేనె వేసి తాగితే, ఉపశమనం లభిస్తుంది. మైగ్రేన్‌ను మటాష్ చేసే శక్తి.. చిట్టి ఆవాల సొంతం. ఆవాలను మెత్తగా నూరి.. తలనొప్పి వస్తున్న వైపు లేపనంగారాస్తే మైగ్రేన్ తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను బయటికి పంపే గుణం ఆవాలకు ఉన్నది. వాంతులు, నీళ్ల విరేచనాలతో బాధపడేవారు.. ఆవాల పొడిని కడుపు భాగంలో రాసుకుంటే ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులకూ ఆవాలు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఆవాల ముద్దను, కర్పూరంతో కలిపి కీళ్లపై రాసుకుంటే.. నొప్పులు తగ్గుముఖం పడుతాయి.



# స్వీట్ పొటాటో ఫ్రైస్..



**కావలసిన పదార్థాలు**
కంద గడ్డలు: రెండు (పెద్దవి), కారం: అర టీస్పూన్, మిరియాల పొడి: పావు టీస్పూన్,ఉప్పు: తగినంత,నూనె: ఒక టీస్పూన్, ఆరిగానో: అర టీస్పూన్,చాట్ మసాలా: అర టీస్పూన్, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం:** కందగడ్డలను బాగా కడిగి, తొక్కతీసి నిలువు ముక్కలుగా కోసి పది నిమిషాలు నీళ్లలో నాన బెట్టాలి. ఒక గిన్నెలో నానిన కందగడ్డ ముక్కలు, కారం, మిరియాల పొడి, ఉప్పు, ఆరిగానో, నూనె వేసి బాగా కలిపి పది నిమిషాలపాటు పక్కనపెట్టాలి. వీటిని ట్రేలో విడివిడిగా పేర్చి ఓవెన్‌లో కానీ, ఎయిర్ ఫ్రైయర్‌లో కానీ ఫ్రై చేసి.. పైనుంచి చాట్ మసాలా, కొత్తిమీర తురుము చల్లితే స్వీట్ పొటాటో ఫ్రైస్ సిద్ధం. టమాటా సాస్‌తో బాగుంటాయి.

# ఆడియన్స్ ఎంజాయ్ చేసే మూవీ 'డ్రింకర్ సాయి'

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈచిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ


నిర్మాత బసవరాజు లహరిధర్

నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇంటర్వ్యూలో డ్రింకర్ సాయి సినిమా హైలైట్స్ నిర్మాత బసవరాజు లహరిధర్ తెలిపారు. సినిమాఇండస్ట్రీ మేము గతంలో ఎప్పుడూ వర్క్ చేయలేదు. మా నాన్న బసవరాజు శ్రీనివాస్ పీఆర్ పీ పార్టీలో కీలకంగా ఉండేవారు. అప్పటినుంచి చిరంజీవితో నాన్నకు పరిచయం ఉంది. డ్రింకర్ సాయి సినిమా సన్నాహాల్లో ఉన్నప్పుడు చిరంజీవికి కథ గురించి చెప్పాం. ఆయన కథ గురించి తెలుసుకుని ఒకే ప్రొసీడ్ అన్నారు. అలా మెగాస్టార్ చిరంజీవి ప్రోత్సాహంతో డ్రింకర్ సాయి సినిమా ప్రారంభించాం. మా చిత్రంలోని సాంగ్స్‌ను ఆయనకు చూపిస్తే బాగున్నాయంటూ అప్రిషియేట్ చేశారు. 2019లోనే ఈ మూవీ పనులు మొదలుపెట్టాం. కోవిడ్ వల్ల షూటింగ్‌కు బ్రేక్ పడింది. గతేడాది షూటింగ్ బిగిన్ చేశాం. మొదట్లో అనుకున్న కథకు కొన్ని మార్పులు చేసి దర్శకుడు కిరణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కిరణ్‌కి మారుతి దగ్గర వర్క్ చేశారు. ఆయన రైటింగ్ సైడ్ ఉండేవారు. ఈ చిత్రంతో దర్శకుడిగా మారుతున్నారు. ఈ సినిమాను ఎంతో డెడికేటెడ్‌గా రూపొందించారు కిరణ్. కథ అనుకున్నప్పుడు హీరోగా ధర్మ బాగుంటాడు అనిపించింది. డ్రింకర్ సాయి క్యారెక్టర్‌కు యాప్ట్ అయ్యాడు ధర్మ. ఆయన సత్యానంద్ దగ్గర ట్రైనింగ్ తీసుకున్నాడు. ఈ క్యారెక్టర్ బాగా పర్ ఫార్మ్ చేశాడు. హీరోయిన్ ఐశ్వర్య శర్మది జమ్మూ. ఆమె ఆడిషన్ చూసి తీసుకున్నాం. బాగీ క్యారెక్టర్‌లో ఐశ్వర్య ఆకట్టుకునేలా నటించింది. రిలీజ్‌కు మంచి డేట్ దొరికిందనే భావిస్తున్నాం. ఈ 27న ఎక్కువ సినిమాలు రావడం లేదు. ఏపీలో డిస్ట్రిబ్యూటర్స్‌కు ఇచ్చాం. నైజాంలో ఓన్ రిలీజ్ చేస్తున్నాం. థియేటర్స్ కూడా బాగానే లభిస్తున్నాయి. సెన్సార్ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. సినిమాఫస్టాఫ్‌లోనే యూత్ ఫుల్ ఎలిమెంట్స్ ఉంటాయి. సెకండాఫ్ నుంచి ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా ఇంప్రెస్ అయ్యేలా స్టోరీ ఉంటుంది. ఆడియెన్స్‌ను థియేటర్స్‌కు అట్రాక్ట్ చేసేందుకే ప్రమోషనల్ కంటెంట్‌లో కొంత యూత్ ఫుల్ ఎలిమెంట్స్ రివీల్ చేశాం. ఈ లవ్ స్టోరీలో మంచి మెసేజ్ కూడా ఉంటుంది. సినిమా ప్రొడక్షన్ పరంగా గ్రాండ్‌గా ఉండాలనే ప్రయత్నించాం. చిన్న సినిమాను ఏదోలా రిలీజ్ చేయాలని అనుకోలేదు. శ్రీవసంత్ మ్యూజిక్‌కు మంచి పేరొస్తోంది. పాటలు హిట్ అయ్యాయి. హేషబ్ వహాబ్ లాంటి మ్యూజిక్ డైరెక్టర్ తో సాంగ్ పాడించాం. అందరు పెద్ద సింగర్స్‌తోనే సాంగ్స్ పాడించాం. అలాగే ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ సింగిల్ కార్డ్ రాశారు. మ్యూజిక్ మా మూవీకి మంచి ఆకర్షణ అవుతోంది. ప్రెజెంట్ ఇండస్ట్రీలో చిన్న చిత్రాలకు థియేట్రికల్, ఓటీటీ బిజినెస్ పరంగా డల్ గానే ఉంది.

# 'డాకు మహారాజ్' ప్రెస్‌మీట్

నందమూరి అభిమానులతో పాటు తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథనాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డాకు మహారాజ్ చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ప్రచార చిత్రాలతో ఆ అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలలో జోరుపెంచిన చిత్ర బృందం తాజాగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు బాబీ కొల్లి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, గత 2030 ఏళ్ళలో బాలకృష్ణని చూడనంత కొత్తగా డాకు మహారాజ్‌లో కనిపించబోతున్నారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది. బాలకృష్ణ కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రాలలో ఒకటిగా డాకు మహారాజ్ నిలుస్తుంది. జనవరి 12న ప్రపంచం వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయబోతున్నాం. ప్రచార కార్యక్రమాలను కూడా పెద్దఎత్తున నిర్వహించబోతున్నాం. ముఖ్యంగా మూడు భారీ వేడుకలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాము. జనవరి 2న



హైదరాబాద్‌లో ట్రైలర్ విడుదల వేడుక జరపాలి అనుకుంటున్నాం. జనవరి 4న యూఎస్‌లో ప్రీ రిలీజ్ వేడుక చేసి, ఒక పాట విడుదల చేయాలి అనుకుంటున్నాం. జనవరి 8న ఆంధ్రాలో ప్రీరిలీజ్ వేడుక ప్లాన్ చేస్తున్నాం అన్నారు. దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, పోస్ట్ ప్రొడక్షన్ చివరిదశలో ఉంది. వంశీ చెప్పినట్లు, సినిమా చాలా బాగా వచ్చింది. బాలకృష్ణ నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్నిఅంశాలు ఇందులో ఉంటాయి. అదే సమయంలో ఈసినిమా విజువల్‌గా ప్రేక్షకులకు గొప్ప అనుభూతినిస్తుంది. మీరు ఊహించిన దానికంటే బ్రహ్మాండమైన యాక్షన్ సన్నివేశాలు ఉంటాయి. అలాగే ఎంటర్టైన్మెంట్, ఎమోషన్స్ ఉంటాయి. దర్శకుడు ఏం చెప్తే అది నూటికి నూరు శాతం బాలకృష్ణ చేస్తారు. అలాంటి హీరోతో ఏదైనా కొత్తగాచేద్దామని చేసిన ప్రయత్నమే డాకుమహారాజ్. మాస్, క్లాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఈ సినిమా ఉంటుంది అన్నారు. డాకుమహారాజ్ చిత్రంలోప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు ప్రగ్యాజైస్వాల్, శ్రద్ధాశ్రీనాథ్, చాందిని చౌదరి తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. సంచలన స్వరకర్త తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# 'గరివిడి లక్ష్మి' బెస్ట్ టైటిల్

పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో తన పాత్రలకు డెప్త్‌నితెచ్చే హీరోయిన్ ఆనంది, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించే కొత్త,స్ఫూర్తిదాయకమైన చిత్రంలో మరొక ఇంపాక్ట్ ఫుల్ పాత్రను పోషించడానికి సిద్ధంగా వున్నారు. గరివిడి లక్ష్మి టైటిల్‌తో రూపొందనున్న పిఎంఎఫ్48 ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోనిలో గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్ భారీ సంఖ్యలో ప్రేక్షకులను అలరించింది. షూటింగ్ ప్రారంభానికి ముందే సినిమాను సెలబ్రేట్ చేయడం ద్వారా సినిమా ప్రమోషన్‌లలో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. ఈ సరికొత్త చొరవను వెటరన్ యాక్టర్ నరేష్, ఎమ్మెల్యే పార్థసారథి ప్రశంసించారు, ఇది ప్రాజెక్ట్‌పై నిర్మాతల విశ్వాసాన్ని హైలైట్ చేస్తుంది. ఈ చిత్రం ఉత్తర ఆంధ్రాకు చెందిన ఐకానిక్ బుర్ర కథా కళాకారిణి గరివిడి లక్ష్మి స్ఫూర్తిదాయకమైన కథను, మహిళల గుర్తింపు ఇతివృత్తాన్ని చిత్రీకరిస్తుంది.



ఎమ్మెల్యే పార్థసారథి ఫస్ట్ క్లాప్ కొట్టగా, ఎమ్మెల్సీ మధు, మల్లప్ప నయాకర్ కెమెరా స్విచాన్ చేయడంతో పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. స్క్రిప్ట్‌పై పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ఉన్న అపారమైన విశ్వాసం ఈవెంట్ గొప్పతనంలో స్పష్టంగా కనిపించింది, ఇది సినిమా విజయంపై వారి నమ్మకాన్ని చూపింది. జనవరి మూడో వారంలో ఆదోనిలో షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. ప్రముఖ నిర్మాత టిజి విశ్వప్రసాద్ కుమార్తె టిజి కృతి ప్రసాద్ గరివిడి లక్ష్మి సినిమాతో నిర్మాతగా పరిచయం అవుతున్నారు. జె.ఆదిత్య కెమెరామ్యాన్ కాగా,చరణ్అర్జున్ సంగీతం అందిస్తున్నారు. సినిమాకుసంబంధించిన ఇతర వివరాలు మేకర్స్ త్వరలో వివరిస్తారు.

# ఫిబ్రవరి 20న 'ఎర్రచీర-ది బిగినింగ్'

బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఎర్రచీర ది బిగినింగ్. ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. ఎర్రచీర ది బిగినింగ్ మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ నెల 27న ఎర్రచీర ది బిగినింగ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కావలసి ఉంది. అయితే తాజాగా ఈ సినిమా బిజినెస్ షో వేశారు మేకర్స్. బిజినెస్ షో చూసిన తర్వాత డిస్ట్రిబ్యూటర్లందరూ సినిమా అద్భుతంగా ఉందని సినిమా తీసుకునేందుకు ముందుకు వచ్చారు. అంతేకాక థియేటర్ రిలీజ్ ఇప్పుడు హడావుడిగా కాకుండా శివరాత్రి సీజన్‌లో చేస్తే బాగుంటుందని సూచనలు చేశారు. సినిమా కంటెంట్ కూడా డివోషనల్ టచ్ ఉన్న కంటెంట్ కావడంతో మేకర్స్ కూడా వారు చెప్పింది నిజమేనని భావించి సినిమా రిలీజ్ వాయిదా వేశారు. శివరాత్రి సందర్భంగా ఈ సినిమాని ఫిబ్రవరి 20వ



తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. 2025 ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుమన్ బాబు మాట్లాడుతూ, సినిమా చూసిన వారందరూ అద్భుతంగా ఉందని కొనియాడారని అన్నారు. సినిమా ఆలస్యం కావచ్చు కానీ కంటెంట్ మాత్రం కంటెంట్ ఖతర్నాక్‌గా ఉందని చూసినవారు వెల్లడించారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# 'మహిషా' ట్రైలర్ లాంచ్

పృథ్వి కెవి ప్రవీణ్ ఆంధ్వైష్ణవి, యాసికా హీరో హీరోయిన్స్‌గా ప్రవీణ్ కెవి దర్శకత్వంలో స్క్రీన్‌ప్లే పిక్చర్ పతాకం పైరామనారెడ్డి, మధుసూదన్ రావు, ఈశ్వర్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మహిషా చిత్రం ట్రైలర్ లాంచ్ ప్రసాద్ ల్యాబ్‌లో వైభవంగా జరిగింది. ఈ ట్రైలర్ లాంచ్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్‌మెన్, తెలంగాణ మిషన్ భగీరథ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్, రంగారెడ్డి బ్యాంక్ చైర్‌మెన్ భట్టు భద్రి నారాయణ, డాక్టర్ అనిల్ ఈ ముగ్గురి చేతుల మీదుగా ట్రైలర్ లాంచ్ జరిగింది ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు,హీరో మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చింది. ఈ ట్రైలర్



చూసిన తరువాత చాలా ఆనందం వేసింది కష్టపడి ఇష్టపడి తీసిన చిత్రం ఇది నటుడిగా, దర్శకుడిగా ఈ చిత్రం నాకు చాలా సంతృప్తి నిచ్చింది. నిర్మాత మధుసూదన్ రావు మాట్లాడుతూ,మన తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని, కొత్తవాళ్లను ప్రోత్సహించడంలో ఎప్పుడు ముందుంటారు. ఈ చిత్రంలో నడుడుగా,నిర్మాటగారెండు బాధ్యతలు నిర్వహించాను. తప్పకుండా ఈచిత్రంను ఆదరిస్తారని ఆశిస్తున్నాను. మీ బ్లేషింగ్ కావాలని కోరుకుంటున్నాను. మగపులి దర్శకుడు తెలుగు శీను మాట్లాడుతూ, ఈ సినిమా చాలా బాగా వచ్చింది.గోవాలో తీసిన సాంగ్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. అని అన్నారు. హిరోహిన్స్ వైష్ణవి, యాశికా మాట్లాడుతూ, ఈ చిత్రంలో పాటలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి.

# 'మ్యాక్స్' ట్రైలర్ విడుదల

కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ మ్యాక్స్. వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మీ శరత్ కుమార్, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన టాలీవుడ్ నటుడు సునీల్, అఖండ ఫేమ్ శరత్ లోహితస్య కీలక పాత్రల్లో నటించారు. వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కోలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 27న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. మా పొలిటికల్ కెరీర్‌కి ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్ అని వాయిస్ ఓవర్‌లో డైలాగ్ వస్తుండగా ట్రైలర్ మొదలైంది. అఖండతో పాటు తెలుగు సినిమాలు కొన్నిటిలో నటించిన శరత్ లోహితస్యను చూపించారు. ఆయన పొలిటికల్ లీడర్ క్యారెక్టర్ చేసినట్టు అర్థం అవుతోంది. ఆ తర్వాత సునీల్ క్యారెక్టర్ పరిచయం చేశారు. ఆయన బ్రూటల్ విలన్ రోల్ చేశారని అర్థం అవుతోంది. ఓ మనిషిని సునీల్ క్రూరంగా నరికినట్టు చూపించారు. ఆ తర్వాత తమ కూతురు మిస్సింగ్ అని ఓ తల్లి కన్నీరు పెట్టుకుంటుంది. బైకర్ గ్యాంగ్స్, విలన్స్, పోలీస్ ఒక టెన్షన్ వాతావరణం క్రియేట్ అయ్యింది. వరలక్ష్మి శరత్ కుమార్ పోలీస్ రోల్ చేశారు. చావు ఎదురొచ్చినా సరే మా అబ్బాయి ఒంటరిగా నిలబడి పోరాడతాడు అని హీరో మదర్ డైలాగ్ చెప్పిన తర్వాత కిచ్చా సుదీప్ ఎంట్రీ అదిరింది. ఆయన యాక్షన్ ప్యాక్డ్, పవర్ ఫుల్ రోల్ చేసినట్టు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. యాక్షన్ సీక్వెన్సుల్లో ఆయన హీరోయిజం సింప్లీ సూపర్బ్. ఈ ఒక్క రోజు రాత్రి స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడదాం, సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతి పకోడీ గాడు సమాజ సేవకుడే. మొత్తం క్లీన్ చేసి పారేద్దాంఖి డైలాగులు ట్రైలర్ స్టార్టింగులో కనిపించిన పొలిటికల్ లీడర్లను టార్గెట్ చేశాయని అర్థం అవుతుంది. మ్యాక్స్‌తో మాట్లాడేటప్పుడు మ్యాగ్జిమమ్ సైలెన్స్ ఉండాలిఖి అని ట్రైలర్ చివర్లో సుదీప్ చెప్పే డైలాగ్ ఫ్యాన్స్ అందరికీ సూపర్ కిక్ ఇస్తుంది. నటీనటులు: కిచ్చా సుదీప్, వరలక్ష్మి శరత్ కుమార్, సునీల్, సంయుక్త హోర్నడ్, సుకృతి వాగల్, అనిరుధ్ భట్, తదితరులు, టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: శేఖర్ చంద్ర, ఎడిటింగ్: ఎస్ఆర్ గణేష్ బాబు, డైలాగ్స్: ఆశ్లేషా, లిరిక్స్: గోసాల రాంబాబు మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, బ్యానర్స్ వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ నిర్మాత: కలైపులి ఎస్.థాను దర్శకత్వం: విజయ్ కార్తికేయ.






# 'శంబాల' ఫస్ట్ లుక్ రిలీజ్

వర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ ప్రస్తుతం డిఫరెంట్ కథా చిత్రాలను చేస్తున్నారు. ప్రస్తుతం మేకర్లు అంతా ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. ఆ నూతన ప్రపంచంలోకి ఆడియెన్స్‌ను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచం లోకి తీసుకెళ్లేలా శంబాల చిత్రాన్ని ఆది సాయి కుమార్ చేస్తున్నారు. 'ఏ' యాడ్ ఇన్ఫినిటిమ్ ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి ఖర్చులకు రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభం అయిన సంగతి తెలిసిందే.



ఆది సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా శంబాల ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆది పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నట్టుగా కనిపిస్తోంది. సైకిల్ మీద హీరో మంటల్లోంచి రావడం, ఆకాశం ఎరుపెక్కి కనిపించడం చూస్తుంటే, ఏదో భారీ యాక్షన్ ఎపి సోడ్స్ షూట్ చేసినట్టుగా అనిపిస్తుంది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. శంబాల చిత్రంలో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఆది సాయికుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటించనున్నారు. సూర్య 45వ చిత్రంలో భాగ మైన శ్వాసిక కీలక పాత్ర పోషిస్తుండగా, రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# ఈ నెల 27న 'వారధి'

మరో యూత్ ఫుల్ థ్రిల్లర్ థియేటర్లలోకి రాబోతుంది. అనిల్ అర్కా, విహారికా చౌదరి జంటగా రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై, పెయ్యాల భారతి, ఎం.డి. యూనస్ నిర్మాతలుగా, శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ ఖివారధిఖి. ఈ మూవీ ఈ నెల 27న థియేటర్‌లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తాజాగా ఈ మూవీ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ప్రీరిలీజ్ ఫంక్షన్ జరుపుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎర్రచీర మూవీ డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ, ఇది యూత్ ను ఆకట్టుకునే రొమాన్స్ థ్రిల్లర్ లా ఉంది. కాన్సెప్ట్ బాగుంది. హిట్ కొట్టాడం ఖాయంగా కనిపిస్తోంది. డైరెక్టర్‌కు, చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు అని చెప్పారు. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీకృష్ణ మాట్లాడుతూ, ఇది ఒక ఎమోషన్ డ్రామా. భార్య భర్త మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా భావోద్వేగంగా తతెరకెక్కించాము. కొత్త వాళ్ళతో చేసిన ఈ మూవీ చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. మన ఇంటి పక్కనే జరుగుతున్నట్టు అనిపిస్తుంది. చాలా నాచురల్‌గా ఉంటుంది. ఈ నెల 27న విడులవుతున్న ఈ సినిమా అందరు చూడండి. నేను అనుకున్న సబ్జెక్టుకు ప్రొడ్యూసర్ తో సహా ప్రతి ఒక్కరి సపోర్ట్ ఉంది. గుడ్ ఫీల్ మూవీ.



కథలో హీరోయిన్ రోల్ ఇంపార్టెంట్. చిత్ర యూనిట్ లో ప్రతి ఒక్కరు బాగా చేశారు. యూత్‌ను ఎట్రాక్ట్ చేసే లవ్, రొమాన్స్ కలిసిన థ్రిల్లర్ కావడంతో అందరికి నచ్చుతుంది. ప్రేక్షకులందరికీ నచ్చే కథను మేం అందించామనే నమ్మకం ఉంది అని తెలిపారు. హీరోయిన్ విహారికా చౌదరి మాట్లాడుతూ, డైరెక్టర్ ప్రతి ఒక్కరి నుంచి ఫర్ఫెక్ట్ టాలెంట్ తీసుకున్నారు. ప్రొడ్యూసర్స్ సపోర్ట్ ఎంతో ఉంది. చిత్ర యూనిట్‌లో అందరి సహకారం వల్లే నేను ఈ సినిమా ఎంతో హ్యాపీగా చేయగలిగాను అని అన్నారు. హీరో అనిల్ అర్కా మాట్లాడుతూ, వారధి మూవీలో నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్,. ప్రొడ్యూసర్ అందరికి రుణ పడి ఉన్నాను. ప్రతి ఒక్కరు చాలా సపోర్ట్ ఇచ్చారు. భార్యభర్తల మధ్య బంధాన్ని చాలా ఎమోషన్‌గా, ఎట్రాక్టుగా ఉండబోతుంది. సినిమాని ప్రతి ఒక్కరు ఆదరించాలి అని కోరారు. వారధిలో ప్రేమ, భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను కలిపి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేశారు. చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సమర్పణ: విబ్జోర్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్: రాధాకృష్ణ ఆర్ట్స్ చిత్ర శీర్షిక: వారధి నటీనటులు: హీరో: అనిల్ అర్కా, హీరోయిన్: విహారికా చౌదరి, ప్రతినాయక పాత్ర: ప్రశాంత్ మడుగుల, ప్రధాన పాత్ర: రిధి సాంకేతిక బృందం: కథ, దర్శకత్వం: శ్రీ కృష్ణ, నిర్మాతలు: పెయ్యాల భారతి, మణికలా రాధ, ఎం.డి. యూనస్.

# ఆరు నెలల్లో ఎల్బీనగర్ టిమ్స్ ఆస్పత్రి అందుబాటులోకి

## పేదలకు ఉచిత వైద్యం అందించాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం

### రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), డిసెంబరు 23, ప్రభాతవార్త:** నిరుపేదలకు ఉచిత వైద్యం అందించి వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆరు నెలల్లో ఆసుపత్రి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురిలో నిర్మాణం అవుతున్న టిమ్స్ హాస్పిటల్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం పరిశీలించారు. టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ స్థితిగతులను పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నలుమూలల నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలు చెల్లించలేక అనేకమంది నిరుపేదలు వైద్యానికి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక పైసా ఖర్చు కాకుండా నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజ శేఖర్‌రెడ్డి ఉన్నప్పుడే ఉచితవైద్యం అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టామన్నారు. జూన్, జులైలోనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం కోసం వెయ్యి పడకలతో జీ13గా మొత్తం 14 ఫ్లోర్లలో ఎల్.బీ.నగర్ టిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.

రూ.900 కోట్ల నిధులతో నిర్మిస్తున్న హాస్పిటల్ నిర్మాణ పనులు చేస్తున్న ఎల్అండ్‌టి కంపెనీ, నిర్మాణ డిజైన్ రూపొందించిన ప్రముఖ ఆర్చిటెక్ట్ కంపెనీ ఆస్కార్, పొన్ని ఆర్కి టెక్ట్స్ పనుల నాణ్యతను పరిశీలనకు థర్డ్ పార్టీ క్వాలిటీ కంపెనీ, బ్యూరో వెరిటాస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. పనులు వేగవంతం చేసేవిధంగా నిరంతరం పర్యవేక్షణ జరుపుతామన్నారు. ఆరోగ్యశ్రీ రూ.5లక్షలు ఉంటే రూ.10లక్షలు వరకు పెంచి పేదలకు వైద్యం అందుబాటులోకి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఎల్ఓసిలను ఇవ్వడం ఆపేశారని, మెడికల్ రియంబర్స్మెంట్ కూడా ఆరు నెలల తర్వాతనే చెక్కులు ఇచ్చేవారని విమర్శించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్స్‌గా నిర్మాణం చేయడానికి కేంద్రం ద్వారా నిధులు మంజూరు చేయించామన్నారు. భారతదేశంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు తెలుగు రాష్ట్రాలలో జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నుండి హయత్‌నగర్ వరకు మెట్రో పనులు కూడా తొందర్లో జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి


సోమవారం హైదరాబాద్‌లోని పివి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు

# నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పివి

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 23,ప్రభాతవార్త:**నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, బహుభాషా కోవిదుడు జ్ఞాన సంపదకు నిదర్శనం పివి నరసింహారావు అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.అన్నారు.సోమవారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్ పీ.వీ.జ్ఞానభూమి పీ.వీ.మార్గ్‌లో మాజీ ప్రధాని, భారతరత్న పీ.వీ.నర్సింహారావు 20వ వర్థంతి సందర్భంగా పీ.వీ.ఘాట్ వద్ద ప్రభుత్వ సలహాదారు కే.కేశవ రావుతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పీ.వీ.కుటుంబసభ్యులతో కలిసి పివి నరసింహారావు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పీ.వీ.నర్సింహారావు ఘాట్ ప్రాంగణంలో ఐ క్యాంప్‌ను ప్రారంభించి కళ్లద్దాలు పంపిణీచేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్‌కు సంబంధించిన బిడ్డ పీ.వీ. అని ఆయన అత్యున్నత స్థానానికి ఎదగడం అందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్,ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు,రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వేణుగోపాలచారి,పీసీసీ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్,ఎమ్మెల్సీ సురభివాణీదేవి, పీ.వీ.ప్రభాకరరావు తదితరులు నివాళులు అర్పించారు.

**దేశ ఆర్థిక ప్రగతికి నాంది పలికిన పివి: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు ఆర్థిక విప్లవాన్ని సృష్టించి దేశ ఆర్థిక ప్రగతికి నాంది పలికారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముందుగా పివికి నివాళులు అర్పించారు. అనంతరం సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పివికి ఘన నివాళులు అర్పించిన అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** భారతదేశ పూర్వ ప్రధాని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పివీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా అసెంబ్లీ మెంబర్స్ లాంజ్ లోని ఆయన చిత్ర పటానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, ప్రొఫెసర్ కోదండరామ్, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహాచార్యులు, అధికారులు కూడా నివాళులు అర్పించారు.



# అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తి అరెస్టు

**3 ఎర్రచందనం దుంగలు స్వాధీనం**

**నిషేధిత అటవీ ప్రాంతంలో ఎర్రదుంగలు సేకరించిన నిందితుడు**

**తిరుపతి కార్పొరేషన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా బాలపల్లి అటవీ ప్రాంతంలో మూడు ఎర్రచందనం దుంగలు కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని నుంచి 3 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీపీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీలు జి. బాలిరెడ్డి, వీ. శ్రీనివాసులు రెడ్డి, ఎండీ షరీఫ్‌ల మార్గ నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కే.అల్లిబాషా ఆదివారం సాయంత్రం బాలపల్లి అటవీ ప్రాంతంలోని గుంజనా సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారు. గంగరాజుపల్లి సమీపంలోని సున్నపురాళ్ల కోన వద్దకు చేరుకోగా, ఒక వ్యక్త తచ్చాడుతూ కనిపించాడు. అతనిని చుట్టుముట్టి విచారించగా, అతని వద్ద మూడు ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన ఆ వ్యక్తిని అరెస్టు చేసి, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. టాస్క్ ఫోర్సు పోలీసు హెచ్ సి సుబ్రమణ్య రాజు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.



# యువతను వ్యవసాయంవైపు ఆకర్షించడంపై దృష్టి పెట్టాలి

### ఎపి మాజీమంత్రి ఎన్ రఘువీరారెడ్డి

### వర్సిటీ వజ్రోత్సవాల ధన్యవాద సమావేశం

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 23,ప్రభాతవార్త :** విద్యావంతులైన యువతను వ్యవసాయం వైపు ఆకర్షించడం పై నేడు మనందరం దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి డాక్టర్ ఎన్ రఘువీరా రెడ్డి సూచించారు. లేకపోతే భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కొంటా యన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉండకపోవడం వల్లనే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారని.. ఆసంక్షోభ నివారణకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిష్కారాలు సూచించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు నిర్వహించిన వజ్రోత్సవ ఉత్సవాల ధన్యవాదాల సమావేశం సోమవారం సాయంత్రం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రఘువీరారెడ్డి హాజరై ప్రసంగించారు.

50 ఏళ్ల క్రితం తాను ఇదే విశ్వవిద్యాలయంలో బిఎస్‌సిలో చేరుదామనుకున్నప్పటికీ ఇంటర్ మార్కులు తక్కువ రావడం వల్ల చదవలేకపోయానని కానీ తర్వాత సుమారు 11 సంవత్సరాలు పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ మంత్రిగా రైతాంగానికి సేవలు అందించే అవకాశం చిక్కిందన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తీసుకువచ్చామన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రథమస్థానంలోకి తీసుకురావాలని సూచించారు.

# దేశ ప్రగతికి విద్యార్థులు వినూత్నంగా యోచించాలి

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎబివిపిలో పని చేసిన వారు ఎంత ఎత్తుకు ఎదిగిన జాతీయ భావాలను మాత్రమే కలిగి ఉంటారని..దేశ నిర్మాణంలో విద్యార్థులు, యువత ముందుండాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నఎబివిపి రాష్ట్ర 43వ మహాసభలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.దేశ ప్రగతి కోసం విద్యార్థులు సరికొత్త ఆలోచనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి భరతమాత సేవలో తరలించాలని..దేశాన్ని విశ్వగురువు చేయాలన్న వివేకానందుని లక్ష్యం వైపు పయణించాలన్నారు.


ఎబివిపి మహాసభలలో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

విద్యార్థి శక్తి జాతీయ శక్తి జాతీయ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమైందన్నారు. కలలు కనడంతోనే సరిపెట్టుకోకుండా దాన్ని సాధించడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

అఖిల భారత సంఘటన కార్యదర్శి అశీష్ చౌహాన్ మాట్లాడుతూ ఎబివిపి ప్రస్థానం అన్నింటికన్నా భిన్నమైందని ఎబివిపి సామాజిక సమస్యలపై కూడా పోరాటం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరి నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఎబివిపి రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి మాట్లాడుతూ ఎబివిపి 75 యేండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని 55 లక్షల మందితో అతిపెద్ద విద్యార్థి సంఘంగా విస్తరించిందన్నారు. ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు, సామాజిక సమరసత వేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్, ఎబివిపి జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పివికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** దేశ మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహానేత చిత్రపటానికి సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పుష్పాంజలి ఘటించారు. సిఎంతోపాటు నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి ఇతర నేతలు ఉన్నారు.

# ఎస్‌హెచ్‌జిలకు 231 ఎకరాల్లో సోలార్ పవర్‌ప్లాంట్లు

### 150 ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటు

### ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**రాష్ట్రంలో స్వయం సహాయక బృందాల మహిళలచే మొదటి విడతలో దాదాపు 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి సత్వర చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పలు పథకాలను సోమవారం సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యదర్శి లోకేష్ కుమార్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శ్రీజన, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లా డుతూ ఐదు జిల్లాల్లో తొలిదశలో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్‌లను రానున్న ఆరునెలల్లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఖాళీగా ఉన్న దేవాదాయ భూములను లీజుకు తీసుకొని అందులో స్వయం సహాయక బృందాల మహిళల ద్వారా సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి, రాష్ట్ర మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్య మంత్రి సంకల్పంలో భాగంగా, ఈ మహిళా సంఘాలచే 150 ఎలక్ట్రిక్ బస్సులను సేకరించి, వాటి నిర్వహణ బాధ్యతలను ఆర్‌టిసికి అప్పగిం చాలని తెలిపారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణాలను జూన్ మాసాంతం లోపు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మాదాపూర్ లోని ఇందిరా మహిళా శక్తి బాజార్‌లో జనవరి 25 లోగా సరస్ మేళా నిర్వహించడానికి చర్యలు చేపట్టాలన్నారు.

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హార్టికల్చర్ కీలక పాత్ర

### రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఆధునిక పద్ధతులను పాటించాలి

### హార్టికల్చర్ వర్సిటీ ఉపకులపతి దండ రాజిరెడ్డి

**ములుగు, డిసెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హార్టికల్చర్ కీలక పాత్ర పోషిస్తుందని, రైతులు ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ములుగు మండలకేంద్రంలోని కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టిల్చర్ యూనివర్సిటీలో 10వ వార్షికోత్సవ వేడుకలు, జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ గ్రాఫ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కె.మాతూర్ హాజరు కాగా యూనివర్సిటీ ఉపకులపతి దండ రాజిరెడ్డి ఆయనతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యాన రంగానికి విశ్వవిద్యాలయం గణనీయమైన కృషి చేస్తుందని, రాష్ట్రంలో 5.23 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయన్నారు. పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాలలో వివిధ విజయాలను ప్రదర్శిస్తూ బోధించడానికి, పరిశోధన చేయడానికి జ్ఞానాన్ని విస్తరించడానికి విశ్వవిద్యాలయం యొక్క మిషన్‌ను వివరించారు. కొత్త సిలబస్‌ను అమలు చేయడం, స్మార్ట్ క్లాస్‌రూంల అభివృద్ధి, అత్యాధునిక ప్రయోగశాల ఏర్పాటు, అంతర్జాతీయ సహకారం వంటి కీలక విజయాలు సాధించామన్నారు. అనంతరం మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ద ఇండియా 2024 గ్రహీతలు లోకసాని పద్మారెడ్డి, వేముల వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభంపై మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష

### సమీక్షలో పాల్గొన్న బిజెపి ఎంపి ఈటల

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** చర్లపల్లి రైల్వే స్టేషన్ ఈనెల 28న ప్రారంభం కానున్న నేపథ్యంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తన అధికార నివాసంలో మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు భేతి సుభాష్ రెడ్డి, ప్రభాకర్, తాడూరి శ్రీనివాస్, ఉన్నతాధికారులతోసమీక్ష నిర్వహించారు. సమావేశంలో స్టేషన్ విస్తరణకు అవసరమైన టిజిఐఐసి, రెవెన్యూ, అటవీ భూములను కేటాయిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. రాంపల్లివైపు రోడ్డు నిర్మాణం, లైట్ల ఏర్పాటును త్వరతిగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషన్ ఇలంబర్తిని మంత్రి ఆదేశించారు.



**మరిన్ని కోవర్కింగ్ సదుపాయాలు రావాలి**

అంకుర సంస్థలకు ప్రధాన కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో ప్లగ్ అండ్ ప్లే కో వర్కింగ్ డెస్క్‌లను ఏర్పాటు చేసే సంస్థలు మరిన్ని రావాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. సోమవారం అమీర్‌పేట ఎంపిఎం గ్రాండ్ కాంప్లెక్స్‌లో 400 సీట్ల కో-వర్కింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. వాణిజ్యవేత్త గిరీష్ మల్పానీ నెలకొల్పిన వెల్‌వర్క్ అనే సంస్థ గచ్చిబౌలిలో ఇప్పటికే ఒక కో-వర్కింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా అమీర్ పేటలో రెండో ఫెసిలిటీని మంత్రి ప్రారంభించారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో డిసెంబరు 25 నుంచి యేడాది పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా సమాజ సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబరు 24వ తేదీ మధ్యాహ్నం 1గంటకు రాష్ట్ర కార్యాలయంలో వాజ్‌పేయి జీవిత చరిత్రకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సుధాన్షు త్రివేది ప్రారంభిస్తారన్నారు. డిసెంబరు 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌లలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించాలన్నారు. అన్ని మండల కేంద్రాల్లో శోభాయాత్ర నిర్వహించిన అనంతరం కూడళ్లలో స్మారకంగా సభలు నిర్వహించబడతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఫొటో ఎగ్జిబిషన్‌తో పాటు వాజ్ పేయి కవితా సంపుటిని, దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ సదస్సులు, ప్రదర్శనల నిర్వహణలు ఉంటాయన్నారు. హైదరాబాద్‌లో ఉదయం 11 గంటలకు భారతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వందమందితో రక్తదాన శిబిరం నిర్వహణ ఉంటుందని, మధ్యాహ్నం 3 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి పార్టీ రాష్ట్ర కార్యాలయం వరకు శోభాయాత్ర, సాయంత్రం 4 గంటలకు బిజెపి ప్రాంత కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వాజ్‌పేయి కవితా సంపుటితో పాటు వివిధ సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా సదస్సు ఉంటాయన్నారు.



# సిరులవేణి సింగరేణికి 136 యేళ్లు

### అంబరాన్నంటిన 'సింగరేణి' సంబురాలు

### సింగరేణి డే వేడుకల్లో సంస్థ సిఎండి బలరాం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు

**కొత్తగూడెం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సిరులవేణి సింగరేణి తల్లి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అంబరాన్నంటేలా సంబురాలు నిర్వహించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటోంది. రాష్ట్ర ఏర్పాటుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సంస్థ తనవంతు కృషి చేస్తోంది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలతో పాటు కొత్తగూడెం కార్పోరేట్‌లోని ప్రకాశం స్టేడియంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. సింగరేణి సంస్థ ఆవిర్భవించి 138వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సంస్థ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో సరిపెట్టుకోకుండా వ్యాపార రంగంలో కూడా దూసుకుపోతూ ఆర్థికంగా నిలదొక్కుకుంటోంది. పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని, ప్రస్తుత ప్రైవేట్ సంస్థలతో నిలదొక్కుకోవాలంటే సింగరేణిలో వినియోగిస్తున్న యంత్రాలను 20 గంటలు ఉపయోగించుకోవడంతో పాటు కార్మికులకు కూడా 5 గంటలు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంస్థ సీఎండీ బలరాం అన్నారు. సింగరేణి డే సందర్భంగా హెడ్డాఫీస్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు 2కే రన్ నిర్వహించారు.

అనంతరం సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి స్టాళ్లను ప్రారంభించారు. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డైరెక్టర్లతో పాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి కార్యక్రమాలను తిలకించారు. అనంతరం సీఎండీ బలరాం మాట్లాడుతూ... నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమిష్టి కృషితో గత 22 సంవత్సరాలుగా లాభాల బాటలో నగిపిస్తున్నామన్నారు.

ప్రస్తుతం ఉన్న ప్రైవేట్ కంపెనీల పోటీని తట్టుకొని మార్కెట్ లో మనుగడ సాధించాలంటే ప్రతీ కార్మికుడు తమ విధుల్లో ఎనిమిది గంటల సమయాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని, యంత్రాల సామర్థ్యాన్ని కూడా 20 గంటలు వినియోగిస్తే ఉత్పత్తి ఖర్చు తగ్గి లాభాలు వీరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అంశంపై ఆలోచించి తల్లి సింగరేణిని కాపాడుకోవడం కోసం ముందుకు సాగాలన్నారు.

# ఉపాధిహామీ పనులకు వెళుతున్న వారందరినీ వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి

### రుణమాఫీ, బోనస్, రైతుబంధు రావాలంటే ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి : మాజీమంత్రి హరీశ్‌రావు



మీడియా సమావేశంలో మాట్లాడుతన్న మాజీమంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పనులకు వెళుతున్న వారందరినీ వ్యవసాయ కూలీలుగా గుర్తించాలని, రుణమాఫీ, బోనస్, రైతుబంధు రావాలంటే ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన మెదక్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ఆనే కే బాద్ బతుకమ్మ కా తోఫా బంద్ హోగయా, రంజాన్ కా తోఫా బంద్ హోగయా, క్రిస్మస్ కాబీ తోఫా బంద్ హోగయా అని, ఇలా హిందువులు, ముస్లిలు, క్రైస్తవులకు అన్ని మతాల వారికి అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో ఇవాళ ఎవరికీ శాంతి లేదు, భద్రత లేదని, రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఒర్లుడు తప్ప ఒదార్పు లేదన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు రోడ్డు మీద ధర్నా చేస్తున్నన్నా వారికి ఇచ్చిన మాట యాడాదికో, ఆరు నెలలోకో, మూడు నెలలకో చేస్తా అని చెప్పి వారిని ఒదార్చడం లేదన్నారు. అడిగిన వాళ్లను అదరగొట్టుడు, ప్రశ్నించిన వాళ్ల మీద పగబట్టుడు.. ఇదీ ఈ రాష్ట్రంలో ఇవాళ జరుగుతుదన్నారు. అసెంబ్లీలో అడిగిన దానికి సమాధానం లేదని, రేవంత్ అడ్డగోలుగా అదరగొట్టే మాటలు మాట్లాడుతున్నాడని, అసెంబ్లీలో కూడా రేవంత్‌రెడ్డి హద్దులు దాటి ప్రవర్తించాడని, అబద్ధాలు మాట్లాడాడన్నారు. అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల గురించి చేతులెత్తేశాడని, నమ్మి ఓటేసిన రాష్ట్ర ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చిండన్నారు. ఏడాది కాలంలో 1 లక్షా 27 వేల కోట్ల అప్పులు చేసిండు రేవంత్‌రెడ్డి బడా కాంట్రాక్టర్ల దగ్గర పర్సంటేజీలు తీసుకొని బిల్లులిచ్చిండన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఖేల్ రత్న: భాకర్‌కు దక్కని చోటు



**ఢిల్లీ:** ప్రతి సంవత్సరం మాదిరిగానే అథ్లెట్ల విజయాలను పురస్కరించుకుని భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడు కూడా భాకర్ ఖేల్ రత్న నామినేషన్లను అహ్వానించింది. అయితే ఖేల్ రత్న నామినేషన్ల నుండి భారత్ షూటర్, ఒలింపియాడ్ డబుల్ పతక విజేత మను భాకర్ పేరు ఖేల్ రత్న సిఫార్సుల జాబితాలో లేకుండా పోయింది. భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ మరియు ఏస్ డ్రాగ్ ఫ్లిక్కర్ హర్మన్‌ప్రీత్ సింగ్‌ను భారతదేశ అత్యున్నత క్రీడా గౌరవానికి సిఫార్సు చేశారు. హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో, పురుషుల హాకీలో భారతదేశం పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ కూడా ఖేల్ రత్న అవార్డుకు దరఖాస్తు చేసుకున్నాడు. పారిస్ పారాలింపిక్స్‌లో పురుషుల హైజంప్ టీ64లో ప్రవీణ్ ఆసియా రికార్డుతో స్వర్ణం సాధించాడు. ఇక క్రీడా భాకర్ అవార్డు కోసం దరఖాస్తు చేయలేదని మంత్రిత్వ శాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే, ఆమె తన దరఖాస్తులో పంపినట్లు మను కుటుంబం చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ విజయ్ వసంత్ భారత మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను ఖేల్ రత్న అవార్డుతో సత్కరించాలని యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవ్యను కోరారు. గత వారం బ్రిస్బేన్ టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న నిర్ణయాన్ని భారత ప్రముఖ ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ వెల్లడించాడు. కాగా ఒక క్రీడాకారుడు అవార్డు కోసం నమోదు చేసుకోకపోతే, వారు సాధించిన విజయాలను బట్టి ఎంపిక కమిటీ సుమో మోటో కాగ్నిజెన్స్ తీసుకునే అవకాశం ఉంది. ఈ విధంగానే గతంలో భారత పేసర్ మహ్మద్ షమీ కూడా అర్జున అవార్డుకు దరఖాస్తు చేసుకోలేదు. కానీ అతను నామినేట్ అయ్యాడు. షమీ కోసం నేషనల్ స్పోర్ట్స్ డే అవార్డుల కమిటీ సుమోటోగా కాగ్నిజెన్స్ తీసుకుంది.

# టాప్‌లో హరియాణా స్టీలర్స్

## మాజీ ఛాంపియన్ యు ముంబా ఓటమి



**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ పదకొండో సీజన్ లీగ్ దశలో హరియాణా స్టీలర్స్ జట్టు అగ్ర స్థానాన్ని ఖరారు చేసుకుంది. పూణేలో జరుగుతున్న మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 47-30 పాయింట్లతో మాజీ చాంపియన్ యు ముంబా జట్టును ఓడించింది. హరియాణా తరపున శివమ్ పటారె అత్యధికంగా 14 పాయింట్లు స్కోరు చేశాడు. మెహమ్మద్ రెజా, వినయ్ 6 పాయింట్లు చొప్పున సాధించగా, రాహుల్ 5 పాయింట్లు సంపాదించాడు. యు ముంబా తరఫు సతీశ్ కన్నన్ 9 పాయింట్లతో ఆకట్టుకున్నాడు. 22 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న హరియాణా జట్టు 16 మ్యాచ్‌ల్లో గెలిచింది. మరో ఆరు మ్యాచ్లో ఓడిపోయింది. ఓవరాల్‌గా 84 పాయింట్లతో టాప్ ర్యాంకును ఖరారు చేసుకుంది. కాగా మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ 42-32 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్స్‌ను ఓడించింది. తలైవాస్ తరపున హిమాన్షు 13 పాయింట్లు సాధించాడు. బెంగళూరు బుల్స్ రెయిడర్ సుశీల్ 15 పాయింట్లతో మెరిసినా, తన జట్టును గెలిపించుకోవడంలో విఫలమయ్యాడు. కాగా ఇప్పటికే హరియాణా స్టీలర్స్, పట్నా పైరేట్స్, దబంగ్ ఢిల్లీ, యూపీ యోధాస్, జైపూర్ పింక్ పాంథర్స్ ప్లే ఆఫ్స్ బెర్తలను ఖరారు చేసుకున్నాయి. చివరిదైన ఆరో బెర్త్ కోసం యు ముంబా, తెలుగు టైటాన్స్ జట్లు రేసులో ఉన్నాయి. బెంగాల్ వారియర్స్ ఈ నెల 24న జరిగే మ్యాచ్‌లో యు ముంబా గెలిస్తే ప్లేఆఫ్స్ బెర్తును దక్కించుకుంటుంది.

# వరల్డ్‌లో రిచెస్ట్ క్రికెట్ బోర్డుగా బిసిసిఐ

**ఢిల్లీ:** ప్రపంచంలో రిచెస్ట్ క్రికెట్ బోర్డుగా బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) గుర్తింపు తెచ్చుకుంది. ఇది తమిళనాడు సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1975 కింద రిజిస్టర్ అయింది. స్థాయికి తగినట్లే ఈ సంవత్సరం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు బ్యాంక్ బ్యాలెన్స్ దాదాపు 4,200 కోట్ల రూపాయలకు పెరిగింది. క్రికెట్ బోర్డు మొత్తం సంపాదన ఇప్పుడు ఏకంగా రూ.20,686 కోట్లకు చేరుకుని, ప్రపంచంలోని అత్యంత సంపన్న స్పోర్ట్ ఆర్గనైజేషన్‌లలో ఒకటిగా నిలిచింది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు ఎక్కువ ఆదాయాలు ప్రధానంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ మీడియా హక్కులు, ద్వైపాక్షి క క్రికెట్ హక్కుల నుంచి వస్తోంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కూడా భారీ లాభాలు అందిస్తోంది. అదనంగా బీసీసీఐ, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జనరేట్ చేసే ఆదాయంలో ఎక్కువ భాగాన్ని పొందుతుంది. 2022 జూన్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మీడియా హక్కుల ఒప్పందం ద్వారా బీసీసీఐ 48,390 కోట్ల రూపాయలు పొందింది. దీంతో సంపాదన మరింత పెరిగింది. కాగా, ఆర్థిక సంవత్సరం 2023లో బీసీసీఐ నగదు, బ్యాంక్ బ్యాలెన్స్ 16,493 కోట్ల రూపాయలుగా ఉంది. అంతకు ముందు సంవత్సరంలో ఈ మొత్తం 10,991.29 కోట్ల రూపాయలు కావడం గమనార్హం. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరానికి 20,686 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ లెక్కన దాదాపు 4,200 కోట్ల రూపాయలకు భారీగా పెరిగింది. అలానే బీసీసీఐ జనరల్ ఫండ్ కూడా గణనీయమైన పెరుగుదలను చూసింది. జనరల్ ఫండ్ మొత్తం 6,365 కోట్ల రూపాయల నుంచి 7,988 కోట్ల రూపాయలకు చేరుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి భారత్ క్రికెట్ బోర్డు 7,476 కోట్ల రూపాయల మేర ఆర్జించవచ్చని అంచనా వేశారు.







# బౌలర్లే హీరోలు

## వికెట్లలో అద్భుతాల సృష్టి

ఆట

**ఢిల్లీ:** భారత్ లిస్ట్‌లో అర్ష్‌దీప్, బిష్ణోయ్, అక్షర్‌ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచుకోవడంతోపాటు స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. ఈ గుజరాతీ ఆటగాడు బ్యాట్‌తోనే కాకుండా స్పిన్ బౌలింగ్‌లోనూ అద్భుతాలు చూపించాడు. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరపున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచుకోవడంతోపాటు స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. ఈ గుజరాతీ ఆటగాడు బ్యాట్‌తోనే కాకుండా స్పిన్ బౌలింగ్‌లోనూ అద్భుతాలు చూపించాడు. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరపున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఢిల్లీ: టీ20 అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్‌లో భారత క్రికెట్ జట్టుకు ఈ సంవత్సరం గొప్పగా కలిసొచ్చింది. ఇక్కడ బ్యాట్స్‌మెన్‌తో పాటు బౌలర్లు కూడా తమ సత్తా చాటారు. ఈ సంవత్సరం, క్రికెట్ కారిడార్‌లలో ఒకదాని తర్వాత ఒకటి, అద్భుతమైన, చిరస్మరణీయమైన ప్రదర్శనలు కనిపించాయి. భారత జట్టులోని కొందరు బౌలర్లు ఈ ఏడాది పొడవునా తమ బౌలింగ్‌తో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత క్రికెట్ జట్టులోని ఆ ముగ్గురు బౌలర్లు కొత్త ఒరవడి సృష్టించారు. ఈ జాబితాలో భారత్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ ఉన్నారు. భారత క్రికెట్ జట్టు యువ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సంవత్సరంలో గొప్ప సీజన్‌ను కలిగి ఉన్నాడు. తన అద్భుతమైన బౌలింగ్‌తో ఈ ఏడాది టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో చాలా వికెట్లు తీశాడు. అతను టీ20 ప్రపంచ కప్-2024లో అత్యధిక వికెట్లు తీయడమే కాకుండా, ఈ సంవత్సరం భారతదేశం తరపున అత్యధిక టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన బౌలర్ కూడా. 2024లో టీ20 ఇంటర్నేషనల్‌లో 18 మ్యాచ్‌లు ఆడిన అతను 36 వికెట్లు పడగొట్టాడు అలాగే క్రమంగా, మణికట్టు స్పిన్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ స్థానం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత క్రికెట్ జట్టుకు పూర్తిగా తగ్గిపోయింది. ఇప్పుడు అతని స్థానంలో రాజస్థాన్ స్పిన్ బౌలర్ రవి బిష్ణోయ్ నిలిచాడు. ఈ యువ స్పిన్ బౌలర్‌కు ఈ ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20 క్రికెట్‌లో చాలా మ్యాచ్‌లు ఆడే అవకాశం వచ్చింది. అతను దానిని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. బిష్ణోయ్ ఈ సంవత్సరంలో భారత్ తరపున 16 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో 22 వికెట్లు పడగొట్టాడు. ఇక ప్రస్తుత ఏడాది టీ20 ప్రపంచకప్‌ను టీమిండియా గెలుచుకోవడంతో పాటు, స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ సహకారం మరువలేనిది. అక్షర్ పటేల్ ఈ ఏడాది మొత్తం టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరపున చాలా మ్యాచ్‌లు ఆడాడు. భారత్ తరపున 16 మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించడంతో పాటు, 22 వికెట్లు పడగొట్టాడు. 2024లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు.





# బ్యాడ్మింటన్ టోర్నీలో.. సెమీఫైనల్లోకి రౌనక్ చౌహాన్, ఆదర్శిని


**ఢిల్లీ:** 86వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు మరియు మహిళల సింగిల్స్ విభాగాల్లో రౌనక్ చౌహాన్, ఆదర్శిని శ్రీ అధిక ర్యాంక్ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. బెంగళూరులో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్ ఫైనల్‌లో 21-10, 21-16తో రెండో సీడ్ ఆయుష్ శెట్టిని మట్టికరిపించిన చౌహాన్ 14వ సీడ్ అలప్ మిశ్రాను ఓడించగా, ఆదర్శిని శ్రీ 23-21, 21-12తో శ్రేయ లేలేపై విజయం సాధించింది. సెమీఫైనల్లో, చౌహాన్ 21-9, 21-9తో శంకర్ సరస్వత్‌ను చిత్తు చేసిన మాజీ జాతీయ ఛాంపియన్ మిథున్ మంజునాథ్‌తో తలపడగా, ఆదర్శిని 13వ సీడ్ దేవిక సిహాగ్‌తో తలపడింది. ఆమె రుజులా రాముపై 17-21, 21-19తో విజయం సాధించింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో అగ్రశ్రేణి జంట సతీష్ కుమార్, ఆద్యా వరియాత్ జోడీ కూడా క్వార్టర్ ఫైనల్స్ దశలోనే 21-16, 19-21, 21-14తో రోహన్ కపూర్, రుత్విక శివానిల జోడీపై ఓడిపోయింది. ఇటీవలే గౌహతి మాస్టర్స్ సూపర్ 100 కిరీటాన్ని గెలుచుకున్న సతీష్ కుమార్ సింగిల్స్ టైటిల్‌ను కొనసాగించాడు, అతను 21-11, 21-12తో కౌశల్ ధర్మమెర్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు.

# మహిళల వన్డేలో వెస్టిండీస్‌పై భారత్ విక్టరీ

**ఢిల్లీ:** మహిళల మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా విండీస్‌తో తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా విజయకేతనం ఎగురవేసింది. 211 పరుగుల తేడాతో వెస్టిండీస్‌పై గెలిచింది. 315 పరుగులలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ప్రత్యర్థి జట్టు కేవలం 26.2 ఓవర్లలో 103 పరుగులకే ఆలౌటైంది. ఫ్లెచర్ (24) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఓపెనర్లు మాథ్యూస్ (0), జోసెఫ్ (0) డకౌట్‌గా వెనుదిరిగారు. భారత్ బౌలర్లలో రేణుక ఠాకూర్ సింగ్ 5 వికెట్లు పడగొట్టి విండీస్ జట్టును దెబ్బతీసింది. ప్రియా మిశ్రా 2, సాధు ఒక వికెట్ తీశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 314 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (90), ప్రతీకా రావెల్ (40) తొలి వికెట్‌కు110 పరుగులభాగస్వామ్యాన్ని నెలకొల్పారు. బౌండరీలతో విండీస్ జట్టును బెంబేలెత్తించారు. అయితే భీకరంగా మారిన ఈ జోడీని మాథ్యూస్ విడగొట్టింది. ఆమె బౌలింగ్‌లో ప్రతీకా కాట్ అండ్ బౌల్డ్‌గానే పెవిలియన్ బాట పట్టింది. తొలి డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్ (44)తో కలిసి స్మృతి ఇన్నింగ్స్‌ను కొనసాగించింది. అయితే, జట్టు స్కోరు 160 పరుగుల వద్ద జేమ్స్ బౌలింగ్ స్మృతి ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు చేరింది. అనంతరం హర్మన్ ప్రీత్ కౌర్ (34), రిచా ఘోష్ (26), రోడ్రిగ్స్ (31), దీప్తి శర్మ (14) దూకుడుగా ఆడటం వల్ల టీమ్‌ఇండియా మహిళల జట్టు భారీ స్కోరు చేసింది. విండీస్ బౌలర్లలో జేమ్స్ 5 వికెట్లు పడగొట్టగా కెప్టెన్ మాథ్యూస్ 2, డాటిన్ ఒక వికెట్ తీశారు.

# ఈ యేడాది చివరి ఐపిఒ ఇదే..

**ముంబై, డిసెంబరు 23:** ఈక్విటీలతో పోల్చితే ఐపీవోల్లో వేగంగా రాబడి రావటాన్ని చాలా మంది పెట్టుబడిదారులు ప్రస్తుతం ఆకర్షనీయంగా భావిస్తున్నారు. అయితే డిసెంబర్ చివరి వారంలో ఐపీవోల రద్దీ ఊపిరిసలపకుండా చేస్తోంది. ఈ క్రమంలో 2024కి చివరి ఐపీవో వివరాల గురించి అందరిలోనూ ఆతృత కొనసాగుతోంది. కేవలం డిసెంబర్ నెలలో దాదాపు 19 పెద్ద కంపెనీల ఐపీవోలు స్టాక్ మార్కెట్లను తాకాయి. ఒకదాని తర్వాతమరొకటి లిస్ట్ అవుతూ ఇన్వెస్టర్లకు కుప్పలుకుప్పలుగా రాబడిని తెచ్చిపెట్టాయి. పైగా రిటైల్ ఇన్వెస్టర్ల కోసం డిసెంబర్ 31న అందుబాటులోకి వస్తున్న ఒక కంపెనీ ఐపీవోపై పెట్టుబడిదారుల దృష్టి కొనసాగుతోంది. డిసెంబర్ 27న దాదాపు 5 కంపెనీల ఐపీవోలు లిస్టింగ్ కోసం వస్తున్నాయి. ఈ క్రమంలో అందరి చూపు ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ఐపీవోపైనే కొనసాగుతోంది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపీవో డిసెంబర్ 30, 2024న రాబోతోంది. కంపెనీ తన ఐపీవో పరిమాణాన్ని ప్రకటించనప్పటికీ తాజా ఐపీవో ద్వారా మెత్తం 1.21 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచాలని నిర్ణయించింది. ఇందులో 0.86కోట్ల తాజా ఈక్విటీ షేర్లు ఉంటుండగా, మిగిలిన 0.35 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించాలని నిర్ణయించింది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపీవో ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో జాబితా అవుతాయని తెలుస్తోంది. రణబీర్ సింగ్ ఖద్వాలియా ఓఎఫ్ఎస్ కింద వాటాలను విక్రయించనున్నారు. ఆర్యమాన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది. కంపెనీ తాజా ఐపీవో నుంచి వచ్చే డబ్బులో రూ.70 కోట్లను తయారీ సామర్థ్యాల విస్తరించటానికి ఉపయోగించాలని నిర్ణయించింది. కొంత భాగాన్ని రుణ చెల్లింపులకు కూడా వినియోగించనుంది. 1994లో స్థాపించబడిన ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ట్రాక్టర్‌లు, పిక్ అండ్ క్యారీ క్రేన్స్, వివిధ హార్వెస్టింగ్ మెషినరీల తయారీలో ప్రత్యేకత ను కలిగి ఉంది. ప్రస్తుతం కంపెనీ తన ఉత్పత్తులను దేశంలో ఇండో ఫార్మ్, ఇండో పవర్ అనే రెండు బ్రాండ్ల కింద విక్రయాలు చేపడుతోంది.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లోముగిశాయి. గత వారం భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో నేడు లాభాల్లో కదలాడాయి. దీంతో ఐదు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హెచ్‌ఈఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ ఉదయం 78,488.64 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,041.59) లాభాల్లో సూచిక. ఇంట్రాడేలో 78,918.12 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 498.58 పాయింట్ల లాభంతో 78,540.17 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్ల లాభంతో 23,758.45 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 85.13 వద్ద జీవనకాల కనిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, టెక్ మహీంద్రా, హెచ్‌ఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. జొమాటో, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫినసర్వ్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.96 డాలర్ల వద్ద ట్రేడవగా. బంగారం ఔన్సు 2640 డాలర్ల వద్ద కొనసాగింది. మారుతి సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు నష్టపోయాయి.







# మస్క్ 'ఎక్స్' ప్రీమియం ప్లస్ ఛార్జి పెంపు!

**వాషింగ్టన్, డిసెంబరు 23:** సామాజిక మాధ్యమం ఎక్స్ ప్రీమియం తన ప్రీమియం ప్లస్ ధరలను భారత్ సహా ఇతర ప్రపంచ మార్కెట్లలో పెంచింది. ఈ మైక్రోసాఫ్ట్ బ్లాగింగ్ వేదిక వెల్లడించింది. సేవలను ప్రీమియం ప్లస్ అభివర్ణిస్తారు. అమెరికాలో దీని ధర ఏకంగా 40 శాతం వరకు పెంచినట్లుగా ఉంది. వీటిల్లో పూర్తిగా యాడ్ ఫ్రీ కంటెంట్‌ను చూడవచ్చని పోస్టు చేశారు. ధరలు కూడా ఆయా ప్రాంతాలు, పన్నులు, చెల్లింపు విధానాలను బట్టి మారుతుందని అమెరికాలో ఎక్స్ ప్రీమియం గతంలో నెలకు ధర 16 డాలర్లు (రూ.1,360) కాగా, ఏటా 168 ((రూ. 140000)గా నిర్ణయించారు. కొత్త ధరలు 22 డాలర్లు (సుమారు రూ.19,000)గా ప్రకటించారు. ఇక ఇప్పటి వరకు భారత్‌లో నెలకు రూ.1,300 కాగా, ఏటా రూ.13,600గా వసూలు చేస్తున్నారు. దీనిని తాజాగా నెలకు రూ.1,750, ఏటా రూ.18,300కు పెంచారు. కెనడా, నైజీరియా, తుర్కియేలో కూడా ఈ పెంపు వర్తిస్తుంది. ఈ చందారులకు పూర్తిగా యాడ్ ఫ్రీ కంటెంట్ లభిస్తుందని ఎక్స్ చెబుతోంది. దీనితోపాటు గ్రోక్ ఏఐ మోడల్ యాక్సెస్, సపోర్టుకు వీరికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చే మాస్క్ తన మైక్రోబ్లాగింగ్ వేదికపై ఉంది. కీవర్డ్స్ ఎన్ను మానిటర్ చేయడానికి రాడార్ అనే ప్రత్యేకమైన టూల్‌ను అందుబాటులో ఉంచుతుంది.

# హోండా, నిస్సాన్ కంపెనీలు విలీనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** హోండా, నిస్సాన్ కంపెనీలు పరస్పరం విలీనం కాబోతున్నాయి. ఈమేరకు విలీన ప్రణాళికలను ప్రకటించాయి. ఈ రెండు సంస్థలు అమ్మకాల పరంగా ప్రపంచంలో మూడో అతిపెద్ద వాహన తయారీ దారుగా అవతరించినట్లవుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) మార్కెట్లో పోటీతత్వాన్ని పెంచడం, టెస్లా, చైనా వాహన తయారీదారు బీవైడ్ వంటి ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి ఈ విలీనం ఎంతో ఉపయోగపడుతుందని ఇరు కంపెనీల అధికారులు తెలిపారు. మిత్సుబిషి మోటార్స్ కూడా ఈ విలీనంలో చేరబోతున్నట్లు ప్రకటన. ఈ సందర్భంగా హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మాట్లాడుతూ హోండా, నిస్సాన్ జైంట్ హోల్డింగ్ కంపెనీకి హోండా నాయకత్వం వహిస్తుంది. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాలు తయారు చేయడంలో నిస్సాన్‌ను చాలా ఏళ్లుగా అనుభవం ఉంది. ఇది హండాకు సొంత ఈవీలు, తదుపరి తరం హైబ్రిడ్ వాహనాలు అభివృద్ధి చెందుతాయని ఆయన చెప్పారు. 2025 జూన్ నాటికి చర్చలు పూర్తి చేసి 2026 నాటికి విలీనాన్ని పూర్తి చేయడానికి ఇరు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. ఈ విలీనం వల్ల 50 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4 లక్షల కోట్లు)కు పైగా విలువ చేసి కంపెనీగా ఏర్పడబోతున్నట్లు ఇరు సంస్థల అధికారులు తెలిపారు.





# ఎయిర్‌టెల్‌కు పెరిగిన కస్టమర్లు

**ముంబై, డిసెంబరు 23:** ప్రైవేటు టెలికాం కంపెనీలైన జియో (రిలయన్స్ జియో), వొడాఫోన్ ఐడియాకు మరోసారి షాక్ తగిలింది. జులైలో వరుసగా ధరల పెంపు కారణంగా సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న ఆ కంపెనీలు అక్టోబర్ లోనూ మరోసారి పెద్దసంఖ్యలో వినియోగదారులను కోల్పోయాయి. ఎయిర్‌టెల్ మాత్రం కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకోగలిగింది. అలాగే, ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోసారి స్వల్పంగా సబ్‌స్క్రైబర్లను సంఖ్యను పెంచుకుంది. అక్టోబర్ నెలకుగానూ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ వెలువరించిన డేటాలో ఈ విషయం వెల్లడైంది. అక్టోబర్ నెలలో ఎయిర్‌టెల్ 19.28 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకుంది. సెప్టెంబర్ నెలలో ఇదే కంపెనీ 14.35 లక్షల మంది వినియోగదారులను చేజార్చుకోవడం. సెప్టెంబర్ నెలలో దాదాపు 19.7లక్షల మంది వినియోగదారులను జియో కోల్పోగా, అక్టోబర్‌లో మరో 31.60 లక్షల మంది. ఆ నెట్‌వర్క్‌ను వీడారు. అప్పుల ఊబిలో ఉన్న వొడాఫోన్ ఐడియా నుంచి మరో 19.71. లక్షల మంది వినియోగదారులు ఆ నెట్వర్క్ గుడి చెప్పారు. సెప్టెంబర్‌లో ఈ సంఖ్య 15.5 లక్షలుగా ఉంది. నవంబర్‌లో ఈ సంఖ్య 15.0 లక్షలుగా ఉంది. టారిఫ్‌ల సవరణ అనంతరం ప్రైవేటు రంగ టెలికాం సంస్థల నుంచి పెద్దఎత్తున వినియోగదారులను ఆకర్షించిన బీఎస్ఎన్ఎల్ అక్టోబర్ నెలలో కొత్తగా మరో 5 లక్షల మంది వినియోగదారులను ఆకర్షించింది. సెప్టెంబర్‌లో 8.5 లక్షల మంది వినియోగదారులతో ఈ సంఖ్య కాస్త తక్కువ పెద్దసంఖ్యలో వినియోగదారులను కోల్పోయింది. 39.9 శాతం మార్కెట్ వాటా పరంగా రిలయన్స్ జియోనే అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఎయిర్‌టెల్ 33.50 శాతం, వొడాఫోన్ ఐడియా 18.30 శాతం, బీఎస్ఎన్ఎల్ 8.50 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. 4జీ సేవలు విస్తృతంగా అందుబాటులోకి వస్తే బీఎస్ఎన్ఎల్ యూజర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.





# వాణిజ్యం

## సోలార్ ఐపిఒకు షాక్

**ముంబై, డిసెంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లో వరుసగా ఐపీవోల కోలాహలం కొనసాగుతోంది. ప్రధానంగా ఈ ఏడాది చివరికి వచ్చిన వేళ దలాల్ స్ట్రీట్ ఐపీవోలతో మరింతగా బిజీగా మారిపోతోంది. అయితే మార్కెట్ రెగ్యులేటర్ మాత్రం ఎస్ఎమ్ఈ ఐపీవోలతో జాగ్రత్తగా ఉండాలని ఇన్వెస్టర్లకు నిర్దేశించిన వేళ తాజాగా మరో కంపెనీ ఐపీవోకు బ్రేకులు పడ్డాయి. సోలార్91 క్లీన్ టెక్ కంపెనీ ఐపీవో సోమవారం తెరుచుకోని మంగళవారం రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులోకి రావాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రారంభానికి ముందుగానే గ్రేమార్కెట్లో కంపెనీ షేర్ ఒక్కోటి రూ.100 ప్రీమియం కూడా పలికింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ ఐపీవో ప్రక్రియను తదుపరి నోటీసు ఇచ్చే వరకు నిలిపివేయాలని కంపెనీకి బీఎస్ఈ ఆదేశాలు జారీచేసింది. దీంతో ఎస్ఎమ్ఈ కేటగిరీలో వచ్చిన సోలార్ సొల్యూషన్స్ కంపెనీ ఐపీవో ప్రక్రియను పూర్తిగా నిలిపివేసింది. ఎలాంటి ఆటంకం లేకుండా ఐపీవో ముందుకు కొనసాగి ఉంటే ఇన్వెస్టర్లు తొలిరోజు 51 శాతం రాబడిని తమ పెట్టుబడిపై అందుకునే వారని గ్రేమార్కెట్ ప్రీమియం సూచించింది. కంపెనీపై మీడియాలో ఫిర్యాదుదారులు లేవనెత్తిన కొన్ని ప్రశ్నల దృష్ట్యా, దీనికి తదుపరి విచారణ అవసరమని బీఎస్ఈ ఐపీవోను నిలిపివేస్తూ డిసెంబర్ 23న ప్రకటించింది. తదుపరి విచారణ పెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం కంపెనీ ప్రమోటర్లుగా టిక్రి ఇన్వెస్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రశాంత్ జైన్, సిర్మా లీబిలీ టెక్నాలజీకి చెందిన కృష్ణ కుమార్ పంత్ వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.106 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఇష్యూ సబ్ స్క్రిప్షన్ డిసెంబర్ 24 నుంచి 27 వరకు షెడ్యూల్ చేయబడింది. కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.185195గా ఉంచింది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా నిర్ణయించటంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.17 లక్షలు పెట్టుబడిపెట్టాల్సి ఉంది. కంపెనీ వ్యాపారం.. సోలార్91 క్లీన్ టెక్ 2015లో స్థాపించబడింది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.